



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

సీఎం చంద్రబాబును కలిసిన ఆర్టీఐ కమిషనర్లు


5



నేతాజీకి సీఎం చంద్రబాబు నివాళి 2

## గోదావరి పుష్కరాలు..

# కుంభమేళాను తలపించాలి



- 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు నిర్వహణ
- 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా
- 6 జిల్లాల్లో 373 ఘాట్లు-- రాజమండ్రిలో మోడల్ ఘాట్
- భక్తుల కోసం టెంట్ సిటీలు, హోం స్టేల ఏర్పాటు
- ప్రమాదాలు జరగకుండా పటిష్ట కార్యాచరణ
- రద్దీ క్రమబద్ధీకరణకు ఏఐ డ్రివెన్ క్రౌడ్ మేనేజ్మెంట్
- పుష్కరాల నిర్వహణపై తొలిసారి సమీక్షలో సీఎం చంద్రబాబు

2



## హంద్రీ-నీవా నుంచి..

# సీమకు రికార్డుస్థాయిలో నీటి తరలింపు

- కూటమి ప్రభుత్వం సరికొత్త చరిత్ర
- తొలిసారిగా 40.109 టీఎంసీల నీటి తరలింపు
- కేవలం 190 రోజుల్లో ప్రాజెక్ట్ సామర్థ్యాన్ని మించి తరలింపు
- సీమను సస్యశ్యామలం చేసినందుకు సీఎంకు ఆ ప్రాంత మంత్రుల కృతజ్ఞతలు
- హంద్రీ-నీవా నుంచి 50 టీఎంసీల వరకు నీటిని తరలించి మరో రికార్డ్ సృష్టించాలని ముఖ్యమంత్రి ఆదేశం

4

# ఎంఎస్ఎంఈలకు విరివిగా రుణాలు



- బడుగుల అభ్యున్నతికి బ్యాంకర్లు చేయూత ఇవ్వాలి
- రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల రుణాల రీ-షెడ్యూల్
- 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయటమే లక్ష్యం
- 233, 234వ ఎస్ఎల్బీసీ సమావేశంలో సీఎం చంద్రబాబు

3

## ప్రపంచ ఆర్థిక వేదిక..

# ఏపీకి పెట్టుబడుల వేడుక



- 4రోజుల దావోస్ సదస్సులో 45 సమావేశాల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్
- ఆంధ్రప్రదేశ్ అనుకూలతలను ప్రపంచానికి వినిపించిన యువగళం
- పుట్టినరోజు నాడూ దావోస్‌లో పెట్టుబడుల వేట ఆపని యువనేత
- దావోస్ నుంచి బయలుదేరిన మంత్రి లోకేష్

4



# పెట్టుబడుల ఛాంపియన్ యువనేత లోకేష్

- అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యంగా యువత కోసం నిరంతర తపన
- దేశ విదేశాల్లో పర్యటించి ప్రపంచ దిగ్గజ సంస్థలను రప్పించిన మంత్రి లోకేష్
- ఇది ప్రజలు ఏర్పాటు చేసిన కూటమి
- కూల్చడం ఎవరి తరం కాదు, మరో 15 ఏళ్లు పటిష్టం
- ప్రజల తీర్పును గౌరవించి జగన్ రెడ్డి అసెంబ్లీకి రావాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

6

# మంత్రి అనగానిపై పేర్ని నాని నిరాధార ఆరోపణలు

- జగన్ ప్రచార పిచ్చితో సర్వేరాళ్లపై బొమ్మలు.. రూ.700 కోట్లు స్వాహా
- ప్రజా సమస్యలను అసెంబ్లీ మైక్ లో వినిపించాలి.. సాక్షి మైక్ ముందు కాదు
- మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు ధ్వజం

8

# పేర్ని నానిపై చట్ట పరంగా చర్యలు

- వ్యక్తిత్వ హననం వైసీపీ నేతల నైజం
- నా కష్టం, నా నిజాయితీ అందరికీ తెలుసు
- అధికారం రాకముందు పేర్ని నాని బతుకేమిటో తెలియందెవరికి?
- మీడియాతో మంత్రి అనగాని

4

# దళితుల పట్ల జగన్ మొసలి కన్నీరు

- అధికారంలో ఉన్న ఐదేళ్లు దమనకాండ
- దళిత పారిశ్రామికవేత్తలకు నాడు జగన్ ఇచ్చిందెంత..నేడు చంద్రబాబు ఎంత ఇచ్చారు
- ఎవరి హయాంలో దళితులకు మేలు జరిగిందో చర్చిద్దాం రండి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

9

చైతన్యరథం

## కుంభమేళాను తలపించేలా

# గోదావరి పుష్కరాలు



- 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు నిర్వహణ
- 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా
- 6 జిల్లాల్లో 373 ఘాట్లు-- రాజమండ్రిలో మోడల్ ఘాట్
- భక్తుల కోసం టెంట్ సిటీలు, హోం స్టేల ఏర్పాటు
- ప్రమాదాలు జరగకుండా పటిష్ట కార్యాచరణ
- రద్దీ క్రమబద్ధీకరణకు ఏఐ డ్రివెన్ క్రౌడ్ మేనేజ్మెంట్
- పుష్కరాల నిర్వహణపై తొలిసారి సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): కుంభమేళాను తలపించేలా గోదావరి పుష్కరాలు నిర్వహించాలని, ఇందుకు యంత్రాంగం సన్నద్ధం కావాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పుష్కరాలకు ఇంకా 18 నెలల సమయమే ఉన్నందున... పనులు వెంటనే ప్రారంభించి వేగంగా కొనసాగించాలని సూచించారు. గోదావరి పుష్కర స్నానం ఆచరించేందుకు దేశ, విదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో అందుకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్దేశించారు. సచివాలయంలో శుక్ర వారం గోదావరి పుష్కరపనులపై తొలిసారి అత్యున్నత సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి పుష్కర ఏర్పాట్ల వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చేఏడాది జూన్ 26 నుంచి జూలై 7 వరకు మొత్తం 12 రోజుల పాటు గోదావరి పుష్క రాలు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో గోదావరి ప్రవహించే 212 కిలోమీటర్ల పొడవునా పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పుష్కర స్నానాలకు ఇబ్బంది లేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. నిధుల కోసం ఇప్పటి నుంచే కేంద్రంతో సంప్రదింపులు జరపాలని సీఎం సూచించారు.

### ఘాట్ల సామర్థ్యం పెంపు

భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ముఖ్యంగా వసతి సమస్యను తీర్చేలా టెంట్ సిటీలను...హోం స్టేలను అందుబాటులోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి సూచించారు. పుష్కర ఘాట్లల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఘాట్లలో రద్దీని ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించేలా చూడాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఘాట్ల సామర్థాన్ని కూడా పెంచుకోవాల్సి ఉందన్నారు. స్నాన ఘాట్లలో రాకపోకలకు సంబంధించి రూట్ మేనేజ్‌మెంట్ రూపొందించాలని సూచించారు. వాహనాలు ఘాట్ల వరకు రాకుండా పార్కింగ్ ప్రాంతాలను ఎక్కడికక్కడ ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు, వాహన రద్దీ, టెంట్ సిటీలో అగ్ని ప్రమాదాలు లాంటి ఘటనలు తలెత్తకుండా పక్కాగా భద్రతా చర్యలు చేపట్టాలని ఇందుకు ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇందుకోసం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డ్రివెన్ క్రౌడ్ మేనేజ్మెంట్‌ని, ఆర్టీజీఎస్ సేవలను వినియోగించుకోవాలన్నారు. భద్రతా చర్యలు, సేవల విషయంలో ఎక్కడా మానవ ప్రయత్నంలో లోటు పాట్లు ఉండకూడదని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి రాష్ట్రానికి భక్తులు వచ్చేందుకు వీలుగా రహదారులన్నీ అభివృద్ధి చేయాలని ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### అత్యధికంగా కోనసీమ జిల్లాలో 175 ఘాట్లు

ప్రస్తుతం ఉన్న 234 ఘాట్లతో పాటు కొత్తగా మరో 139 ఘాట్లు...మొత్తం కలిపి 373 ఘాట్లు 9,918 మీటర్ల పొడవున అభివృద్ధి చేసేలా ప్రణాళికలకు రూపకల్పన చేసినట్టు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. పోలవరం జిల్లాలో 14, ఏలూరు జిల్లా 34, తూర్పుగోదావరిలో 102, పశ్చిమ గోదావరి 40, కాకినాడ జిల్లా 6, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ 175 ఘాట్లు అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. రాజమహేంద్రవరంలో ముందుగా మోడల్ ఘాట్ నిర్మించి...ఆ డిజైన్ల ఆధారంగా మిగిలిన ఘాట్ల నిర్మాణం చేపట్టాలని సీఎం సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్ల సామర్థ్యాన్ని కూడా పెంచాలని నిర్దేశించారు. పుష్కరాలకు సన్నద్ధతగా కర్టెన్ రైజర్ ఈవెంట్ నిర్వహించాలని చెప్పారు. సమీక్షలో ఆరు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన సీఎం అఖండ గోదావరి పేరుతో గోదావరి పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు... పర్యాటక, చారిత్రాత్మకమైన ప్రదేశాలకు ప్రాచుర్యం కల్పించాలన్నారు. పోలవరం వంటి ఏజెన్సీ ప్రాంతాల్లోని ఘాట్లకు సెల్ సిగ్నల్స్ సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పుష్కరాలకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారిని ఆదరించి ఆతిథ్యం ఇచ్చేలా స్థానిక ప్రజల నుంచి సహకారం తీసుకోవాలని ప్రజా భాగస్వామ్యంతోనే పుష్కరాలు విజయవంతం అవుతాయని సీఎం అన్నారు.

### పుష్కరాలకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా కనెక్టివిటీ

ఇటీవల జరిగిన మహా కుంభమేళాలో వినియోగించినట్టే ఏఐ బేస్డ్ టెక్నాలజీని గోదావరి పుష్కరాలకు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం స్పష్టం చేశారు. భాషిణి యాప్ ద్వారా అన్ని భాషల భక్తులకు సేవలు అందించగలగాలని చెప్పారు. పారిశుధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పుష్కరాలకు వచ్చేవారి కోసం ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని... కేంద్రంతో మాట్లాడి రైళ్లు, విమాన సర్వీసులు అదనంగా నడిపేలా చూడాలన్నారు. పుష్కరాలు నిర్వహించే అన్ని ఘాట్లను, ప్రసిద్ధ క్షేత్రాలను, సమీప ఖాళీ స్థలాలు, ఇతర మౌలిక వసతులను మ్యాపింగ్ చేయాలని సూచించారు. గోదావరి పుష్కరాలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు. గోదావరి పుష్కరాలపై సమీక్షకు ముందు సీఎంకు వేద పండితులు ఆశీర్వచనం పలికారు. దీనిపై సీఎం స్పందిస్తూ ముఖ్యమంత్రిగా 3వ మారు గోదావరి పుష్కరాలు నిర్వహించడం తన అదృష్టమని వ్యాఖ్యానించారు. సమీక్షకు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, నారాయణ, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, బీసీ జనార్థన్ రెడ్డి, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హాజరయ్యారు.



# నేతాజీకి సీఎం చంద్రబాబు నివాళి



అమరావతి (చైతన్యరథం): నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా శు క్రవారం సచివాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నివాళులర్పించారు. అంతకుముందు నేతాజీ జయంతికి నివాళులర్పిస్తూ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఆజాద్ హింద్ ఫౌజ్' ఏర్పాటు చేసి భరత మాత దాస్య శృంఖలాలను తెంచేందుకు నిర్విరామ కృషి చేసిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు 129వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నానన్నారు. ఆయన పోరాట పటిమ దేశ పౌరుషానికి ప్రతీకగా ఈనాటికీ చెప్పుకుంటున్నామంటే అది ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. భారత జాతి కోసం ప్రాణాలకు తెగించి పోరాడతానని ప్రతిజ్ఞ చేసి కార్యాచరణలో చూపిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ మనకు ప్రాత:స్మరణీయుడని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## భారత బ్యాడ్మింటన్ చరిత్రలో సువర్ణాధ్యాయం సైనా

**- సీఎం చంద్రబాబు**




భారత బ్యాడ్మింటన్‌లో ఒక సువర్ణాధ్యాయాన్ని లిఖించి ప్రపంచ పటంలో చోటు సంపాదించుకున్న సైనా నెహ్వాల్ మనందరికీ గర్వకారణమని సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. బ్యాడ్మింటన్ క్రీడకు రిటైర్‌మెంట్ ప్రకటిస్తూ సైనా తీసుకున్న నిర్ణయంపై ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. ఆమె కృషి, దృఢ సంకల్పం, సాధించిన విజయాలు, ఏర్పరిచిన శాశ్వత ముద్ర.. బ్యాడ్మింటన్ ఆట పట్ల ఆకర్షితమయ్యేలా యువతకు ప్రేరణనిస్తుంది. బ్యాడ్మింటన్ క్రీడకు ఆమె చేసిన సేవకు, ఎందరికో స్ఫూర్తిగా నిలిచినందుకు ధన్యవాదాలు. ఆట నుంచి విరమించుకున్న సైనా భవిష్యత్ ప్రయత్నాల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ సీఎం చంద్రబాబు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.





# ఎంఎస్ఎంఈలకు విరివిగా రుణాలు

- బడుగుల అభ్యున్నతికి బ్యాంకర్లు చేయూత ఇవ్వాలి
- రాష్ట్రంలో రూ.2 లక్షల కోట్ల రుణాల రీ-షెడ్యూల్
- 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయటమే లక్ష్యం
- 233, 234వ ఎస్ఎల్బీసీ సమావేశంలో సీఎం చంద్రబాబు




అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని అన్ని రంగాలు అభివృద్ధి బాట పట్టాలంటే ఎంఎస్ఎంఈలను ఎక్కువగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చేయూత ఇవ్వాలని బ్యాంకర్లకు సీఎం సూచించారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలంటే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన ఎంఎస్ఎంఈలు ఎదిగేలా... మరింత ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో 233, 234వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల (ఎస్ఎల్బీసీ) సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. దావోస్ పర్యటన ముగించుకుని ముఖ్యమంత్రి శుక్రవారమే ఏపీకి వచ్చారు. వచ్చీ రావడంతోనే ఆయన నేరుగా ఎస్ఎల్బీసీ సమావేశానికి హాజరయ్యారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలుపై సమీక్షించారు. అలాగే ఎంఎస్ఎంఈలు, వ్యవసాయ రుణాల అమలుపై సమీక్షించారు. వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.2.96 లక్షల కోట్ల మేర రుణాలను ఇచ్చినట్టు బ్యాంకర్లు వెల్లడించారు. కౌలు రైతులకు రూ.1490 కోట్ల మేర వ్యవసాయ రుణాలు అందజేసినట్టు ముఖ్యమంత్రికి తెలిపారు. ఎంఎస్ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలు జారీ చేసినట్లు బ్యాంకర్లు చెప్పారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...ప్రజలకు భరోసా ఇచ్చేలా పాలన ఉండాలన్నారు. గత పాలనలో వ్యవస్థలు గాడి తప్పాయి. ఎక్కువ వడ్డీలకు పెద్ద ఎత్తున అప్పులు తెచ్చారు. క్రెడిబిలిటీ ఉంటే తక్కువ వడ్డీలకే రుణాలు తెచ్చుకోవచ్చు. అందుకే క్రెడిబిలిటీకి, బ్రాండింగ్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. ఏపీలో రూ.2 లక్షల కోట్ల మేర రుణాలను రీ షెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశాం. ఇప్పటి వరకు రూ.49 వేల కోట్ల మేర రుణాల రీ షెడ్యూల్ చేశాం. రుణాల రీ-షెడ్యూల్ వల్ల రూ.1108 కోట్ల మేర ఆదా చేసుకోగలుగుతున్నాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం కోరుతున్నాం. ఎంఎస్ఎంఈలకు, అలాగే వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం కావాలి. వ్యాపారాల్లో బలహీన వర్గాలకు చేయూత ఇచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లు వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరం ఉంది. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తే ప్రాథమిక రంగంతోపాటు... పారిశ్రామిక రంగం, సర్వీస్ రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. అప్పుడు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు పెద్ద ఎత్తున ఇవ్వాలి. అప్పుడే అన్ని రంగాల్లో బడుగులూ ఎదుగుతారు. 5 లక్షల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేయటమే లక్ష్యం. వారి కోసం ప్రభుత్వాలుగా మేం చేయాల్సింది చేస్తున్నాం. బ్యాంకర్ల వైపు నుంచి సహకారం ఉండాల్సిందే. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి. పేద-ధనికుల మధ్య తారతమ్యాలు పోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

## డ్వాక్రా సంఘాల తరహాలోనే రైతులకు ప్రోత్సాహం

పీపీపీ ప్రాజెక్టులకు వీజీఎఫ్ ఇచ్చేందుకు కేంద్రం కూడా సిద్దంగా ఉంది. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానంతో ముందుకెళుతున్నాం. సర్వీస్ సెక్టార్ పుంజుకునేందుకు అనువుగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలి. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలి. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రంగంపై దృష్టి సారించి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నాయి. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయనే విషయాన్ని బ్యాంకర్లు గుర్తించాలి. రాజధాని అమరావతిని ఫైనాన్స్ సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నాం. బ్యాంకులు సహా వివిధ ఆర్థిక రంగ సంస్థలు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాయి. 15 బ్యాంకుల కార్యాలయాల ఏర్పాటుకు ఇటీవలే శంకుస్థాపన చేశాం. నిర్మాణాలు మరింత ఊపందుకుని త్వరితగతిన పూర్తి కావాలి. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేయాలి. టిడ్కో ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు ఆ టిడ్కో ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు కూడా బ్యాంకర్లకు ఉన్న సాంకేతిక ఇబ్బందులను అధిగమించేలా చర్యలు తీసుకుంటాం. సమస్య పరిష్కారానికి మా వైపు నుంచి ప్రయత్నిస్తున్నాం... బ్యాంకర్లు కూడా సహకరించాలి. డ్వాక్రా గ్రూపు బ్యాంక్ ఖాతాలపై 15 రకాల ఛార్జీలు వేస్తున్నారు. బ్యాంకర్లు ఈ ఛార్జీలను తగ్గించాలి. భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. గత ప్రభుత్వం 22ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించింది. ఇప్పుడు భూ రికార్డులకు పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తున్నాం. క్యూఆర్ కోడ్ ఇస్తూ పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. బ్యాంకర్లు కూడా బ్యాంక్ ఖాతాల కోసం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశ పెట్టే అంశంపై ఆలోచన చేయాలి. ఇకపై రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని ముఖ్యమంత్రి సూచించారు.

## స్టార్టప్‌లకు బ్యాంకర్ల సహకారం

ఈ సమావేశంలో స్టార్టప్ కంపెనీలకు చేయూత ఇచ్చే అంశం మీద కూడా సుదీర్ఘంగా చర్చించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పరిశ్రమలు ప్రారంభించే వారికి వివిధ బ్యాంకుల నుంచి మద్దతు ఇస్తున్నట్టు సీఎం దృష్టికి బ్యాంకర్లు తీసుకొచ్చారు. అమరావతి లోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రధాన కార్యాలయానికి యూనియన్ బ్యాంక్ సపోర్ట్ చేస్తోందని వెల్లడించారు.

రాజమండ్రి స్పోక్ హబ్‌కు ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, అనంతపురం స్పోక్ హబ్‌కు కెనరా బ్యాంక్, విశాఖ స్పోక్ హబ్‌కు పంజాబ్ నేషనల్ బ్యాంక్, తిరుపతి స్పోక్ హబ్‌కు ఇండియన్ బ్యాంక్, విజయవాడ స్పోక్ హబ్‌కు హెచ్డీఎఫ్సీ బ్యాంకులు సహకారం ఇస్తున్నట్టు ఆయా బ్యాంకర్ల ప్రతినిధులు చెప్పారు. ఇక లీడ్ బ్యాంకుగా యూనియన్ బ్యాంక్ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు తన సీఎస్సార్ నిధుల నుంచి రూ.10 కోట్లు విరాళం ఇచ్చింది. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ విజయానంద్, యూనియన్ బ్యాంక్ ఎండీ, ఆర్బీఐ ప్రాంతీయ డైరెక్టర్, నాబార్డు జీఎం, వివిధ బ్యాంకులకు చెందిన ప్రతినిధులు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్లు హాజరయ్యారు.






## హంద్రీ-నీవా నుంచి..

# సీమకు రికార్డుస్థాయిలో నీటి తరలింపు

- కూటమి ప్రభుత్వ సరికొత్త చరిత్ర
- తొలిసారిగా 40.109 టీఎంసీల నీటి తరలింపు
- కేవలం 190 రోజుల్లో ప్రాజెక్ట్ డిజైన్డ్ కెపాసిటీని మించి నీటి తరలింపు
- సీమను సస్యశ్యామలం చేసినందుకు సీఎంకు ఆ ప్రాంత మంత్రుల కృతజ్ఞతలు
- హంద్రీ-నీవా నుంచి 50 టీఎంసీల వరకు నీటిని తరలించి మరో రికార్డ్ సృష్టించాలని ముఖ్యమంత్రి ఆదేశం



అమరావతి (చైతన్యరథం): హంద్రీ-నీవా ప్రాజెక్టునుంచి రికార్డ్ స్థాయిలో నీటిని సీమ జిల్లాలకు తరలించి ఏపీ జలవనరుల శాఖ రికార్డ్ సృష్టించింది. హంద్రీ-నీవా ప్రాజెక్టు నుంచి తొలిసారిగా 40.109 టీఎంసీల నీటిని ఇరిగేషన్ అధికారులు తరలించారు. ప్రాజెక్ట్ డిజైన్డ్ కెపాసిటీని మించి ఈ స్థాయిలో నీటిని తరలించడం ఇదే తొలిసారి. రికార్డు స్థాయిలో నీటిని తరలించడమే కాకుండా... కేవలం 190 రోజుల్లోనే ఈ స్థాయిలో నీటిని ఇరిగేషన్ అధికారులు రాయలసీమకు తరలించారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయినప్పటి నుంచి ఈ స్థాయిలో నీటి తరలింపు తొలిసారిగా జరగడంతో సీమ జిల్లాల రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రాయలసీమ జిల్లాలకు చెందిన మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం సీమ రైతులు నీటిని అందుకోగలగడానికి కారణం టీడీపీ, కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబేనని మంత్రులు స్పష్టం చేశారు. గతంలో 1 పంపు నుంచి మాత్రమే నీటిని డ్రా చేసుకునే పరిస్థితి ఉండేదని, 2014-19 మధ్య కాలంలో టీడీపీ హయాంలోనే 6 పంపులను వినియోగించేలా సామర్థ్యం పెంచి హంద్రీ-నీవా పనులను నాడు చేపట్టారని మంత్రి పయ్యావుల కేశవ్ గుర్తు చేశారు. ఇక ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6 పంపుల సామర్థ్యాన్ని 12 పంపుల వరకు పెంచిందన్నారు. అలాగే 100 రోజుల్లో హంద్రీ-నీవా కాల్వల వెడల్పు పనులను పూర్తి చేశామని..ఇది కూడా ఓ రికార్డేనని మరో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రస్తావించారు. హంద్రీ-నీవా ప్రాజెక్టులో భాగమైన మచ్చుమర్రి ప్రాజెక్టు ఓ మేలి మలుపు అని... దాని నిర్మాణం వల్లే రాయలసీమకు నీరందించే విషయంలో సత్ఫలితాలు సాధించగలుగుతున్నామని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నాడు మచ్చుమర్రి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం ద్వారా సీమ ప్రజలకు ఈ స్థాయిలో నీటిని అందించేందుకు అవకాశం కలిగిందని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు చెప్పారు. ఈ పనులను సీఎం చంద్రబాబు నిరంతర పర్యవేక్షణలో చేపట్టడంతో పాటు పక్కా ప్రణాళికను రూపొందించారని మంత్రులు ప్రస్తావించారు. ప్రస్తుతం హంద్రీ-నీవా నుంచి నీటిని డ్రా చేసే విషయంలో రికార్డ్ సృష్టించామని దీంతో పాటు మరో రికార్డ్ కూడా సృష్టించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఇక్కడితో ఆగకూడదని... 50 టీఎంసీల వరకు నీటిని హంద్రీ-నీవా ద్వారా సీమ జిల్లాలకు తరలించాలని మంత్రి నిమ్మల రామానాయుడును సీఎం ఆదేశించారు. దీంతో పాటు రాయలసీమ ప్రాంతంలోని రిజర్వాయర్లు, చెరువులను నీటితో నింపాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అన్ని చెరువులు, రిజర్వాయర్లు నిండినప్పుడే తనకు సంతోషమని సీఎం చంద్రబాబు చెప్పారు. చివరి ఎకరా వరకు నీళ్లందించాలని.. సీమ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేసేలా పని చేయాలన్నారు. ఫిబ్రవరి నెలాఖరు లేదా మార్చి నెల మొదటి వారంలోగా అదనంగా మరో 10 టీఎంసీలను తరలించి మొత్తంగా 50 టీఎంసీల నీటిని తరలించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రికి మంత్రి నిమ్మల రామానాయుడు తెలియచేశారు.

## ప్రపంచ ఆర్థిక వేదిక..

# ఏపీకి పెట్టుబడుల వేడుక



- 4రోజుల దావోస్ సదస్సులో 45 సమావేశాల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్
- ఆంధ్రప్రదేశ్ అనుకూలతలను ప్రపంచానికి వినిపించిన యువగళం
- పుట్టినరోజు నాడూ దావోస్‌లో పెట్టుబడుల వేట ఆపని యువనేత
- దావోస్ నుంచి బయలుదేరిన మంత్రి లోకేష్

దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): పుట్టినరోజు వేడుకలకు దూరంగా దేశం కాని దేశంలో పెట్టుబడుల వేట కొనసాగిస్తూనే ఉన్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సు చివరిరోజున గురువారం రాత్రి పొద్దుపోయే వరకు దావోస్‌లో పారిశ్రామికవేత్తలతో చర్చలు జరుపుతూ మంత్రి లోకేష్ పలు సమావేశాల్లో పాల్గొన్నారు ఈ అంకితభావం, పట్టుదలే ఆయనను దేశంలోనే అత్యంత ప్రభావవంతమైన, ప్రతిభావంతమైన యువనేతగా నిలిపాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రిగా లోకేష్ పడుతున్న తపన ఇతర రాష్ట్రాలు, దేశాల ప్రతినిధులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేసింది. నాలుగు రోజులపాటు దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమావేశాలు ముగిశాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న యువమంత్రి లోకేష్ అవిశ్రాంతంగా పెట్టుబడి చర్చలు కొనసాగించారు. ఈ 4 రోజుల్లో మంత్రి నారా లోకేష్ మొత్తం 45 కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పారిశ్రామికవేత్తలతో 25 ముఖాముఖి చర్చలు, 2 గవర్నమెంటు టు గవర్నమెంట్ సమావేశాలు, 4 కాంగ్రెస్ సెషన్లు, 8 రౌండ్ టేబుల్ సమావేశాలు, 5 ఇంటర్నేషనల్ మీడియా ఇంటరాక్షన్స్‌లో ఆంధ్రప్రదేశ్ వనరులు, శక్తిసామర్థ్యాలు, రాయితీలు, అనుకూలతలను అద్భుతంగా విన్పించారు.

మంత్రి లోకేష్ చొరవతో ఆర్ఎంజెడ్ సంస్థ రాష్ట్రంలో 10 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇది కేవలం ఆరంభం మాత్రమే. గత వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో చర్చలు జరిపిన జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులను గ్రౌండ్ చేశాయి. ఈసారి జరిగిన సమావేశాల్లో పెట్టుబడిదారుల ఆసక్తిని గమనిస్తే అంతకు రెట్టింపుస్థాయిలో ఈసారి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. ముఖ్యంగా ఏపీలో అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో అనుమతులు, సీఎం చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వం పారిశ్రామికవేత్తలను ఆకర్షిస్తున్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆమోదించిన 25 పారిశ్రామిక పాలసీలను, వాటివల్ల కలిగే ప్రయోజనాలను వివరించడంలో ఏపీ బృంద నాయకుడిగా నారా లోకేష్ సక్సెస్ అయ్యారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా ఏపీకి పెట్టుబడుల వేడుక తీసుకురానున్న మంత్రి లోకేష్, దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని బయలుదేరారు. శనివారం ఉదయానికి హైదరాబాద్ చేరుకుంటారు.

# పేర్ని నానిపై చట్ట పరంగా చర్యలు

- వ్యక్తిత్వ హననం వైసీపీ నేతల నైజం
- నా కష్టం, నా నిజాయితీ అందరికీ తెలుసు
- అధికారాన్ని అడ్డు పెట్టుకొని డబ్బు సంపాదించడం వైసీపీ నేతల అలవాటు
- అధికారం రాకముందు పేర్ని నాని బతుకేమిటో అందరికీ తెలుసు
- మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి (చైతన్యరథం):తన వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత పేర్ని నానిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటానని, లీగల్ నోటీసులు పంపిస్తానని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. సచివాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ రాజకీయంగా తలపడడం చేత కాక టీడీపీ నేతల మనో స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు వ్యక్తిత్వ హననం చేయడం వైసీపీ నేతలకు బాగా అలవాటని మంత్రి అనగాని మండి పడ్డారు. ఈ పనులన్నీ వారి నేత జగన్ చేస్తాడని, అదే దారిలో పేర్ని నాని కూడా తనపై అబద్ధాలు చెబుతున్నాడని అన్నారు. రీ సర్వే మొదట టీడీపీ ప్రభుత్వమే ప్రారంభించిందని, కేంద్ర ప్రభుత్వ మార్గ దర్శకత్వంలో భూమి రికార్డుల డిజిటి లైజేషన్ ప్రక్రియ ప్రారంభమైందని అన్ని ఆధారాలను తాను చూపించానని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం రీ సర్వేను హడావిడిగా చేయడం వల్ల చాలా తప్పులు దొర్లాయని, వాటిని తాము సరి చేస్తున్నామని తాను చెప్పానని అన్నారు. పేర్ని నాని ప్రెస్ మీట్‌లోనే వారి ప్రభుత్వం ముద్రించిన పాస్ పుస్తకంలోని క్యూఆర్ కోడ్ తెరుచుకోని పరిస్థితి కనిపించిందన్నారు. అయితే పేర్ని నాని అసలు విషయాన్ని పక్కన పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగారని, వైసీపీ పార్టీ నేతలంతా నీతి, నిజాయితీ లేని నాయకులేనన్నారు. అధికారంలోకి రాకముందు పేర్ని నాని బతుకేమిటో అందరికీ తెలుసునని, అధికారాన్ని అడ్డు పెట్టుకొని డబ్బు సంపాందించడం వైసీపీ నేతలకు అలవాటన్నారు. స్కూటర్ పైన తిరిగేందుకు పెట్రోల్‌కు డబ్బులు కూడా లేని పేర్ని నాని అధికారంలోకి రాగానే అవినీతి చేసి డబ్బు ఎలా సంపాదించాడో అందరికీ తెలుసునని అన్నారు. రాజకీయ సన్యాసం తీసుకున్నానని చెప్పిన పేర్ని నానికి ప్రెస్ మీట్లు పెట్టే హక్కే లేదన్నారు. డబ్బులు కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, తానేంటో, తన కష్టం, నిజాయితీ ఎంటో తెలుగు ప్రజలందరికీ తెలుసునని, బందరులోని ప్రజలకు కూడా తెలుసునని అన్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకొని డబ్బు సంపాదించాల్సిన ఖర్మ తనకు పట్ట లేదన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే ఆనం లాంటి గొప్ప నేతలు ఆ పార్టీ వైఖరి నచ్చక టీడీపీలోకి వచ్చారని మంత్రి అనగాని సత్యప్రసాద్ గుర్తు చేశారు.





## సీఎం చంద్రబాబుకు
# ఘన స్వాగతం

దావోస్‌లో 4 రోజుల పాటు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం అమరావతికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు సీఎస్ విజయానంద్, మంత్రులు, ఎమ్మెలు, పార్టీ నేతలు స్వాగతం పలికారు.











## సీఎం చంద్రబాబును కలిసిన
# ఆర్టీఐ కమిషనర్లు

ఇటీవల నూతనంగా నియమితులైన ఆర్టీఐ కమిషనర్లు శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్టీఐ చీఫ్ కమిషనర్ వజ్జా శ్రీనివాసరావు, కమిషనర్లు వంటేరు రవిబాబు, గాజుల ఆదెన్న, పీఎస్ నాయుడు, వీఎస్‌కే చక్రవర్తి సచివాలయంలో సీఎంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు.



# పెట్టుబడుల ఛాంపియన్ యువనేత లోకేష్

- అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యంగా యువత కోసం నిరంతర తపన
- ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడుల విస్తరణ
- దేశ విదేశాల్లో పర్యటించి ప్రపంచ దిగ్గజ సంస్థలను రప్పించిన మంత్రి లోకేష్
- ఇది ప్రజలు ఏర్పాటు చేసిన కూటమి
- కూల్చడం ఎవరి తరం కాదు, మరో 15 ఏళ్లు పటిష్టం
- ప్రజల తీర్పును గౌరవించి జగన్ రెడ్డి అసెంబ్లీకి రావాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



అమరావతి (చైతన్యరథం): యువనేత, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు కేవలం ఆనందోత్సహాల కోసం మాత్రమే నిర్వహిస్తున్నవి కావని, ఆయన నాయకత్వంపై రాష్ట్ర ప్రజలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉంచుకున్న అచంచలమైన నమ్మకానికి ఇవి స్పష్టమైన నిదర్శనమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నారా లోకేష్ బాబుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీని ఆధునిక దిశలో ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం, స్పష్టమైన విజన్, అహర్నిశలు పనిచేసే తత్వం కలిగిన నాయకుడిగా లోకేష్ బాబు నిలుస్తున్నారని పేర్కొన్నారు. నారా లోకేష్ బాబు తెలుగుదేశం పార్టీకి మాత్రమే కాదు, రాష్ట్ర భవిష్యత్తుకూ ఒక "గ్రోత్ ఇంజిన్" లాంటి నాయకుడని అభివర్ణించారు. సాధారణంగా అధికారంలో ఉన్నవారు ఇంట్లోనే ఉండి రాజకీయాలు చేయాలని చూస్తారు. కానీ లోకేష్ బాబు నిరంతరం ప్రజల్లో ఉంటూ, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నారు. దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో సుమారు 25% వాటా మన రాష్ట్రానికే వచ్చేలా చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆయన నాయకత్వ పటిమపై పారిశ్రామికవేత్తలకు ఉన్న నమ్మకమే ఇందుకు కారణమని పల్లా స్పష్టం చేశారు.

## అభివృద్ధి వికేంద్రీకరణ

అభివృద్ధి అంటే ఒక్క ప్రాంతానికే పరిమితం కాకూడదని యువనేత లోకేష్ నమ్ముతారు. అందుకే అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు కల్పిస్తున్నారు. రాయలసీమను డ్రోన్ హబ్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీకి కేంద్రంగా మారుస్తున్నారు. అమరావతిని క్వాంటం వ్యాలీ, రాజధాని నిర్మాణంతో అభివృద్ధి చేస్తున్నారు. వైజాగ్‌లో డేటా సెంటర్లు, కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి దిగ్గజ ఐటీ కంపెనీల ఏర్పాటుతో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 26 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కంపెనీలను ఆహ్వానిస్తున్నారు. గతంలో దావోస్ పర్యటనలు కేవలం ఫోటో షూట్లకే పరిమితమయ్యేవి. కానీ లోకేష్ బాబు పర్యటన వల్ల ఆర్ఎంజడ్ వంటి సంస్థలు విశాఖలో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గ్లోబల్ క్యాపబిలిటీ పార్క్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. మాటల్లో కాకుండా చేతల్లో అభివృద్ధి చూపిస్తున్న లోకేష్ బాబు, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే భవిష్యత్తు నాయకుడని పల్లా ఉద్ఘాటించారు.

## ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచుతున్న యువనేత

లోకేష్ బాబు కేవలం రాష్ట్రానికే పరిమితం కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచుతున్నారు. ఆయన కృషి వల్ల ప్రపంచ స్థాయి ఇన్వెస్టర్లకు మన రాష్ట్రంపై గట్టి నమ్మకం ఏర్పడింది. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాల్లో లోకేష్ పర్యటించి అక్కడి దిగ్గజ కంపెనీలతో మాట్లాడారు. ఫలితంగానే కాగ్నిజెంట్, డేటా సెంటర్లు వంటివి రాష్ట్రానికి వస్తున్నాయి. దావోస్ పర్యటనలో ఆర్ఎంజడ్ లాంటి సంస్థలను ఒప్పించి భారీ పెట్టుబడులు సాధించారు. అమరావతిని కేవలం రాజధానిగానే కాకుండా, భవిష్యత్ తరాల కోసం 'క్వాంటం వ్యాలీ' గా తీర్చిదిద్దుతున్నారు. ఇక్కడ కేవలం ఉద్యోగాలే కాదు, అత్యాధునిక సాంకేతిక విజ్ఞానం, నైపుణ్యం కూడా యువతకు అందుతాయి. గతంలో అందరూ పనులు సులభంగా అవ్వాలని (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) అనేవారు. కానీ లోకేష్ బాబు ఒక అడుగు ముందుకు వేసి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే నినాదంతో పనులను వేగవంతం చేస్తున్నారు. పెట్టుబడిదారులకు ఇచ్చే ఇన్సెంటివ్స్ (ప్రోత్సాహకాలు) విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా, వెంటనే చెల్లించేలా 'ఎస్క్రో అకౌంట్లు' ఏర్పాటు చేసి ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచారు. కేవలం ఐటీ మాత్రమే కాదు, ఆర్సెలర్ మిట్టల్ వంటి స్టీల్ దిగ్గజం 2000 ఎకరాల్లో భారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 26 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. సీఎం చంద్రబాబు ఆశయం ప్రకారం ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలి. ఒక పెద్ద కంపెనీ వస్తే దాని చుట్టూ వందలాది చిన్న అనుబంధ పరిశ్రమలు వస్తాయి, తద్వారా స్థానికులకు అపారమైన అవకాశాలు దక్కుతాయి. అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు సమానంగా పంచడం (వికేంద్రీకరణ), యువతకు నైపుణ్యాన్ని అందించడం, మరియు పారిశ్రామిక వేగంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడమే లోకేష్ బాబు లక్ష్యమని పల్లా తెలిపారు.

## ఇంటికో పారిశ్రామికవేత్త

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెట్టుబడిదారులను పర్సెంటేజీల కోసం వేధించారని ఆరోపించారు. దీనివల్ల లూలు గ్రూప్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, జాకీ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయాయని, దీంతో ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని గుర్తుచేశారు. కేవలం అప్పులు చేసి లేదా పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతోనే సంక్షేమ పథకాలు అమలు చేయలేమని.. రాష్ట్రంలో సంపద సృష్టించాలంటే పరిశ్రమలు రావాలని వివరించారు. కంపెనీలను బెదిరించకుండా, వాటికి అవసరమైన భూమిని, ప్రోత్సాహకాలను అందిస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుంది. ఉదాహరణకు, కాగ్నిజెంట్ సంస్థకు భూమి కేటాయించడం ద్వారా 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. లోకేష్ బాబు సుమారు 3132 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, రాష్ట్రంలోని ప్రతి జిల్లా, ప్రతి నియోజకవర్గంలో ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఏ ప్రాంతానికి ఏ అవసరముందో ఆయన దగ్గర 'ఫస్ట్ హ్యాండ్ ఇన్ఫర్మేషన్' (నేరుగా సేకరించిన సమాచారం) ఉందని పేర్కొన్నారు. పాదయాత్రలో ప్రజల మనోభావాలను అర్థం చేసుకున్న లోకేష్ బాబు, ఇప్పుడు విదేశాల్లో తిరుగుతూ ఆయా ప్రాంతాలకు తగిన పరిశ్రమలను తీసుకువస్తున్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే ఆయన లక్ష్యం. ప్రతిపక్షం ఫేక్ ప్రచారాలతో ఇన్వెస్టర్లను భయపెట్టాలని చూస్తున్నా, లోకేష్ బాబు మీద ఉన్న నమ్మకంతో గ్లోబల్ ఇన్వెస్టర్లు ఏపీకి రావడానికి ఉత్సాహం చూపుతున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం 24/7 శ్రమిస్తున్న లోకేష్ బాబు, రాబోయే రోజుల్లో ప్రతి ఇంటినుంచీ ఒక పారిశ్రామికవేత్తను అందించే దిశగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతారని పల్లా ధీమా వ్యక్తం చేశారు.

## మరో 15 ఏళ్లు పటిష్టంగా కూటమి

విజయసాయి రెడ్డి అన్నట్లుగా కూటమిని విడగొడితే తాము గెలుస్తామనుకోవడం వారి భ్రమ. ఇది కేవలం నాయకుల మధ్య కుదిరిన ఒప్పందం కాదు, ప్రజలు ఆశీర్వదించిన బంధం. ఈ కూటమి మరో 15 ఏళ్ల పాటు పటిష్టంగా ఉంటుంది. రాష్ట్రాన్ని 'స్వర్ణాంధ్రప్రదేశ్'గా మార్చడమే మా లక్ష్యం. ఇందుకోసం గ్లోబల్ ఇన్వెస్టర్ల నమ్మకాన్ని గెలుచుకుని పెట్టుబడులు తీసుకువస్తున్నాం. వైసీపీ చేసే ఫేక్ ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి జగన్ అసెంబ్లీకి రావాలి. గతంలో చంద్రబాబుకి 23 సీట్లు వచ్చినా, ఆయన అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై పోరాడారు. కానీ జగన్ 11 సీట్లు వచ్చాయని, 15 నెలల పాటు ఇంట్లో ఉండి తర్వాత వస్తాననడం ప్రజలను అవమానించడమే. గతంలో పోలవరం పూర్తి చేస్తామని మాట తప్పిన వారు, ఇప్పుడు బస్సు యాత్రలు, పాదయాత్రలు చేస్తామంటే ప్రజలు నమ్మరు. ప్రజల తీర్పును గౌరవించని వారికి 2029లో కూడా అంతకంటే ఘోరమైన పరాజయం తప్పదు. అసెంబ్లీకి రాకుండా కేవలం జీతాలు తీసుకోవడం నైతికత అనిపించుకోదు. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తగిన నిర్ణయం తీసుకుంటారని, అవసరమైతే వారిని 'రీకాల్' చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అభివృద్ధిని కాంక్షించే ప్రజలే ఈ కూటమిని గెలిపించారని, కుయుక్తులతో దీనిని విడదీయలేరని స్పష్టం చేశారు. ప్రతిపక్షం ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడాలని పల్లా హితవు పలికారు.

# యూకేలోని కోవెంట్రీలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

కోవెంట్రీ/యూకే (చైతన్యరథం): విద్య,ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను యూకేలోని కోవెంట్రీ నగరంలో ఎన్ఆర్ఐ టీడీపీ యూకే–కోవెంట్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కోవెంట్రీ నగరంలోని లోకేష్ అభిమానులు అందరూ కలిసి భారీ కార్ ర్యాలీ నిర్వహించి, "జై లోకేష్" నినాదాలతో నగరాన్ని హోరెత్తించారు. అనంతరం ర్యాలీగా కార్యక్రమ స్థలానికి చేరుకుని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి, దీప ప్రజ్వలన చేసి, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను అలరించారు.

తదుపరి లోకేష్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పాటను ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య నాయకులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంభాషణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆ తరువాత భారీ కేక్‌ను ఎన్ఆర్ఐ టీడీపీ యూకే– కోవెంట్రీ ఆధ్వర్యంలో కట్ చేసి, లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ "కాబోయే సీఎం నారా లోకేష్" అంటూ నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా కొనసాగించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ యూకే వైస్ ప్రెసిడెంట్ చక్రి మొవ్వ, ఎన్ఆర్ఐ టీడీపీ వింగ్ ప్రసన్న గారు, డా. సుందర్, కోవెంట్రీ సిటీ తెలుగు యువత అధ్యక్షుడు లింగ రవితేజ, వంశీ, శశాంక్, యశ్వంత్, సుధాకర్, నాయుడు, నాగేంద్ర, హరి, నందు, కమేష్, కుమార్, అంజి, బోడె, సుదర్శన్, దీపక్, చైతు, మనోజ్, సందీప్, సతీష్, కృష్ణతో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలను సన్మానించి అభినందించారు.









### యువనేత లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా

# టిడిపి కేంద్ర కార్యాలయంలో ఫొటో ఎగ్జిబిషన్

**ఆకట్టుకున్న సాయిశ్రీ పెన్సిల్ చిత్రాల ప్రదర్శన**

అమరావతి: రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి, యువనేత లోకేష్ పై అభిమానాన్ని చాటుకుంటూ విజయవాడకు చెందిన చిత్రకళాకారిణి జిఎస్ సాయిశ్రీ పెన్సిల్ తో గీసిన చిత్రాలతో మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో ఎగ్జిబిషన్ నిర్వహించారు. యువనేత లోకేష్ జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన ఈ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. మంత్రి నారా లోకేష్ పర్యటనల సందర్భంగా తీసిన వివిధ ఫోటోలను ఆమె పెన్సిల్ స్కెచ్?తో అద్భుతంగా రూపొందించారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఈ చిత్రాలను వీక్షించి, కళాకారిణి సాయిశ్రీ ప్రతిభను ప్రశంసించారు. మీలాంటి వారి అభిమానమే యువనేత లోకేష్ ను మరింత ఉత్సాహంగా ముందుకు నడిచేలా చేస్తోందని చెప్పారు. కళాకారిణి సాయిశ్రీ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నయువనేత లోకేష్ నుంచి స్ఫూర్తి పొంది, ఆయనపై అభిమానంతోనే తాను ఈ చిత్రాలను గీశానని చెప్పారు. తన కళకు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల నుంచి లభిస్తున్న ప్రోత్సాహం తనకు ఆనందాన్నిస్తోందన్నారు. యువనేత లోకేష్ జన్మదినం సందర్భంగా తన చిత్రాల ప్రదర్శనకు అవకాశమిచ్చిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కార్యాలయ ప్రతినిధులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సాయిశ్రీని పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి అశోక్ బాబు, బయో డైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్, ఏపి కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ రఘురామరాజు శ్రీశైలం బోర్డు సభ్యుడు ఎవి రమణ, మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్ర, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈ ఎగ్జిబిషన్ ను టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

# చంద్రబాబు విజన్‌తో బలపడుతున్న డ్వాక్రా వ్యవస్థ

## డ్వాక్రా అంటే దానం కాదు.. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మోడల్

ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా మహిళలపై సాక్షి పత్రిక ప్రచురించిన "పొదుపు.. కుదుపు" కథనం నిజాలను వెలికితీయడానికి కాదు, గందరగోళం సృష్టించడానికి మాత్రమే ఉపయోగపడుతోంది. సంఖ్యలను సందర్భం లేకుండా చూపించి, మహిళల సాధికారతను అపహాస్యం చేయడమే ఈ కథనం లక్ష్యం. కానీ వాస్తవాలు మాత్రం వేరేలా మాట్లాడుతున్నాయి. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డ్వాక్రా వ్యవస్థ మరింత బలపడింది. రాష్ట్రంలో ఈ రోజు 1.13 కోట్ల డ్వాక్రా మహిళలు రూ.26,000 కోట్ల సేవింగ్స్ సాధించగా, రూ.5,200 కోట్ల కార్పస్ ఫండ్‌ను నిర్మించుకున్నారు. ఇది వ్యవస్థ కూలిపోతున్న సూచన కాదు.. బలపడుతున్న ఆధారం.



**సాక్షి చూపని నిజాలు:**

**బ్యాంకుల నమ్మకం, రికవరీ శాతం**

సాక్షి కథనంలో పదేపదే "సంఘాలు ఇబ్బందుల్లో ఉన్నాయి" అన్న భ్రమ కలిగించే ప్రయత్నం కనిపిస్తుంది. కానీ బ్యాంకులు భావోద్వేగాలతో కాదు, లెక్కలతో పనిచేస్తాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే డ్వాక్రా సంఘాలకు రూ.46,590 కోట్ల బ్యాంకు రుణాలు అందాయి. మొత్తం ఎస్‌హెచ్‌జీ/క్యుములేటివ్ బ్యాంక్ లింకేజ్ రూ.2,33,787 కోట్లకు చేరింది. ఒక వ్యవస్థ ప్రమాదంలో ఉంటే బ్యాంకులు ఈ స్థాయిలో రుణాలు ఇస్తాయా? కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రుణ రికవరీ 99.66 శాతానికి చేరింది. ఇది బ్యాంకింగ్ రంగానికి కూటమి మీద ఉన్న నమ్మకాన్ని స్పష్టంగా చూపిస్తోంది. సాక్షి ఈ లెక్కలు ఎందుకు చూపలేదు అన్నదే అసలు ప్రశ్న.

**డ్వాక్రా అంటే దానం కాదు..**

**ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మోడల్**

డ్వాక్రా వ్యవస్థను కేవలం పొదుపు సంఘాలుగా చూపించడం సాక్షి చేస్తున్న మరో మోసం. కూటమి ప్రభుత్వం మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చే దిశగా స్పష్టమైన విధానాలతో ముందుకెళ్తోంది. 'వన్ ఫ్యామిలీ -- వన్ ఎంటర్‌ప్రెన్యూర్' కార్యక్రమం ద్వారా లక్ష మంది మహిళలకు బిజినెస్ రోడ్‌మ్యాప్ అమలులో ఉంది. వావ్ జీనీ యాప్ ద్వారా డ్వాక్రా మహిళలు ఒక లక్షకు పైగా ఉత్పత్తులను విక్రయించి రూ.5.13 కోట్ల ఆదాయం సాధించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. గ్రామీణ మహిళలు డిజిటల్ మార్కెట్‌లోకి రావడం నిజంగా అభినందనీయం..అది చంద్రబాబు విజన్ వల్లనే సాధ్యం.

కూటమి ప్రభుత్వం మహిళల జీవన నాణ్యతను మెరుగుపరచడాన్ని కూడా సాధికారతలో భాగంగా చూస్తోంది. దీపం 2.0 పథకం ద్వారా రూ.2,684 కోట్ల వ్యయంతో రెండు కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించారు. తల్లికి వందనం పథకం ద్వారా రూ.10,909 కోట్ల విద్యా సహాయం, స్త్రీ శక్తి పథకం ద్వారా రూ.1,114 కోట్ల రవాణా సహాయం అందింది. సున్నా వడ్డీ రుణాలను 'జీరో పావర్టీ - పీ4' ఇనిషియేటివ్‌తో అనుసంధానం చేసి, 2029 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా పనిచేస్తుంది. 2026 జనవరి లోనే స్త్రీనిధి ద్వారా రూ.1,375 కోట్లు, సెర్ప్ ద్వారా రూ.2,171 కోట్ల రుణాలు అందించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

**జగన్ పాలనలో గందరగోళం..**

**కూటమిలో స్థిరత్వం**

నిజానికి డ్వాక్రా వ్యవస్థను కుదిపేసింది జగన్ పాలనే. వైసీపీ పాలనలో ఎస్‌హెచ్‌జీ ఓవర్ డ్యూ లోన్లు, ఎన్‌పీఏలు పెరిగాయి. "రుణాలు చెల్లించవద్దు" అన్న నిర్లక్ష్య వ్యాఖ్యలతో బ్యాంకుల నమ్మకాన్ని జగన్ ప్రభుత్వం దెబ్బతీసింది. ఆ దెబ్బ వల్లే అనేక చోట్ల రుణ ప్రవాహం మందగించింది. ఇప్పుడు అదే వైసీపీకి చెందిన సాక్షి పత్రిక, తమ పాలనలో చేసిన తప్పులను దాచిపెట్టి, కూటమి ప్రభుత్వం మీద నిందలు వేస్తోంది.

2023--24 ఆర్థిక సంవత్సరానికి గాను డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.59,777 కోట్ల రుణాలు మంజూరయ్యాయని సాక్షి దినపత్రిక పేర్కొనడం సత్యానికి పూర్తిగా విరుద్ధం. వాస్తవంగా, ఆ సంవత్సరంలో రూ.49,464 కోట్లు మాత్రమే కొత్తగా మంజూరయ్యాయి. అవుట్ స్టాండింగ్ లోన్ అమౌంట్ వివరాలు పరిశీలిస్తే.. 31 మార్చి 2024 నాటికి ఎస్‌హెచ్‌జీ లింకేజీ లోన్ అవుట్ స్టాండింగ్ అమౌంట్ రూ.90,771 కోట్లు కాగా, 31 మార్చి 2025 నాటికి రూ.89,926 కోట్లు. పొదుపు సంఘాలకు బ్యాంకు రుణాల్లో ఏకంగా రూ.16,607.57 కోట్లు కోత అంటూ సాక్షి దినపత్రికలో ప్రచురించిన వార్త పూర్తిగా అవాస్తవం.

2022--23లో రూ.38,014 కోట్లుగా ఉన్న బ్యాంక్ లింకేజీ, 2023--24లో రూ.49,464 కోట్లకు పెరగడానికి ప్రధాన కారణం- ఎన్నికల సంవత్సరం కావడంతో, చాలా స్వయం సహాయక సంఘాలు తమ పాత ఋణ నిల్వలను ఒకేసారి చెల్లించి, తిరిగి కొత్తగా బ్యాంకు రుణాలు తీసుకోవడం. "ఋణ మాఫీ" జరిగితే ఎక్కువ ప్రయోజనం పొందవచ్చనే భావన. అసలు విషయమేంటంటే.. జగన్ రాజకీయంగా సమాధానం చెప్పలేని చోట సాక్షి కథనాలు రంగంలోకి దిగుతున్నాయి. అర్ధసత్యాలు, అర్ధసంఖ్యలతో మహిళల్లో భయాన్ని సృష్టించడమే ఆ కథనాల ఉద్దేశ్యం. కానీ వాస్తవాలను మాత్రం దాచలేరు కదా.. ఇప్పటికే ప్రజలకు అర్థమైంది.. సంఖ్యలు దాచే పాలన వైసీపీది అయితే.. సంఖ్యలతో నిలబడే పాలన కూటమిది అని. చంద్రబాబు నాయకత్వంలో డ్వాక్రా మహిళలు దయపై ఆధారపడే స్థితి నుంచి ఆర్థిక శక్తిగా ఎదుగుతున్నారు. జగన్ పాలనలో వ్యవస్థలు కూల్చబడ్డాయి; కూటమి పాలనలో అవే వ్యవస్థలు నిలబడుతూ ముందుకు సాగుతున్నాయి. ఈ తేడానే సాక్షి కథనాలకు, వాస్తవాలకు మధ్య ఉన్న అసలైన అంతరం.

**- శాంతి జలసూత్రం,**
**అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్**

## రాష్ట్రాభివృద్ధికి మంత్రి లోకేష్ నిరంతర కృషి

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



కోటబొమ్మాళి (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం తెలుగుదేశం శ్రేణులతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. అంతకు ముందు మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్లో జరిగిన కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి అచ్చెన్నాయుడు మట్లాడుతూ మంత్రి లోకేష్ రాష్ట్రంలో ఐటీ, ఇతర పరిశ్రమల స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సమగ్ర ప్రణాళికలతో ముందు వెళుతున్నారు. యువ నాయకత్వానికి ప్రతీకగా మంత్రి నారా లోకేష్ నిలిచారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం మంత్రి లోకేష్ నిర్విరామ కృషి హర్షణీయమని కొనియాడారు.

## రాష్ట్రంపై లోకేష్ చెరగని ముద్ర

**- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

అమరావతి (చైతన్యరథం):యువ నాయకుడు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, విద్యా, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా ఆయనకు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాల్యం నుంచే విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన దూరదృష్టిగల నాయకుడిగా నారా లోకేష్ తనదైన ముద్ర వేసుకున్నారని మంత్రి ఆనం ప్రశంసించారు.విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కాలంలో క్వాంటం వ్యాలీ, 100 శాతం అక్షరాస్యత లక్ష్యం, రియల్ టైం గవర్నెన్స్ ద్వారా వ్యవస్థల పర్యవేక్షణ, డ్రగ్స్ పై ఉక్కుపాదం, వంటి అనేక విప్లవాత్మక నిర్ణయాలతో రాష్ట్ర విద్యా రంగాన్ని కొత్త దిశగా నడిపించారని మంత్రి ఆనం కొనియాడారు. 'ముస్తాబు' కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, 'తల్లికి వందనం' కార్యక్రమం ద్వారా అనేక కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపారని, 'మెగా పీటీఎం' వంటి కార్యక్రమాలతో రాష్ట్ర స్థాయిలో రికార్డులు సృష్టించిన నాయకుడిగా నారా లోకేష్ నిలిచారని మంత్రి ఆనం పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గం లో ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలకు ప్రత్యక్ష పరిష్కార మార్గం చూపుతూ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడిగా నారా లోకేష్ ఎదిగారని కొనియాడారు. యువతకు ఆదర్శంగా నిలుస్తూ, రాష్ట్ర అభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తున్న నారా లోకేష్ ఆయురారోగ్యాలతో, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి ఆనం ఆకాంక్షించారు.

# లోకేష్ నాయకత్వం, తెగువ నేటి యువతకు స్ఫూర్తి

- యువగళం పాదయాత్రతో వైసీపీ అరాచక పాలనకు అంతం
- రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఆయన కృషి అనిర్వచనీయం
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- ప్రకాశం జిల్లా కొండపిలో కోలాహలంగా మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు



కొండపి (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ నాయకత్వం, తెగువ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా కొండపిలో మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు టీడీపీ కార్యకర్తలు కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి డిఎస్ బీవీ స్వామి, రాష్ట్ర మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. అనంతరం మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.... లోకేష్ ఓవైపు ఐటి శాఖ మంత్రిగా రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. మరో వైపు విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేస్తున్నారు. పదవి అంటే అధికారం కాదు అదొక బాధ్యత అని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారు. మరో వైపు టిడిపి కార్యకర్తల సంక్షేమ సారధిగా కార్యకర్తల కష్టాల్లో లోకేష్ అండగా నిలుస్తున్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా కార్యకర్తలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఘనత లోకేష్దే. యువగళం పాదయాత్రతో వైసిపికి అరాచక పాలన అంతమొందించి కూటమి ప్రభుత్వ స్థాపనకు లోకేష్ కృషి చేశారు. లోకేష్ నాయకత్వం, తెగువ నేటి యువతకు స్ఫూర్తిదాయకం. లోకేష్ ప్రజల ఆశీర్వాదంతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకుంటూ రాష్ట్రానికి, ప్రజలకు మరింత సేవ చేయాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకాంక్షించారు.

# శ్రీకాకుళం శోభయమానం!

**- వైభవంగా రథసప్తమి శోభాయాత్ర**

**- ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు దంపతులు**



శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీకాకుళం పట్టణం భక్తిపారవశ్యంలో మునిగితేలింది. సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం నిర్వహించిన శోభాయాత్ర కనులపండువగా సాగింది. సుమారు 55 రకాలకు పైగా జానపద, సాంప్రదాయ కళారూపాలు, వివిధ క్షేత్రాల దైవ శకటాలతో నగరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కె.ఆర్.స్టేడియం వద్ద రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తన ధర్మపత్నితో కలిసి కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్ వెంట రాగా సాంప్రదాయ డప్పులు కొట్టి శోభాయాత్రను వైభవంగా ప్రారంభించారు. శంఖారావాలు, మంగళవాయిద్యాల మధ్య సాగిన యాత్రలో సూర్యరథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సింహాచలం, అన్నవరం, కనకదుర్గమ్మ వంటి ప్రముఖ క్షేత్రాల నమూనా శకటాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. మహిళల కర్రసాము, అఘోరాల వేషధారణలు, కేరళ డ్రమ్స్, ధింసా నృత్యాలు యాత్రకు వన్నె తెచ్చాయి. డే అండ్ నైట్ జంక్షన్ నుంచి ఏడు రోడ్ల కూడలి, సూర్యమహల్, మిల్ జంక్షన్ మీదుగా అరసవల్లి ఆలయం వరకు సాగిన ఈ ప్రదర్శనను తిలకించేందుకు భక్తజనం పోటెత్తారు.

# మంత్రి అనగానిపై పేర్ని నాని నిరాధార ఆరోపణలు

**- జగన్ ప్రచార పిచ్చితో సర్వేరాళ్లపై బొమ్మలు.. రూ.700 కోట్లు స్వాహా**

**- ప్రజా సమస్యలను అసెంబ్లీ మైక్ లో వినిపించాలి.. సాక్షి మైక్ ముందు కాదు**

**- మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు ధ్వజం**




అమరావతి (చైతన్యరథం): మంత్రి అనగాని సత్యప్రసాద్ పై ఏ ఆధారాలతో వైసీపీ నేత పేర్ని నాని మాట్లాడుతున్నాడని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు ప్రశ్నించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం మీడియాతో అశోక్‌బాబు మాట్లాడుతూ.. వ్యక్తి గత విషయాలు గురించి మాట్లాడే హక్కు పేర్ని నానికి లేదని ధ్వజమెత్తారు. అనగాని సత్య ప్రసాద్ రూ.25 కోట్లకు అమ్ముడుపోయాడని అంటున్న పేర్ని నాని.. అప్పట్లో ఎందుకు బేరం కుదుర్చుకోలేదో చెప్పాలన్నారు. వైసీపీ నీచ సంస్కృతికి తెర లేపుతుందని మండిపడ్డారు. పేర్ని మాటల్లో వైసీపీ నీచ బేరాలు బయటపడ్డాయని పేర్కొన్నారు. మచిలీపట్నం బియ్యం స్కామ్ గురించి రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసన్నారు. ఎన్నికలు జరిగిన రెండేళ్ల తరువాత ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నాడని ప్రశ్నించారు. 2019లో జగన్ మోసాన్ని ప్రజలు గమనించ లేకపోవడం వలనే గెలిచారని.. గెలిచిన తరువాత అన్ని వర్గాలను జగన్ మోసం చేశాడని మండిపడ్డారు. ప్రజలు 151 సీట్లు ఇస్తే.. విర్రవీగి ఇష్ట మెచ్చినట్లు పరిపాలించరని.. దేవుడు తీర్పు ప్రకారం 2024 ఎన్నికల్లో 11 సీట్లకు పడిపోయారని ఎద్దేవా చేశారు. నాటి అసెంబ్లీలో జగన్ చేసిన అసభ్య పదజాలం గురించి ఈ సందర్భంగా అశోక్‌బాబు గుర్తు చేశారు.

### సర్వే రాళ్లపై జగన్ బొమ్మలతో రూ.700 కోట్లు స్వాహా

కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రకారం అప్పట్లో జగన్ భూ సర్వే చేసినట్లు తెలిపారు. దానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కూడా ఇచ్చిందని పేర్కొన్నారు. అలానే థర్మల్ విద్యుత్ తగ్గించి.. ప్రకృతి అనుకూల విద్యుత్ పెంచితే కేంద్ర ప్రభుత్వం అదనంగా కొన్ని గ్రాంట్స్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. జగన్ సర్వేను తప్పు పట్టడం లేదని.. అందులో డేటా మాత్రం తప్పుగా ఉందన్నారు. పుస్తకాలు, సర్వే రాళ్లు అన్ని తప్పున్నారు. సర్వే రాళ్లపై జగన్ బొమ్మలు ఎందుకు అని ప్రశ్నించారు. ప్రజల ఆస్తులపై సరిహద్దు రాళ్లు పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది కాని.. బొమ్మలు పెట్టడం సరికాదని మండిపడ్డారు. సర్వే రాళ్ల పేరుతో సుమారు రూ.700 కోట్లు దోచుకున్నారని విమర్శించారు. కేవలం 6000 గ్రామాల్లో సర్వే చేసి.. రాష్ట్రానికి సరిపడ సరిహద్దు రాళ్లు తీసుకొచ్చారని మండిపడ్డారు. కాంట్రాక్టర్లు, వైసీపీ నాయకులు ఒక్కటై కోట్ల రూపాయాలు దండుకున్నారని ధ్వజమెత్తారు. జగన్ భూ సర్వే అంత నిక్కచ్చిగా చేయలేదు కాబట్టే.. ప్రస్తుతం జరుగుతున్న గ్రీవెన్స్ లో 13 లక్షల ఫిర్యాదుల్లో సుమారు 12లక్షల ఫిర్యాదులు భూ సమస్యలపైనే వస్తున్నాయన్నారు. మెజారిటీ ఫిర్యాదుల్లో భూ సమస్యలే కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. 10 ఎకరాల్లో 50సెంట్ల భూమి తేడా వస్తే.. ప్రజలు ఒప్పుకుంటారా అని ప్రశ్నించారు. భూమి మీద రైతుకు అపారమైన మమకారం ఉంటుందని.. ప్రజల మనోభావాలతో జగన్ ఆటలు ఆడారని విమర్శించారు. క్యూ ఆర్ కోడ్ ఎప్పటి నుంచో ఉందని.. టెక్నాలజీ గురించి జగన్ మాట్లాడితే నేర్చుకునే పరిస్థితిలో ఎవరూ లేరన్నారు. జగన్ కొత్తగా ఇచ్చింది ఏం లేదన్నారు. స్కూల్ బ్యాగ్స్ నుంచి పుస్తకాలు వరకు ఎక్కడ చూసినా జగన్ బొమ్మలే కనిపించేవాని పేర్కొన్నారు. పిల్లలు బూట్లు తప్ప అన్నింట్లో జగన్ బొమ్మలే ముంద్రించారని మండిపడ్డారు.

### సాక్షి మైక్ లో కాదు.. అసెంబ్లీ మైక్ లో మాట్లాడాలి

జగన్ ఐదేళ్లలో అన్ని సంస్కరణలు తీసుకొస్తే 11 సీట్లు ఎందుకు వస్తాయన్నారు. కనీసం ప్రతిపక్ష హోదా రాలేదన్నారు. 151 సీట్లు ఇచ్చిన జగన్ నిలుపుకోలేక పోయారని విమర్శించారు. సాక్షి పేపర్ లేకుంటే పేర్ని నానీ ఇంట్లో పడుకునే వాడని ఎద్దేవా చేశారు. పేర్ని నానీ మాట్లాడేటప్పుడు ఆధారాలతో మాట్లాడాలని, నోటికి ఏది వస్తే అది మాట్లాడితే ఊరుకునే పరిస్థితి లేదన్నారు. అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలన్నారు. చీఫ్ సెక్రెటరీ సాయి ప్రసాద్ గురించి మాట్లాడే హక్కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. జగన్ ఐదేళ్లు వాళ్లకు నచ్చిన అధికారులనే కదా నియమించుకున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయాలను ప్రశ్నించాలంటే అసెంబ్లీకి రావాలని కోరారు. పోలీసు అధికారులను వీఆర్‌లో ఉంచి, ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం, అనంత శర్మలను వేరే డిపార్ట్‌మెంట్ లో మార్చి కక్ష రాజకీయాలు చేశారని మండిపడ్డారు. జగన్ తీరుపై అధికారులే విస్తుపోయారని.. వాళ్లే భయపడుతున్నారని ఆరోపించారు. జగన్ తిరిగి అధికారంలోకి రావడం ఓ కల అని జోస్యం చేశారు. వైసీపీ నాయకులు తప్పులన్నీ చేసి ఇంట్లో కూర్చొన్నారని తెలిపారు. వైసీపీ నాయకులు సాక్షిలో మైక్ లో కాదు.. అసెంబ్లీ మైక్ లో మాట్లాడాలన్నారు. ప్రజలు హర్షించే విధంగా సాక్షి పత్రిక కథనాలు రాయాలన్నారు. డిజిటల్ డెటా ప్రకారం పాసు పుస్తకాలు ఇస్తున్నామని.. సమస్యలు ఉన్న వాటిని వేగంగా పరిష్కారం చూపి త్వరలోనే పాసు పుస్తకాలు అందిస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో భూ సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు.. అధికారులు, కలెక్టర్లతో నిత్యం మాట్లాడి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

# నీ పార్టీకి ప్రజలెప్పుడో పాడె కట్టేశారు

- నువ్వు శవయాత్ర చేసినా పట్టించుకోరు
- పాదయాత్ర కంటే ముందు అసెంబ్లీకి రా...
- అరెస్ట్ భయంతోనే డైవర్షన్ రాజకీయాలు
- మంత్రి లోకేష్‌ను చూస్తే నీ వెన్నులో వణుకు
- జగన్‌పై మంత్రి సవిత ఫైర్
- యువనేత లోకేష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి
- రాష్ట్రాభివృద్ధిలో మంత్రి లోకేష్ అలుపెరగని కృషిచేస్తున్నారని కితాబు
- కష్టపడడంలో తండ్రిని మించిపోయిన తనయుడని ప్రశంసలు



అమరావతి (చైతన్యరథం): వైసీపీకి ప్రజలు ఎప్పుడో పాడె కట్టేశారని, జగన్ శవ యాత్ర చేసినా ప్రజలు పట్టించుకోరని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత ఎద్దేవా చేశారు. అరెస్ట్ భయంతో డైవర్షన్ రాజకీయాలకు కొత్త డ్రామా మొదలు పెట్టారని, పాదయాత్ర సంగతి తరవాత ముందు అసెంబ్లీకి వచ్చి పులివెందుల సమస్యలపై మాట్లాడాలని జగన్‌కు మంత్రి హితవు పలికారు. తాడేపల్లిలోని పాతూరు జంక్షన్‌లో శుక్రవారం మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకల్లో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక టీడీపీ నాయకులతో కలిసి భారీ కేక్ కట్ చేసి ప్రసంగించారు. రాష్ట్రాభివృద్ధికి రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పాత్ర అలుపెరగని కృషి చేస్తున్నారని, తండ్రికి తగ్గ తనయుడిగా పెట్టుబడుల సేకరణలో ఏపీని అగ్రగామిగా నిలబెట్టారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రాభివృద్ధికి మంత్రి లోకేష్ అవిరళ కృషి చేస్తున్నారన్నారు. దావోస్ సహా వివిధ దేశాల్లో పర్యటిస్తూ ఏపీకి పెట్టుబడులు తీసుకురావడంలో ఆయన కీలకంగా వ్యవహరిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 19 నెలల కాలంలో రూ.25 లక్షల కోట్లకుపైగా నిధులు ఏపీకి రాబట్టారన్నారు. విద్య, ఐటీ శాఖల మంత్రిగా లోకేష్ సేవలు అభినందనీయమన్నారు. పతనమైన విద్యా వ్యవస్థను గాడిలో పెడుతూ, ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పథకం, తల్లికి వందనం పథకం అమలు చేసి అందరికీ విద్యను అందజేయడంలో విజయవంతమయ్యారన్నారు. 150కి పైగా కేసులు వేసినా, వాటన్నింటినీ అధిగమించి, మెగా డీఎస్సీ నిర్వహించి, 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేశారన్నారు. ఈ ఏడాది మరో డీఎస్సీ నిర్వహణకు సిద్ధమవుతున్నారన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యామిత్ర కిట్లు అందజేశారన్నారు. జగన్ రెడ్డి ఇంటర్ విద్యార్థులను ఆకలి దప్పులతో మాడిస్తే, వారి కడుపు నింపేలా మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేసిన ఘనత మంత్రి లోకేష్ దేనన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ మెగా పేరెంట్స్ మీటింగ్ లు నిర్వహించి, విద్యా వ్యవస్థలో విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములను చేశారన్నారు. రాజ్యాంగ వ్యవస్థల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో, మాక్ అసెంబ్లీ నిర్వహించారన్నారు.

**జగన్ శవ యాత్ర చేసినా జనాలు రారు**

ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ వ్యవస్థలను అతలాకుతలం చేశారని మంత్రి సవిత మండిపడ్డారు. ఆయన అసమర్థ పాలన వల్ల రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. ఈడీ విచారణలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఎక్కడ నిజాలు బయటపెడతారేమోనని, అరెస్టు భయంతో జగన్ డైవర్షన్ రాజకీయాలకు తెరతీశారన్నారు. పాదయాత్ర చేస్తానంటూ ప్రజలను డైవర్ట్ చేసే డ్రామాకు తెరతీశారన్నారు. వైసీపీకి ప్రజలు ఎప్పుడో పాడి కట్టేశారన్నారు. ఆయన ఏ యాత్ర చేసినా ఎవరూ పట్టించుకోరన్నారు. అనంతరం మహిళలకు మంత్రి సవిత చీరలు పంపిణీ చేశారు. మంత్రి లోకేష్ జన్మదిన సందర్భంగా టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు.

**కష్టపడడంలో తండ్రిని మించిపోయిన లోకేష్**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రాభివృద్ధికి మంత్రి లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమని మంత్రి సవిత కొనియాడారు. తాడేపల్లిలోని నారా లోకేశ్ క్రీడా మైదానంలో టీడీపీ నాయకులు కోగంటి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన మంత్రి లోకేష్ జన్మదిన వేడుకల్లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. దేశంలో ఏపీని నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో తన తండ్రి, సీఎం చంద్రబాబునాయుడు కంటే మంత్రి లోకేష్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు, మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. జగన్ అసమర్థతతో నాశమైన విద్య వ్యవస్థను గాడిలో పెడుతున్నారన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పనితీరును కొనియడుతూ రూపొందించిన పాటను మంత్రి సవిత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేషన్ చైర్మన్లు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పేరేపి ఈశ్వరరావు, గుమ్మడి గోపాలకృష్ణ సహా టీడీపీ నాయకులు కొమ్మారెడ్డి కిరణ్, టీడీపీ ఎన్ఆర్ఐ సెల్ ప్రతినిధి కోమటి జయరాం, కుసుమ, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

**చిగురు ఆశ్రమంలో...**

ఉండవల్లిలోని కరకట్ట వద్ద ఉన్న చిగురు ఆశ్రమంలో అనాథ చిన్నారుల మధ్య మంత్రి లోకేష్ జన్మదిన వేడుకులను మంత్రి సవిత జరిపారు. 43 కేజీల భారీ కేక్‌ను చిన్నారులతో కలిసి మంత్రి సవిత కట్ చేశారు. పుస్తకాలు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో మంత్రి సవిత మమేకమయ్యారు. వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులతో పాటు టీడీపీ నాయకులు సురేష్, కొమ్మారెడ్డి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల పట్ల జగన్ మొసలి కన్నీరు

- అధికారంలో ఉన్న ఐదేళ్లు దమనకాండ
- నేడు కల్లబొల్లి మాటలతో కపట ప్రేమ
- దళిత పారిశ్రామికవేత్తలకు నాడు జగన్ ఇచ్చిందెంత.. నేడు చంద్రబాబు ఎంత ఇచ్చారు
- ఎవరి హయాంలో దళితులకు మేలు జరిగిందో చర్చిద్దాం రండి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య



అమరావతి (చైతన్యరథం): దళితుల పట్ల మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కపట ప్రేమ చూపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వర్ల రామయ్య మట్లాడుతూ దళిత పారిశ్రామికవేత్తల గురించి గురువారం నాటి ప్రెస్ మీట్‌లో జగన్‌రెడ్డి మాట్లాడిన మాటలన్నీ అబద్ధాలేనని కొట్టిపారేశారు. జగన్ తన హయాంలో దళితుల కోసం చాలా చేశానని చెప్పుకోవడం హాస్యాస్పదమని, రికార్డులు వేరేలా ఉన్నాయని వివరించారు. జగన్ పాలన 5 ఏళ్లలో దళిత పారిశ్రామికవేత్తలకు ఇచ్చింది కేవలం రూ.413.80 కోట్లు (అంటే సంవత్సరానికి సరాసరి రూ.80 కోట్లు మాత్రమే). కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన ఈ ఏడాదిన్నర కాలంలోనే రూ. 267.69 కోట్లు విడుదల చేశారు. (అంటే సంవత్సరానికి సరాసరి రూ.178 కోట్లు). ఏడాదికి రూ. 80 కోట్లు ఇచ్చిన మీరు గొప్పా.. లేదా రూ.178 కోట్లు ఇస్తున్న చంద్రబాబు గొప్పా అని వర్ల ప్రశ్నించారు.

**ఐదేళ్లలో అంతులేని అకృత్యాలు**

గత ప్రభుత్వ హయాంలో దళితులపై జరిగిన అకృత్యాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. కరోనా సమయంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను వేధించి, ప్రాణం పోయేలా చేశారు. ఇసుక లారీల అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ అనే యువకుడికి పోలీస్ స్టేషన్‌లో బోడిగుండు కొట్టించారు. కిరణ్, ఓం ప్రతాప్ అనే దళిత యువకులు... పోలీసుల దెబ్బలకు, అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోతే జగన్ ఎందుకు సమీక్ష చేయలేదు? జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో దళిత మహిళపై అఘాయిత్యం జరిగితే కనీసం పరామర్శించ లేదని విమర్శించారు. చంద్రబాబు దళితుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన 27 ఎస్సీ, ఎస్టీ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందని ధ్వజమెత్తారు. విదేశీ విద్య (రూ.15 లక్షల సాయం) పథకాన్ని ఆపేసి దళిత బిడ్డల భవిష్యత్తును దెబ్బతీశారన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్‌కు చెందిన రూ.29,000 కోట్ల నిధులను వేరే పథకాలకు మళ్లించి దళితులకు అన్యాయం చేశారని ఆరోపించారు. దళితులను కేవలం ఓటు బ్యాంకుగా చూడ కుండా,వారిని యజమానులుగా మార్చేందుకు చంద్రబాబు గతంలో ఇన్నోవా కార్లు ఇచ్చారని గుర్తు చేశారు. వైసీపీ నేత జూపూడి ప్రభాకర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ.. మీరు ఇప్పుడు జగన్ పక్కనే తిరుగుతున్నారు కదా.. ఒక్కసారి గతాన్ని గుర్తు చేసుకోండి.. గతంలో చంద్రబాబునాయుడు సీఎంగా ఉన్నప్పుడు దళితులకు ఇన్నోవా కార్లు ఇచ్చి వారిని ఓనర్లను చేశారు. అప్పుడు ఆ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్నది మీరు కాదా అని వర్ల ప్రశ్నించారు. ఆనాడు చంద్రబాబు దళిత రైతుల కోసం వేలాది ఎకరాల భూమిని కొని పంపిణీ చేసిన మాట వాస్తవం కాదా? మీకు దమ్ముంటే, జగన్ పక్కన నిలబడి 'చంద్రబాబు దళితులకు మేలు చేశారు' అని నిజం చెప్పగలరా? అంటూ సవాల్ విసిరారు. జగన్ కానీ, ఆయన తండ్రి వైఎస్సార్ కానీ దళితులను కేవలం 'ఓటు బ్యాంకు' లాగే చూశారు తప్ప, వారిని ఆర్థికంగా ఎదగనివ్వలేదు. కేవలం ఎన్నికలప్పుడు ప్రేమ చూపించి, ఆ తర్వాత వారిని పట్టించుకోలేదని వర్ల రామయ్య విమర్శించారు.

**చంద్రబాబు కృషితో దళితుల జీవితాల్లో వెలుగు**

రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న అంటరానితనం, వివక్ష వంటి సామాజిక సమస్యలను కూకటివేళ్లతో సహా పెకిలించి వేయాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. అందుకే ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 'జస్టిస్ పున్నయ్య కమిషన్' వేశారు. పున్నయ్య కమిషన్ ఊరూరా తిరిగి, దళితులు పడుతున్న ఇబ్బందులను అధ్యయనం చేసి ప్రభుత్వానికి 42 కీలకమైన సూచనలు ఇచ్చింది. చంద్రబాబు ఆ సూచనలను కేవలం కాగితాలకే పరిమితం చేయలేదు. తన క్యాబినెట్ మీటింగ్‌లో ఆ 42 సూచనలను ఏకగ్రీవంగా ఆమోదించి, దళితుల సంక్షేమం కోసం విప్లవాత్మక మార్పులు తెచ్చారు. ఈ రోజు మనం చూస్తున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఏర్పడిందన్నా, వారికి ప్రత్యేక రక్షణ దొరుకుతుందన్నా అది ఆనాటి చంద్రబాబు కృషి ఫలితమే. దళితుల జీవితాల్లో వెలుగులు నింపేలా చట్టాలను, పథకాలను రూపొందించిన ఘనత కేవలం తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది. కోవిడ్ మహమ్మారి సమయంలో పనులు లేక దళిత వర్గాలు ఆకలితో అలమటిస్తుంటే, కనీసం రెండు సంవత్సరాల పాటు కరెంట్ బిల్లులు మినహాయించాలని తాము కోరామని గుర్తు చేశారు. కానీ జగన్ ప్రభుత్వం దానికి ససేమిరా అంటూ నిరాకరించిందని, ఆనాడు కనికరం చూపని వ్యక్తి ఈరోజు దళితుల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. జగన్ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడ దళితుల వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఇప్పుడు అధికారం పోయి, కుర్చీ చేజారిపోయేసరికి ఆయనకు మళ్ళీ దళితులు గుర్తొస్తున్నారు. మీ ప్రేమ అంతా కేవలం అధికారం కోసమే తప్ప, దళితుల మీద కాదు. పారిశ్రామికవేత్తలను, దళిత సంఘాలను రెచ్చగొట్టి ప్రభుత్వం మీదకు ఉసిగొల్పాలని చూస్తున్నారు. దళితులను కేవలం మీ రాజకీయ అవసరాల కోసం అడ్డం పెట్టుకోవడం మీకు అలవాటే. ఆందోళనలు చేయండి, ఉద్యమాలు చేయండి అని మీరు చెబుతుంటే.. అది దళితుల మీద ప్రేమతో కాదు, కూటమి ప్రభుత్వంపై ఉన్న కక్షతోనే అని అందరికీ అర్థమవుతోంది. మీ ఐదేళ్ల పాలనలో దళితులకు మీరు చేసింది ఎంత? మా కూటమి ప్రభుత్వం ఈ కొద్ది కాలంలోనే చేసింది ఎంత? ఎక్కడికి రమ్మన్నా మేము సిద్ధం. మీరు ఇచ్చిన ఆ అరకొర నిధులు, మేము ఇస్తున్న భారీ ప్రోత్సాహకాలపై రికార్డులతో సహా చర్చిద్దామని వర్ల రామయ్య సవాల్ విసిరారు. జగన్ మోహన్ రెడ్డి కపట ప్రేమను, ఆయన వేసే మాయ వలలను దళిత వర్గాలు గుర్తించాలి. ఆయన మాటలు నమ్మి రాజకీయ క్రీడలో పావులుగా మారొద్దు. మన సంక్షేమం కోరే చంద్రబాబు ప్రభుత్వానికి అండగా ఉందామని వర్ల రామయ్య విజ్ఞప్తి చేశారు.

# తరతరాలకు స్ఫూర్తి నేతాజీ

- ఆయన పోరాట పటిమ, దేశభక్తి అందరికీ ఆదర్శం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



అమరావతి (చైతన్యరథం): భారత స్వాతంత్ర్య సంగ్రామంలో చిరస్మరణీయమైన పాత్ర పోషించిన గొప్ప విప్లవ వీరుడు, "ఆజాద్ హింద్ ఫౌజ్" వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి (పరాక్రమ్ దివస్) వేడుకలను మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఏపీ బయోడైవర్సిటీ బోర్డ్ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్, ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, శ్రీశైలం ఆలయ కమిటీ మెంబర్ ఏవీ రమణ, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్ర బాబు, నేతలు పర్చూరి కృష్ణ, బొద్దులూరి వెంకటేశ్వరరావు, దేవతోటి నాగరాజు, పాతర్ల రమేష్, వల్లూరు కిరణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి నేతాజీ సేవలను స్మరించుకున్నారు.

అనంతరం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అన్న నేతాజీ పిలుపు దేశ యువతలో అగ్నిని నింపిందని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీశాలి అని కొనియాడారు. నేతాజీ చూపిన దేశభక్తి, పోరాట పటిమ నేటి తరం నాయకులకు, యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశం కోసం నేతాజీ పడిన తపనను స్ఫూర్తిగా తీసుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మళ్ళీ ప్రగతి పథంలో నడిపించడానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నేతాజీ వంటి మహనీయుల త్యాగాల వల్లనే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని గుర్తు చేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు అనుగుణంగా సమసమాజ స్థాపన కోసం, బలమైన దేశం కోసం మనమందరం ఏకమవ్వాలని ఆకాంక్షించారు.

మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన ఆయన జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపన ద్వారా ఆయన చూపిన పోరాట మార్గం స్వాతంత్ర్య సంగ్రామానికి నూతన ఉత్సాహాన్ని నింపిందన్నారు. నేతాజీ బోధించిన త్యాగం, ధైర్యం, క్రమశిక్షణ, స్వాభిమానం వంటి విలువలు నేటి తరానికి అత్యంత అవసరమన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలకన్నా దేశహితమే ముఖ్యమన్న భావనను ఆయన తన ప్రతి శ్వాసలో ప్రతిబింబింపజేశారని గుర్తు చేశారు. సుభాష్ చంద్రబోస్ కలలుగన్న బలమైన, స్వయం సమృద్ధ భారతదేశ నిర్మాణానికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన ఆశయాలను కార్యరూపంలోకి తీసుకువచ్చినప్పుడే నేతాజీకి మనం అందించే నిజమైన నివాళి అవుతుందని స్పష్టం చేశారు. ఈ పుణ్యదినాన మహానాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకుంటూ ఆయన చూపిన దేశభక్తి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

అనంతరం ఏపీ బయోడైవర్సిటీ బోర్డ్ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్యం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులను ఏకం చేసిన మహానేత నేతాజీ అని కొనియాడారు. ఆయన నినాదాలు భారతీయులలో నూతన ఉత్తేజాన్ని నింపాయని గుర్తుచేశారు. నేతాజీ సైన్యంలో చూపిన క్రమశిక్షణ, దేశం పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి రాజకీయ నాయకులకు, యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. నేతాజీ కలలుగన్న స్వరాజ్యం అంటే కేవలం బ్రిటిష్ వారి నుంచి విముక్తి మాత్రమే కాదు, పేదరికం, అన్యాయం లేని సమాజం అని.. అటువంటి వ్యవస్థ కోసం తెలుగుదేశం పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. దేశ సమగ్రతను కాపాడటంలో ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తి ఎల్లప్పుడూ ఉంటుందని పునరుద్ఘాటించారు.

## నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రాయచోటిలో మెగా రక్తదాన శిబిరం

- తొలుత రక్తదానం చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- పెద్దఎత్తున తరలివచ్చిన యువత, ప్రజలు



రాయచోటి (చైతన్యరథం): రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం, ఎస్ ఎన్ కాలనీలోని మండిపల్లి భవన్‌లో ఏర్పాటు చేసిన భారీ రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించి మొదటగా రక్తదానం చేశారు. ఈ రక్తదాన కార్యక్రమానికి జిల్లాలోని యువత పెద్దఎత్తున తరలివచ్చారు. రాయచోటి నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, టీడీపీ కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంత్రి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజలకు అన్ని వసతులతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## హంద్రీ నీవా జలాల తరలింపులో రికార్డు

- జగన్ పాలనలో ఐదేళ్ల పాటు ఎడారిలా రాయలసీమ
- చంద్రన్న రాకతో రాయలసీమలో జల సిరులు
- రికార్డ్ టైంలో హంద్రీనీవా నుంచి 40 టీఎంసీల నీటి తరలింపు
- ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



అమరావతి (చైతన్యరథం): రాయలసీమకు అడుగడుగునా అన్యాయం చేస్తూ, 102 సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేసి ఎడారిగా మార్చేందుకు జగన్ రెడ్డి యత్నిస్తే... రాయలసీమ సస్యశ్యామలం అయ్యేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలసిరులు పారిస్తున్నారని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాయలసీమ జిల్లాలకు ఎన్టీఆర్ వరప్రదాయని అయిన హంద్రీ నీవా సుజల స్రవంతి ద్వారా ఇప్పటికే 40 టీఎంసీల మైలురాయిని అధిగమించడం హర్షణీయం అన్నారు. మల్యాల నుంచి జీడిపల్లి దాకా ప్రధాన కాలువను గత ఏడాది ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విస్తరించడం వల్లనే ఇది సాధ్యమైంది. హంద్రీ నీవా ప్రధాన కాలువకు మల్యాల వద్ద గత ఏడాది జులై 17న స్వయంగా సీఎం చంద్రబాబు నీటిని విడుదల చేశారు. ఈనెల 22నాటికి కేవలం 190రోజుల్లో మొత్తం 40.109 టీఎంసీల నీటిని తెచ్చుకోగలిగాం. ఇది రాయలసీమ ప్రజలపై, రైతాంగంపై చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. ఐదేళ్ల వైసీపీ పాలనలో కాలువ విస్తరణ పేరుతో ఉన్న పనులను కూడా జగన్ రద్దు చేశాడు. రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో జగన్ రెడ్డి రాయలసీమకు రూ.2 వేల కోట్లు ఖర్చు పెట్టలేకపోయాడు. కనీసం ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు ఇచ్చేందుకు ఐదేళ్ల కాలంలో జగన్ రెడ్డికి చేతులు రాలేదు. రాయలసీమ బిడ్డ అని చెప్పుకుంటూనే రాయలసీమ గొంతు కోశాడు. జగన్ రెడ్డి రాయలసీమ అభివృద్ధిని అడ్డుకునే క్యాన్సర్ గడ్డ. రాయలసీమకు అడుగడుగునా అన్యాయం చేసి, సీమ భవిష్యత్తును నాశనం చేసిన జగన్ రెడ్డి బృందం ఇప్పుడు కూడా కొత్త రాజకీయ కుట్రలకు తెర లేపుతోంది. ఐదేళ్ల జగన్ పాలనలో అడుగు కూడా ముందుకు సాగని రాయలసీమ ప్రాజెక్టులపై... ఈ 18 నెలల పాలనలో చంద్రబాబు ప్రభుత్వం రూ.8 వేల కోట్లు ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం కొలువు తీరే నాటికి ప్రధాన కాలువ ద్వారా రెండువేల క్యూసెక్కులకు మించి నీటి సరఫరా రాలేదు. హంద్రీ నీవాను విస్తరించాలన్న పట్టుదలతో చంద్రబాబు సుమారు రూ.3,870 కోట్లు ఖర్చు పెట్టి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారు. రికార్డు సమయంలో ఈ ఏడాది అంచనాలను మించి నీటిని రాయలసీమ ప్రాంత రైతాంగానికి ఉపయోగపడే విధంగా నీరు తరలించాం. మార్చి 6 నాటికి 50 టీఎంసీల నీటిని తరలించాలన్న ప్రణాళికతో చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తోంది. ఇప్పటికైనా వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకొని చిత్తశుద్ధితో చంద్రబాబు ప్రభుత్వం రాయలసీమకు చేస్తున్న మంచిని గ్రహించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హితవు పలికారు.

## దుబాయ్‌లో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



దుబాయ్ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని, దుబాయ్‌లో నివసిస్తున్న తెలుగు ప్రజలు, ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, నారా లోకేష్ నాయకత్వాన్ని, యువతకు ఆయన అందిస్తున్న స్ఫూర్తిని కొనియాడారు. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో నూతన ఉత్సాహం నింపి, తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన లోకేష్ సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఈ వేడుకల్లో ఎన్ఆర్ఐ టీడీపీ – యూఏఈ కార్యవర్గానికి చెందిన అధ్యక్షులు విశ్వేశ్వరరావు మోతుకూరితో పాటు నిరంజన్ కంచర్ల, వాసు పొడిపి రెడ్డి, రాజా రవి, కిరణ్ కోడి, హరి కల్లూరి, ప్రసాద్ దారపనేని, ఖాదర్ బాషా షేక్, సింగయ్య రామినేని, సురేంద్ర బెజవాడ, మధుసూధన్ తల్లూరి, మోహన్ మురళి, తులసి ముక్కు, ప్రసాద్ కుడిపుడి, సాహుల్ సూర్యదేవర, సునీల్ బోయపాటి, తదితరులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# కోటి సభ్యత్వం యువనేత లోకేష్ ఘనతే

- రాష్ట్రానికి పెట్టుబడుల రాకలో ఆయనది కీలకపాత్ర
- మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టీకరణ
- ఎన్నారై టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా యువనేత పుట్టినరోజు వేడుకలు
- జూమ్ ద్వారా పాల్గొన్న మంత్రి నిమ్మల



అమరావతి (చైతన్యరథం): ఎన్నారై టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మంత్రి నిమ్మల రామానాయుడు జూమ్ ద్వారా వేడుకల్లో పాల్గొన్న మంత్రి లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కోటి మందికి పైగా సభ్యత్వం సాధించిందంటే అది జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ఘనతే అన్నారు. టీడీపీ సభ్యులందరికీ ప్రమాదబీమాను 5లక్షలకు పెంచిన ఘనత యువనేత నారా లోకేష్ కే దక్కుతుంది. యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టి కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపారు. 226 రోజుల్లో 3132 కి.మీ సాగిన యువగళం పాదయాత్ర జగన్మోహన్ రెడ్డి అరాచకపాలన అంతానికి నాంది పలికింది. యువగళం పాదయాత్రలో 70 బహిరంగ సభలు, 154 ముఖా ముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, 8 రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. 226 రోజుల సుదీర్ఘ పాదయాత్రలో కోటిన్నర మంది ప్రజలు యువనేత లోకేష్‌తో నేరుగా కనెక్ట్ అయ్యారు. జగన్ పాలన చూసి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడుదారులు రావాలంటేనే భయపడిపోతున్నారు. జగన్ ఇక రాడు అనే భరోసా కల్పిస్తేనా వస్తామంటూ, హామీ అడుగుతున్నారు. పెట్టుబడుదారులను, పారిశ్రామిక వేత్తలను ఒప్పించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంతగానో కష్టపడుతున్నారు. రాష్ట్రానికి 19నెలల కాలంలోనే రూ.25లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయంటే అందులో మంత్రి నారా లోకేష్ పాత్ర ఎంతో కీలకం. రాష్ట్రంలో 20 లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పని చేస్తున్నారు. నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచస్థాయి పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతోంది. విద్యావ్యవస్థలో నూతన సంస్కరణలు తీసుకొచ్చి, అంతర్జాతీయ స్థాయిలో మన విద్యార్థులె సత్తా చాటేలా పని చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలోనే 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ద్వారా గిన్నీస్ రికార్డ్ సాధించారు. మాక్ అసెంబ్లీ వంటి విన్నూత్న ఆలోచనలతో విద్యార్థుల్లో నాయత్వ లక్షణాలను పెంపొందిస్తున్నారని మంత్రి నిమ్మల కొనియాడారు.

### మూడేళ్లలో విద్యుత్ ఛార్జీలు..

# యూనిట్‌కు రూ.1.19 తగ్గిస్తాం



- పెట్టుబడులతో ఆతిథ్యం, పర్యాటక రంగాలకు ఊతం
- విద్యుత్ ఛార్జీల ట్రూ డౌన్ ఘనత కూటమిదే
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

గుంటూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా రాబోయే మూడేళ్లలో విద్యుత్ యూనిట్ ఛార్జీలో రూ.1.19 వరకు తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలూ చేపడుతున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యేలు గల్లా మాధవి, మోహ్మద్ నజీర్, గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తో కలిసి గుంటూరులో సిగ్నేచర్ కన్వెన్షన్ సెంటర్ ను మంత్రి గొట్టిపాటి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను గాడిలో పెడుతున్నామని వెల్లడించారు. నాణ్యమైన విద్యుత్ తక్కువ ధరకు అందిస్తే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తాయని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు వస్తే, ఆతిథ్య, పర్యాటక రంగాలకు ఊతం వస్తుందన్నారు. కన్వెన్షన్ సెంటర్లు, హోటళ్లతో పాటు అనేక రంగాలలో ఉద్యోగ అవకాశాలూ మెరుగు పడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ యువత భవితకు భరోసా ఉంటుందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు యూనిట్ విద్యుత్ ఛార్జీ రూ.5.19 ఉండేదని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. దీనిలో ఇప్పటికే 29 పైసలు తగ్గించినట్లు తెలిపారు. ఈ తగ్గింపు వలన ఇప్పటికే ఏటా రూ.2,320 కోట్లు ఆదా అవుతుందని చెప్పారు. మరో 90 పైసలు తగ్గింపుకు చర్య?లు చేపట్టామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. వచ్చే మూడేళ్లలో రూ.5.19 నుంచి రూ.4కు యూనిట్ ఛార్జీ తగ్గించే దిశగా చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. అదే విధంగా 13 పైసలు ట్రూ డౌన్ చేసినట్లు మంత్రి చెప్పారు. భారత దేశ చరిత్రలో విద్యుత్ ఛార్జీలను ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమిదే అన్నారు. సీఎంతో పాటు ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ కూడా దావోస్ పర్యటనల వంటి వివిధ కార్యక్రమాల ద్వారా., దేశ విదేశాల నుంచి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా కృషి చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. కార్యక్రమంలో పలువురు పారిశ్రామికవేత్తలు, వ్యాపారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఏపీ అభివృద్ధి చరిత్రలో సువర్ణాధ్యాయం మంత్రి లోకేష్

- మంత్ర కొల్లు రవీంద్ర ఉద్ఘాటన
- మంత్రి ఆధ్వర్యంలో ఘనంగా యువనేత పుట్టిన రోజు వేడుకలు
- భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు
- మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో మెగా బ్లడ్ డొనేషన్, మెడికల్ క్యాంపుల ఏర్పాటు



మచిలీపట్నం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి అనే పుస్తకంలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పేజీ 'నారా లోకేష్' అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శుక్రవారం కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మెగా రక్తదానం, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. పలు ప్రాంతాల్లో అన్నదాన శిబిరాలు నిర్వహించారు. రక్తదానం చేసిన వారిని మంత్రి కొల్లు రవీంద్ర అభినందించారు. పండ్ల రసం అందించి ధృవీకరణ పత్రాలు అందించారు. పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో సుమారు 2000 మంది పాల్గొన్నారు. 350 మంది రక్తదానం చేశారు. మెడికల్ క్యాంపులో పరీక్షలు అనంతరం 500 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కేంద్రాల్లో భోజనం వడ్డించారు.

ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో రక్తదానాలు, అన్నదానాలు, మెడికల్ క్యాంపులు, సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఏకైక కారణం నారా లోకేష్ రాష్ట్రం కోసం పడుతున్న కష్టమేనన్నారు. స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీలో చదువుకుని, ప్రపంచ బ్యాంకులో పని చేసి ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చారు. తాత, తండ్రి స్ఫూర్తితో ప్రజల కోసం పని చేయాలని వస్తే.. ఎన్నో రకాలుగా అవమానించారు. మాట్లాడితే హేళన చేశారు. బాడీ షేమింగ్ చేశారు. రాష్ట్రం కోసం, రాష్ట్ర భవిష్యత్ కోసం అన్నింటినీ తట్టుకుని తనను తాను నిరూపించుకున్నారు. పాదయాత్రతో ప్రజా నాయకుడిగా ఎదిగారు. పాదయాత్రలో ఎన్నో అడ్డంకులు సృష్టించినా అన్నింటినీ పంటి బిగువున భరించి పట్టువదలని విక్రమార్కునిలా ప్రతి ఒక్కరినీ కలిశారు.

అధికారంలోకి వచ్చిన తర్వాత క్షణం కూడా తీరిక లేకుండా గడుపుతున్నారు. ఒక్క జూమ్ మీటింగుతో రూ.లక్ష కోట్ల పెట్టుబడితో అర్సెలార్ మిట్టల్ పరిశ్రమను ఏపీకి తీసుకొచ్చారు. అనేక రాష్ట్రాలు పోటీ పడినా ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ డేటా సెంటర్‌ను ఏపీకి రప్పించారు. ఇప్పుడు కూడా దావోస్‌లో మైనస్ 6 డిగ్రీల చలిలో రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం కోసం శ్రమిస్తున్నారు. రాష్ట్రం కోసం నారా లోకేష్ పడుతున్న కష్టాన్ని ప్రజలు గుర్తించి ఈ స్థాయిలో పుట్టిన రోజు వేడుకలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆశీర్వాదాలు అందిస్తున్నారని మంత్రి రవీంద్ర అన్నారు.

**జగన్ పొర్లు దండాలు చేసినా జనం నమ్మరు**

నెల రోజుల క్రితం వైసీపీ అధ్యక్షుడు జగన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకల పేరుతో వైసీపీ నేతలు రప్పా రప్పా అంటూ మూగజీవాలను నరికి రాక్షసుల్లా రక్తాభిషేకాలు చేసుకున్నారు. నిండు గర్భిణిని కడుపులో తన్నారు. ఇళ్లపై దాడులకు తెగబడ్డారు. కానీ నేడు ప్రజలకు సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. సేవ చేసే వారికి.. రాక్షసానందం పొందేవారికి తేడా ఇక్కడే స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఐదేళ్లు అరాచకాలు చేసి, అకృత్యాలకు పాల్పడిన వైసీపీ నేతలు ఇప్పుడు నాయకత్వాన్ని నిలబెట్టుకోవడానికి ఆపసోపాలు పడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర చురకలంటించారు. వైసీపీ భవిష్యత్తుపై ఆ పార్టీ నాయకత్వానికే నమ్మకం లేదు. వారి అరాచకాలను ప్రజలు గుర్తించి అథ:పాతాళానికి తొక్కేశారు. వైసీపీ భవిష్యత్ అంధకారంగా మారిపోయింది. అందుకే పాదయాత్ర పేరుతో చిరు దీపం వెలిగించేందుకు జగన్ రెడ్డి అవస్థలు పడుతున్నాడు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకోవడానికి లేనిపోని అభాండాలు వేస్తున్నాడు. చివరికి సిగ్గులేకుండా క్రెడిట్ చోరీకి నానా గడ్డీ కరుస్తున్నారు. ఒకప్పుడు ట్రాక్టర్లతో దున్నేయాలి, ఎర్రబస్సు రాని భోగాపురానికి ఎయిర్ బస్ అవసరమా అన్న జగన్ రెడ్డి.. ఇప్పుడు భోగాపురం క్రెడిట్ తనదే అంటూ సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు. అమరావతి, పోలవరం సహా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని తన ఖాతాలో వేసుకునేందుకు తాపత్రయపడుతున్నాడు. పాదయాత్ర కాదు పొర్లు దండాలు పెట్టినా జగన్ రెడ్డిని నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. భూముల రీ సర్వే పేరుతో రైతుల కబ్జా చేసేందుకు ప్రయత్నించాడు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా భూముల దోపిడీకి కుట్ర చేశాడు. తాతల నుండి వచ్చిన ఆస్తి పత్రాలపై కూడా సిగ్గులేకుండా తన బొమ్మలేసుకున్నాడు. సర్వే రాళ్లపై తన బొమ్మలు పేరుతో రూ.750 కోట్లు దోపిడీ చేశాడు. రీ సర్వే పేరుతో దోచుకున్నారు. పిల్లలు తినే తిండిపై, స్కూల్ బెల్టులు, పుస్తకాలపై చివరికి కోడిగుడ్లపై కూడా తన బొమ్మలేసుకున్నాడు. నేడు ఏ ప్రభుత్వ పథకమైనా.. ప్రభుత్వ రాజముద్రతో అందిస్తున్నాం. అది కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలు అనే కనీస జ్ఞానం లేకపోతే ఎలా? అసెంబ్లీకి రాకుండా దొంగ సంతకాలు పెట్టి జీతాలు తీసుకోవడానికి వైసీపీ నేతలు సిగ్గుపడాలి. ఓట్లేసి గెలిపించిన ప్రజల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలలనే కనీస ఇంగితం లేని వ్యక్తి జగన్ రెడ్డి. ఇప్పటికైనా జగన్ రెడ్డి మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలి. లేకుంటే ఇప్పుడున్న 11 సీట్లు కూడా గల్లంతవ్వడం తథ్యమని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్, జనసేన ఇంఛార్జి బండి రామకృష్ణ, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ, మచిలీపట్నం మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబాప్రసాద్, గొర్రెపాటి గోపీచంద్, టౌన్ అధ్యక్షుడు లోగిశెట్టి స్వామి, మండల అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వర రావు, మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, లంకె నారాయణ ప్రసాద్, కొక్కిలిగడ్డ నాగ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మోసం, దగాను జాతి క్షమించదు

- పూర్తికాని వెలిగొండను జాతికి అంకితం అంటూ ద్రోహం
- నేడో,రేపో శంకుస్థాపన చేయబోతున్న పనులకు.. నాడే పూర్తయిందని ప్రారంభోత్సవాలా
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం

డోర్నాల (చైతన్యరథం): వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి జగన్ చేసిన మోసం, దగాని రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. వెలిగొండ ఫీడర్ కెనాల్‌కు నేడో,రేపో చంద్రబాబు భూమి పూజ చేయబోతుంటే, గతంలోనే పూర్తయినట్లుగా జగన్ జాతికి అంకితం చేయటం ఎంత విడ్డూరమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మార్కాపురం జిల్లా డోర్నాల మండలంలో వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచుకుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనుల ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. వారం రోజుల్లో సీఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష జరుపుతారని చెప్పారు. 456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు చంద్రబాబు భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ ఏడాది సీజన్ మొదలయ్యేలోగా



నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయన్నారు. 5ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్-2లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్, మాత్రమే చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో 18నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు, 3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేసామన్నారు. గత ప్రభుత్వం 5ఏళ్ళలో బెంచింగ్ 745 మీటర్లు చేస్తే, కూటమి ప్రభుత్వంలో 18నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి చేసినట్లు చెప్పారు. డిసెంబర్ లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు, మొత్తంగా 816 మీటర్ల లైనింగ్ పనులు చేశామని ప్రగతిని వివరించారు. వైసిపి ప్రభుత్వం 5ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, మేం 50 రోజుల్లోనే చేసి చూపించాం. ఈ వ్యత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.

ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులు మొదలుపెడతామన్నారు. ఫీడర్ కెనాల్ లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోక పోవడం వారి నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం 456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టి, జూన్ నాటికి పూర్తిచేయబోతున్నట్లు మంత్రి చెప్పారు. నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. చుక్కనీరు ఇవ్వకుండా, జాతికి అంకితం అంటూ, ప్రకాశం జిల్లా రైతులను మోసం చేసి, జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పిదం చేశాడని రామానాయుడు విమర్శించారు.

మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, యర్రగొండుపాలెం టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఒంగోలు, మార్కాపురం జాయింట్ కలెక్టర్లు, ప్రాజెక్ట్ ఎస్ఈ అబుతలేం, ఈఈ లు, ఏజెన్సీల ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సేవ, మానవత్వానికి ప్రతీక యువనేత లోకేష్

- కొనియాడిని మంత్రి వాసంశెట్టి సుభాష్
- రామచంద్రపురంలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు, పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు

రామచంద్రపురం (చైతన్యరథం): రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలిత శివాలయంలో నారా లోకేష్ నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో నిరుపేదలకు దుప్పట్లు, బట్టలు పంపిణీ చేశారు. స్థానిక ముచ్చుమిల్లి న్యూ లైఫ్ సెంటర్ ( విభిన్న ప్రతిభావంతుల అనాధ పాఠశాల )లో ఉంటున్న దివ్యాంగులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రామచంద్రపురం రిలయన్స్ ట్రెండ్స్‌లో 70 మంది విభిన్న ప్రతిభావంతులకు మంత్రి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు కొనుగోలు చేసి పిల్లలకు అందించారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు బ్రాండెడ్ నూతన వస్త్రాలు స్వయంగా మంత్రి సుభాష్ చేతుల మీదుగా కొనివ్వడంతో వారి ఆనందానికి అవధులు లేవు.

ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ సేవా భావం, మానవత్వానికి ప్రతీక యువనేత లోకేష్ అన్నారు. ఆయన జన్మదినాన్ని పేద పిల్లల జీవితాల్లో ఆనందం నింపే రోజు చేయడమే నిజమైన శుభాకాంక్షలు. పిల్లల ముఖాల్లో చిరునవ్వు చూడటమే మా సేవలకు అతిపెద్ద ప్రతిఫలం' అని భావోద్వేగంగా పేర్కొన్నారు. లోకేష్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు, విద్యాభివృద్ధిలో తీసుకొస్తున్న సంస్కరణలు, సమాజానికి చేస్తున్న సేవలు, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా లక్షల కోట్ల పెట్టుబడులు




తీసుకురావడంలో ప్రధాన భూమిక పూజించారని ప్రశంసించారు. మంత్రి లోకేష్‌ు ఆ విద్యార్థులు నిండు మనసుతో మా లోకేష్ అన్నకు హ్యాపీ బర్త్ డే అంటూ పాట రూపంలో శుభాకాంక్షలు తెలియజేశారు.

### సేవా కార్యక్రమాలు

రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామచంద్రపురంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక శివాలయంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, మంత్రి సుభాష్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ సమక్షంలో మంత్రి సుభాష్ చేతుల మీదుగా రోగులకు 200 దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ముచుమిల్లిలోని న్యూ లైఫ్ దివ్యాంగుల ఆశ్రమానికి వెళ్లి స్వీట్లు పంచి, అన్నదానం చేశారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్ 200 ప్లేట్లు విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


### ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురంలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ నిర్వహించి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రికి వివరించగా, ఆయన ఓర్పుతో విని, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని మంత్రి స్పష్టం చేస్తూ, కార్మికులు, పేదలు, సామాన్యుల సమస్యలు ఎక్కడా పెండింగ్‌లో ఉండకూడదని అన్నారు. అర్జీలపై నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు.

### స్వాతంత్ర్య సంగ్రామంలో నేతాజీ సేవలు చిరస్మరణీయం

: స్వాతంత్ర సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపించిన ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంత్రి సుభాష్ రామచంద్రపురం శివాలయం వీధిలోని నేతాజీ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యానికి తన జీవితాన్నే అంకితం చేసిన మహానాయకుడని కీర్తించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ చూపిన నాయకత్వం, ఆజాద్ హింద్ సేన స్థాపన, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాటం భారత చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడిందని మంత్రి తెలిపారు.

## మంత్రి లోకేష్‌కు నందమూరి రామకృష్ణ పుట్టినరోజు శుభాకాంక్షలు



అమరావతి (చైతన్యరథం): విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా దివంగత ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. మన తెలుగుదేశం పార్టీ సైనికులను ఉత్సవాహపరుస్తూ ముందుకెళ్తున్న మనవీర యువ సైనికుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి శాసన సభ్యులు, విద్య,ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.

మనందరి ఆశీస్సులతో ఆయన ఆయురోగ్యాలతో, సుఖశాంతులతో, ఎల్లప్పుడూ విజేయుడై విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

# టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం

- చింతకాయల విజయ్ భరోసా
- నర్సీపట్నంలో అట్టహాసంగా లోకేష్ జన్మదిన వేడుకలు



నర్సీపట్నం (చైత్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఘనంగా జరిగాయి. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పేదలకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న నాయకుడు లోకేష్ అని కొనియాడారు. కార్యకర్తల సంక్షేమం కోసం మొట్టమొదటిసారిగా పార్టీ సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన ఘనత లోకేష్‌దేనని గుర్తు చేశారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని భరోసా ఇచ్చారు. వెన్నుపోటు పొడిచే రాజకీయం తమకు తెలియదని, ధైర్యంగా పోరాడతామని, వెన్నుపోటు పొడిచే వారిని విడిచి పెట్టమని హెచ్చరించారు. నర్సీపట్నం ప్రజలకు చింతకాయల విజయ్ ఒక భారీ ఆధ్యాత్మిక ప్రాజెక్టును ప్రకటించారు. నర్సీపట్నంలోని పెద్ద చెరువు మధ్యలో కేరళ తరహాలో 108 అడుగుల ఎత్తైన పార్వతీ పరమేశ్వరుల (శివుడి) విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 2028 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చేసి, నర్సీపట్నాన్ని ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని సంకల్పం చెప్పారు. ఇందుకోసం త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, సీనియర్ నేతలు, యువత మరియు వేలాదిగా కార్యకర్తలు పాల్గొని లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## నూజివీడులో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

**- మంత్రి పార్థసారథి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**



నూజివీడు (చైతన్యరథం): రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకుని నూజివీడులో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సేవాకార్యక్రమాలు నిర్వహించారు. నూజివీడు ఏరియా ఆసుపత్రిలో రోగులను పరామర్శించి, వారి యోగక్షేమాలు తెలుసుకుని వారికి పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా అప్పుడే పుట్టిన శిశువులకు హిమాలయ బేబి కిట్లు, ఉయ్యాలలు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. బాలింతలకు చీరలు అందజేశారు. మంత్రి కొలుసు పార్థసారథి గారి సొంత ఖర్చులతో 30మంది బాలింతలు, చిన్నపిల్లలకు సుమారు రూ.5వేలు విలువ చేసే కిట్లు అందించారు.

## యువనేత లోకేష్‌కు మంత్రి ఫరూక్ జన్మదిన శుభాకాంక్షలు



నంద్యాల (చైతన్యరథం): టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నంద్యాలలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు శక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు,పెన్నులు, పరీక్షల ప్యాడ్లు తదితరుల కిట్లను మంత్రి ఫరూక్ స్వయంగా అంద చేశారు.

## యువతకు ఆశాజ్యోతిగా లోకేష్

**- మంత్రి అనగాని సత్యప్రసాద్**



అమరావతి (చైతన్యరథం): యంగ్ అండ్ డైనమిక్ లీడర్ నారా లోకేష్ కు రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తాత వారసత్వాన్ని, తండ్రి విజనరీని పుణికిపుచ్చుకున్న నేత లోకేష్ అని కొనియాడారు. రాష్ట్రంలోని యువత స్వప్నాల సాధకుడు నారా లోకేష్ అన్నారు. తన శాఖలైన విద్య, ఐటి రంగాల్లో రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా తిరుగుతూ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులను తీసుకొస్తున్నారు . గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిస్పృహలోకి వెళ్లిన యువతకు ఆశాజ్యోతి గా నిలిచారని లోకేష్‌ను మంత్రి అనగాని ప్రశంసించారు.

# లోకేష్ విజన్..రాష్ట్రానికి ఎంతో అవసరం

**- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం తపిస్తూ.. అనునిత్యం శ్రమిస్తున్న అలుపెరగని యువ నేత నారా లోకేష్‌కు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధితోపాటు విద్యా, ఐటీ రంగాల్లో లోకేష్ చూపుతున్న అంకితభావం అభినందనీయమన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న లోకేష్ కు ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. కూటమి పార్టీలతో సమన్వయం, పార్టీ బలోపేతంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు. విద్యాశాఖ మంత్రిగా చేపడుతున్న విప్లవాత్మక సంస్కరణలు చిన్నారుల భవితకు బంగారు బాట వేస్తోంది. యువగళం పాదయాత్ర ద్వారా సామాన్య ప్రజానీకం సమస్యలను నేరుగా తెలుసుకున్న విధానం స్ఫూర్తిదాయకం. రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు పరితపిస్తున్న నాయకుడు లోకేష్. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణంలో లోకేష్ విజన్ రాష్ట్రానికి ఎంతో అవసరం. లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ కు ప్రపంచ స్థాయి పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతుంది. లోకేష్ ఆధ్వర్యంలో విశాఖ ఐటి హబ్ గా ఆవిర్భవించబోతుంది. సీఎం చంద్రబాబు అడుగుజాడల్లో లోకేష్ రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని మంత్రి జనార్దన్ రెడ్డి కొనియాడారు.



## మంత్రి లోకేష్ క్షేమాన్ని కాంక్షిస్తూ

# అలిపిరిలో ప్రత్యేక పూజలు

- శాప్ ఛైర్మన్ రవినాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు
- వెంకటేశ్వరుని పాదాల చెంత టెంకాయలు కొట్టి ప్రార్థించిన నేతలు



తిరుపతి (చైతన్యరథం): యువనేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుపతి నగరంలోని అలిపిరిలో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వరస్వామి పాదాల చెంత శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజాకార్యక్ర మాలు నిర్వహించారు. తొలుత స్వామివారి ఆశీస్సులు లోకేష్‌పై ఉండాలని కోరుతూ రవినాయుడు 216 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజాధికాలు నిర్వహించడంతోపాటు గోపూజలు చేశారు. లోకేష్‌కి సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ ప్రత్యేక అర్చనలు చేయించడంతోపాటు స్వామివారి పాదుకలు మోసి మొక్కులు చెల్లించారు.

ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్‌కి స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలు సిద్ధించాలని కోరుతూ స్వామివారి పాదాల చెంత పూజలు చేయించడం గత 18ఏళ్లుగా ఆనవాయితీగా వస్తుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, యువత భవిష్యత్తు, ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తూ పుట్టినరోజున సైతం కుటుంబానికి దూరంగా ఉండి రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొచ్చేందుకు దావోస్‌లో ఆయన చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే కృతనిశ్చయంతో పనిచేస్తున్న మంత్రి లోకేష్‌కి మనోధైర్యం, ఆయురారోగ్యాలు కలగాలని ప్రతీ ఏటా ఆయన పుట్టినరోజున టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనాడు మంత్రి లోకేష్ నిప్పుకణికలా మారారని, అలాగే భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి ప్రజలకు మరింత సుపరిపాలన అందించేలా స్వామివారి ఆశీస్సులు ఆయనపై ఉండాలని కోరుతున్నామన్నారు.

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, నియోజవర్గ ఇన్ఛార్జి సుగుణమ్మ. యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చేందుకు మంత్రి లోకేష్ చేస్తున్న కృషి అపారమైనదన్నారు. రాష్ట్రం కోసం అహర్నిశలు పరితపిస్తున్న ఆయనకు రాష్ట్రప్రజలందరూ ఒక కుటుంబంగా నిలబడి ఈనాడు అనేక ప్రాంతాల్లో ప్రత్యేకపూజలు, అన్నదానాలు, రక్తదానాలు చేయించడం సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్న మంత్రి లోకేష్‌కి రాష్ట్ర ప్రజలందరి తరుపున, తిరుపతి జిల్లా ప్రజలందరి తరుపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి మునికృష్ణ, శ్రీధర్ వర్మ, జేబీ శ్రీనివాస్, ఊకా విజయ్ కుమార్, మహేష్ యాదవ్, పులిగోరు మురళీకృష్ణారెడ్డి, రుద్రకోటి సదాశివ, వట్టికుంట శంకర్ నారాయణ,దంపూరి భాస్కర్, కోడూరు బాలసుబ్రమణ్యం, ప్రణీత్, బుల్లెట్ రమణ, పుష్పావతి, మన్యం శ్రీనివాసులు, కీర్తి, అన్నా అనిత, బిజీ కృష్ణ యాదవ్, గొల్ల కృష్ణ యాదవ్, కుమారమ్మ, తోటా వాసుదేవ్, కొట్టే హేమంత్ రాయల్, కరాటే చంద్ర,ఉట్ల సురేంద్ర నాయుడు, మునిశేఖర్ రాయల్, సింగంశెట్టి సుబ్బరాయుడు,రంజిత్ నాయుడు, శ్రీనివాస్ యాదవ్, రఘు, ధోని, రాష్ట్ర,జిల్లా,క్లస్టర్, బూత్, యువత నాయకులు పెద్ద స్థాయిలో పాల్గొన్నారు.

# రాజధాని రైతులకు ఈ-లాటరీ ద్వారా 115 ప్లాట్ల కేటాయింపు

అమరావతి (చైతన్యరథం): ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు ఈ-లాటరీ ద్వారా ప్లాట్ల కేటాయింపు జరిగింది. రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో పూర్తి పారదర్శకంగా నిబంధనల ప్రకారం అధికారులు లాటరీ ప్రక్రియ పూర్తి చేసారు. మొత్తం 16 సీఆర్డీఏ యూనిట్ల పరిధిలోని గ్రామాలకు సంబంధించి 145 ప్లాట్లు కేటాయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేసారు..అయితే వీటిలో 15 ప్లాట్లకు సంబంధించిన కొంతమంది రైతులు గురువారం సాయంత్రం తమకు ప్రస్తుతానికి ప్లాట్ల కేటాయింపు వాయిదా వేయాలని కోరారు. వీటితో పాటు శుక్రవారం ఉదయం లాటరీ ప్రక్రియ ప్రారంభానికి ముందు సీఆర్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంచిన లేఅవుట్ పరిశీలించిన తర్వాత మరో 15 ప్లాట్లకు చెందిన రైతులు కూడా వాయిదావేయాలని కోరారు.ఈ మొత్తం 30 ప్లాట్లను మినహాయించి మిగిలిన 115 ప్లాట్లను లాటరీ ద్వారా రైతులకు కేటాయించారు.

రైతులకు కేటాయించిన ప్లాట్లలో ఎక్కడా రోడ్డు శూల లేదని. అలాగే




సీఆర్డీఏకు భూమి ఇవ్వని రైతుల భూముల్లో ఎక్కడా ప్లాట్లు కేటాయించలేదని సీఆర్డీఏ అధికారులు స్పష్టం చేసారు. అయితే కొంతమంది దక్షిణపు ముఖం ఉన్న ప్లాట్లను తీసుకోవడానికి అంగీకరించడం లేదని చెప్పారు...కానీ దక్షిణపు ముఖం ప్లాట్లు రోడ్డు శూల ప్లాట్లుగా పరిగణించకూడదని,గతంలో కూడా ఇదే విధంగా ప్లాట్లు కేటాయించామని అధికారులు తెలిపారు...మరోవైపు ప్రస్తుత పరిస్థితిలో కొన్ని ప్లాట్లు పల్లపు ప్రాంతంలో ఉన్నవని,సమాధులు దగ్గరగా ఉన్న ప్రాంతంలో కేటాయిస్తున్నారని కొంతమంది రైతులు తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారని అధికారులు చెప్పారు...ఇలాంటి ప్లాట్లను రిటర్నబుల్ ప్లాట్ లేఅవుట్ నిబంధనల ప్రకారం పూర్తిగా అభివృద్ధి చేసి ఇస్తామని సీఆర్డీఏ అధికారులు తెలిపారు.

**గ్రామాల వారీగా ప్లాట్ల కేటాయింపు ఈ కింది విధంగా ఉంది.**

కురగల్లు - 1అండ్ 2 - 5, వెలగపూడి - 10, మందడం -1అండ్2 -15, నిడమర్రు - 1అండ్2 - 58, పెనుమాక - 6, నెక్కల్లు - 1, అనంతవరం -1, నేలపాడు - 2, దొండపాడు -1, లింగాయపాలెం -6, మ?ల్కాపురం - 10.

# తండ్రికి తగ్గ తనయుడు మంత్రి లోకేష్

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**- లోకేష్ పేరు మీద కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధిలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అలుపెరగని కృషి చేస్తున్నారని, తండ్రికి తగ్గ తనయుడిగా పెట్టుబడుల సేకరణలో ఏపీని అగ్రగామిగా నిలబెట్టారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత కొనియాడారు. మంత్రి నారా లోకేష్ పేరు వింటే జగన్‌కు వెన్నులో వణుకు పుడుతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, భయభ్రాంతులకు గురి చేసేవారిని ఉక్కు పాదంతో అణచి వేస్తామని హెచ్చరించారు. మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మను మంత్రి సవిత శుక్రవారం దర్శించుకుని ఆయన గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా తనను కలిసి విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రాభివృద్ధికి మంత్రి లోకేష్ అవిరళ కృషి చేస్తున్నారన్నారు. విద్య, ఐటీ శాఖల మంత్రిగా లోకేశ్ సేవలు అభినందినీయమన్నారు. పతనమైన విద్యా వ్యవస్థను గాడిలో పెడుతూ,



ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు.

**లోకేష్ వింటే జగన్‌కు వణుకు**

యువ గళం పాదయాత్రతో జగన్ రాక్షస పాలనను అంతమొందించిన ఘనత మంత్రి లోకేష్ దేనని మంత్రి సవిత కొనియాడారు. ఆయన పేరు వింటేనే జగన్ వెన్నులో వణుకు పుడుతోందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, భయభ్రాంతులకు గురి చేసేవారిని ఉక్కు పాదంతో అణచి వేస్తామని హెచ్చరించారు. సకల విద్యలకు దేవత అయిన సరస్వతీ దేవి పుట్టిన రోజున మంత్రి నారా లోకేష్ జన్మదినం జరుపుకోవడం ఆనందకరమన్నారు. ఏపీ సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రం, ప్రజల కోసం వైసీపీ రాక్షసులతో పోరాడుతున్న మంత్రి నారా లోకేష్ కు మరింత శక్తినివ్వాలని ఆ లోకమాత దుర్గా దేవిని కోరుకున్నట్లు మంత్రి సవిత తెలిపారు. అంతకు ముందు దుర్గమ్మ దర్శనానికి వచ్చిన మంత్రి సవితకు ఆలయ చైర్మన్ రాధాకృష్ణ,ఆలయ ఈవో శీనా నాయక్, పాలక మండలి సభ్యులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. వేదాశ్వీరచన మండపంలో మంత్రి సవితను వేదపండితులు వేదాశ్వీరచనాలు, తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం అందజేశారు. వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసానికి వచ్చిన చిన్నారులకు, వారి తల్లిదండ్రులకు పెన్నులను మంత్రి సవిత పంపిణీ చేశారు. వసంత పంచిత సందర్భంగా వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోడానికి వచ్చారు. క్యూలైన్లో ఉన్న భక్తులను మంత్రి సవిత ఆప్యాయంగా పలుకరించారు. దేవస్థానంలో చేసిన ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. వసంత పంచమి సందర్భంగా చేసిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు పేరేపి ఈశ్వర్, యర్రబోతు రమణ, పలువురు డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# తక్కువ ఖర్చుతో నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తే లక్ష్యం

**- ప్రజలపై భారం లేకుండా డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి పెంపు**

**- జగన్ అనైతిక నిర్ణయాలతో మిగులు నుంచి రూ.30 వేల కోట్ల భారం**

**- కేంద్ర విద్యుత్ పథకాలనూ నిర్లక్ష్యం చేసిన వైసీపీ ప్రభుత్వం**

**- స్మార్ట్ మీటర్ల వల్ల నష్టమనేది అపోహ మాత్రమే**

**- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



ఏలూరు (చైతన్యరథం): తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ ను నిరంతరాయం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా ధర్మాజీగూడెంలో 132/33 కేవీ సబ్ స్టేషన్‌ను మంత్రులు గొట్టిపాటి, కొలుసు పార్థ సారథి శు క్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ 2019 వరకు మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ జగన్ అనైతిక నిర్ణయాలతో నష్టాల ఊబిలోకి కూరుకు పోయిందన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ ప్లాంట్లను షట్ డౌన్ చేసి బయట రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోలు చేయడంతో ప్రజలపై రూ.30 వేల కోట్ల భారం పడిందన్నారు. తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి విద్యుత్ వ్యవస్థను సర్వ నాశనం చేశారని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలతో మొత్తం విద్యుత్ వ్యవస్థకు సుమారు రూ.1.30 లక్షల కోట్లు నష్టం వాటిల్లిందన్నారు.

**రూ.6,000 కోట్లతో సబ్‌స్టేషన్లు, మౌలిక సదుపాయాలు...**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఏటేటా పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి తగిన విధంగా., సుమారు రూ.6 వేల కోట్లతో 220 కేవీ, 400 కేవీ వంటి పెద్ద సబ్ స్టేషన్లతో పాటు 132/33 కేవీ సబ్ స్టేషన్లను కూడా అవసరమైన అన్నిప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కృష్ణప?ట్నం, వీటీపీఎస్, ఆర్టీపీఎస్ వంటి పవర్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తిని పెంచి, బయట నుంచి విద్యుత్ కొనుగోళ్లను సాధ్యమైనంత తగ్గించామన్నారు. నాణ్యమైన విద్యుత్ ను తక్కువ ధరకు అందిస్తేనే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయని దానితో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అదే విధంగా సోలార్, విండ్ పవర్ ప్లాంట్లతో పాటు పీఎస్పీలను కూడా పెద్ద ఎత్తున నిర్మిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఒకవైపు విద్యుత్ వ్యవస్థలో మౌలిక వసతులను పెంచుతూనే ఏపీఈఆర్సీ ప్రజలపై వేసిన రూ.5 వేల కోట్ల భారాన్నీ కూటమి ప్రభుత్వమే భరించేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలను మరింత తగ్గించే దిశగా, రాబోయే మూడేళ్లలో యూనిట్ పై రూ.1.19 తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో కేంద్ర ప్రభుత్వ విద్యుత్ పథకాలను కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మంత్రి గొట్టిపాటి విమ?ర్శించారు. పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాలను తమకు అవసరం లేదన్న విధంగా గత వైసీపీ ప్రభుత్వ వ్యవహార శైలి ఉందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సంస్కరణలను అమలు చేస్తూ.., డిమాండ్ కు అనుగుణంగా, సరఫరాలో ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. ప్రతి నియోజకవర్గానికి 10 వేల పీఎం సూర్యఘర్ కనెక్షన్లు లక్ష్యంగా పెట్టామని మంత్రి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో.. సూర్యఘర్, కుసుమ్ ద్వారా ఏ ఇంటికి సంబంధించి ఆ ఇంటిపై, ఏ పొలానికి సంబంధించి ఆ పొలం వద్దే విద్యుత్ ఉత్పత్తి చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

**స్మార్ట్ మీటర్లపై అపోహలు తొలగాలి....**

స్మార్ట్ మీటర్ల వినియోగంతో కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుంది, నష్టం జరుగుతుందనేది కేవలం అపోహ మాత్రమేనని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అభివృద్ధి దిశగా మార్పులు జరిగే సమయంలో కొన్ని అపోహలు వస్తుంటాయన్నారు. విద్యుత్ సిబ్బంది, ఇంజనీర్లు స్మార్ట్ మీటర్ల వినియోగం విషయంలో ప్రజలను ఎడ్యుకేట్ చేయాలని పిలుపునిచ్చారు. వినియోగదారుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. ముందుగా పారిశ్రామిక అవసరాలకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. గృహ అవసరాల నిమిత్తం స్మార్ట్ మీటర్లను బిగించే సమయంలో వినియోగదారులకు చెప్పే చేస్తారని తెలిపారు. పాత మీటర్ కూడా ఉంచి పక్కన కొత్త స్మార్ట్ మీటర్ బిగిస్తారని, దీని వల్ల కరెంట్ బిల్లు ఎంత వస్తుందో తెలుస్తుందన్నారు. అంతే కాకుండా ఏ సమయంలో ఎంత విద్యుత్ వినియోగించామో కూడా తెలుస్తుందన్నారు. దీనితో విద్యుత్ ను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకునే వెసులుబాటు స్మార్ట్ మీటర్ల వలన ప్రజలకు లభిస్తుందన్నారు.

# ఒంగోలు గిత్తలు మన రాష్ట్ర గర్వం

**- వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది**

**- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

చిలకలూరిపేట (చైతన్యరథం): తెలుగువారి సంస్కృతి, వ్యవసాయ సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు చాటిచెప్పేలా చిలకలూరిపేటలో ఎడ్ల బల ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. చిలకలూరిపేట శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమంలో శుక్రవారం మంత్రి ఆనం పాల్గొని మాట్లాడారు. స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి నుంచి యువ నాయకుడు నారా లోకేష్ జన్మదినం వరకు ఈ ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషకర మని మంత్రి తెలిపారు. ముందుగా భవిష్యత్ ఆశా కిరణం, యువ నాయకులు నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఏడాది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే మన సంప్రదాయాలు, సంస్కృతి భవిష్యత్ తరాలకు చేరుతాయన్నారు. ప్రపంచం మొత్తం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ సమయంలో, మన పశు సంపదను మనమే కాపాడు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన రాష్ట్రానికి గర్వకారణమైన ఒంగోలు గిత్తలను పరిరక్షించుకోవడం ప్రతి రైతు బాధ్యత అని స్పష్టం చేశారు. సాధారణంగా ఎడ్ల పందాలను చూడాలని ఎప్పుడో ఒక రోజు వస్తానని అనుకున్నానని, కానీ ఈ రోజు మాత్రం తప్పనిసరిగా రావాల్సిన అవసరం ఉందని భావించి వచ్చానని మంత్రి ఆనం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చూడాలన్న ఆనందంతో ఇక్కడికి రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతోందని, వ్యవసాయం, రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే



ప్రత్తిపాటి పుల్లారావుకి, నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నాగ జగదీష్ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 43వ జన్మదిన వేడుకలు సందర్భంగా నిరాడంబరంగా కొక్కిరపల్లిలో ఇంటిగ్రేటెడ్ దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు ఆహారబాటలు లేకుండా పట్నాయక్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇంటిగ్రేడ్ దివ్యాంగుల ఆశ్రమం పాఠశాలలో 60 మంది విద్యార్థులకు దానిమ్మ పళ్ళు ఒక పూట భోజనం ఏర్పాటు చేసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ప్రాంతాల నుంచి వచ్చారో వారి వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందని ప్రభుత్వపరంగా సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ పట్టణ బాలకృష్ణ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు పొలిమేర నాయుడు బీసీ సంఘం నాయకులు సారిపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం రథసారథికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరీ



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం నాడు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం రథసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... నిస్వార్థంగా ప్రజాసేవలో ముందుండే లోకేష్ బాబు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. లోకేష్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాలకొండలో దుప్పట్లు పంపిణీ చేసిన పడలా



పాలకొండ (చైతన్యరథం): పాలకొండ టీడీపీ నియోజకవర్గం కార్యాలయంలో మానవవనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ పడలా భూదేవి పాల్గొని మహిళలకు గుమ్మడి సింహాద్రి సహకారంతో ఏర్పాటు చేసిన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గండి రామి నాయుడు, మజ్జి జయశంకర్, గజేంద్రనాయుడు, సర్వరావు, కే. సుభాషిణి, ఎం.మోహనరావు, సవర. మంగయ్య, మండల గజలక్ష్మి, గేదెల గజేంద్రనాయుడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# అరకులో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



అరకు (చైతన్యరథం): అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజకవర్గం, హుకుంపేట మండలం, మత్స్యపురం పంచాయతి, ఉప్ప గ్రామంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు చీరల పంపిణీ, మెడికల్ క్యాంప్ నిర్వహణ, అంగన్వాడీ కేంద్రం ద్వారా సీమంతం కార్యక్రమం, గ్రామ ప్రజలకు అన్నదాన వితరణ చేపట్టారు. లోకేష్ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా ప్రజాసేవా పర్వంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగిన ఈ కార్యక్రమాలు గిరిజన ప్రాంత ప్రజల నుంచి విశేష ఆదరణ పొందాయి. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నేట నుండి విశాఖ ఉత్సవ్ ప్రారంభం

- ఉత్తరాంధ్ర బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేలా బిగ్గెస్ట్ బీచ్ ఫెస్టివల్‌కు కూటమి ప్రభుత్వం శ్రీకారం
- విశాఖ ఉత్సవ్ ప్రజల పండుగ, మన సంస్కృతికి అద్దం పట్టే వేదిక అని తెలిపిన పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్




విశాఖపట్నం (చైతన్యరథం): ఎప్పుడెప్పుడా అని ఎదురురచూస్తున్న విశాఖ ఉత్సవ్‌కు సర్వత్రా రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దీర్ఘకాలిక అభివృద్ధి దార్శనికతకు అనుగుణంగా, రాష్ట్ర నాయకత్వ చురుకైన సహకారంతో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ "విశాఖ ఉత్సవం"ను నేడు ప్రారంభించనుంది. "సీ టు స్కై" అనే వినూత్న కాన్సెప్ట్‌తో రూపొందించబడిన ఈ ఉత్సవం, భారతదేశంలోనే అతిపెద్ద బీచ్ మరియు తీరప్రాంత పండుగగా పర్యాటక రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించనుంది. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో జనవరి 24 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగే ఈ వేడుకలు అతిరథ మహారథుల సమక్షంలో నేడు అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. వినోదం, సంస్కృతి, సాహస క్రీడలు, ఆహారం మరియు సామాజిక భాగస్వామ్యం కలగలిసిన భారీ వేడుక ఇది. ఇప్పటికే మైసూర్, కోల్‌కతా స్థాయిలో విజయవాడ దసరా ఉత్సవాలను నిర్వహించి ఘన విజయం సాధించిన కూటమి ప్రభుత్వం అమరావతిలో నిర్వహించిన 'ఆవకాయ్ – ఫెస్టివల్ ఆఫ్ సినిమా అండ్ లిటరేచర్' జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్ తరహాలో మన సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పింది. అదే విధంగా గండికోట ఉత్సవ్, ఫ్లెమింగో ఫెస్టివల్, కోనసీమ ప్రభల తీర్థాన్ని నిర్వహించి అదే స్ఫూర్తితో విశాఖ ఉత్సవ్‌ను భారతదేశపు అతిపెద్ద కోస్టల్ (తీరప్రాంత) పండుగగా నిర్వహించనుంది కూటమి ప్రభుత్వం. 26 కిలోమీటర్ల సుందరమైన తీరప్రాంతం ప్రధాన కేంద్రంగా సాగే ఈ ఉత్సవం, ప్రాంతీయ అభివృద్ధిని మరియు పర్యాటక గర్వాన్ని చాటిచెబుతూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును తీసుకురానుంది. విశాఖ ఉత్సవం కేవలం వేడుక మాత్రమే కాదు, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఒక గొప్ప ఊతం. ఇప్పటికే వివిధ మంత్రిత్వ శాఖలతో, అధికారులతో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ అధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాటలు సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేలా ప్రణాళికలు రచించారు. సముద్ర తీరానికి రండి... సంస్కృతిలో ఓలలాడండి... కొండల అందాలను ఆస్వాదించండి అంటూ మంత్రి కందుల దుర్గేష్ ఈ వేడుకకు పిలుపునివ్వడం సర్వత్రా ఆసక్తిని రేకెత్తించింది.

**విశాఖ ఉత్సవ్... "సాగరం నుండి శిఖరం వరకు"**(Sea to Sky)

విశాఖ ఉత్సవం కేవలం విశాఖ నగరానికే పరిమితం కాదు, ఇది ఒక అద్భుతమైన పర్యాటక ప్రయాణం. విశాఖకు బ్రాండ్ ఇమేజ్ ను తీసుకొచ్చే విధంగా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది కూటమి ప్రభుత్వం. 20 వేదికలు, 500 కు పైగా ఈవెంట్లలో 650 మంది కళాకారులు పాల్గొనేలా అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ ఉత్సవం ద్వారా దాదాపు రూ.500 కోట్లకు పైగా ఆర్థిక లావాదేవీలు జరిగేందుకు అవకాశం ఉంది. జీడీపై ప్రభావం చూపనుంది ఈ వేడుక. తద్వారా హోటల్స్, ట్రాన్స్‌పోర్ట్, ఫుడ్ మరియు క్రియేటివ్ రంగాల్లో 3000 మందికి పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కలిగే అవకాశం ఉంది. 1,800 మంది సహాయక సిబ్బందికి ఉపాధి లభిస్తుంది. ఇది స్థానిక జీవనోపాధిని మరియు హాస్పిటాలిటీ రంగాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అంతేగాక 500 మందికి పైగా చిన్న వ్యాపారులు (MSMEs), కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించుకునే అవకాశం ఇచ్చింది పర్యాటకశాఖ.

**ఇది ప్రజల పండుగ, మన సంస్కృతికి అద్దం పట్టే వేదిక: మంత్రి కందుల దుర్గేష్**

విశాఖ–అనకాపల్లి–అరకు ప్రాంతాలను ఒకే పర్యాటక జోన్‌గా కలిపి అభివృద్ధి చేస్తోంది పర్యాటక శాఖ. జీఐ ట్యాగ్ పొందిన అరకు కాఫీని, అక్కడి ప్రత్యేకమైన వాతావరణాన్ని ప్రపంచానికి పరిచయం చేయడం తద్వారా ఇక్కడి గిరిజన సంస్కృతిని ఫరిడవిల్లేలా చేస్తోంది. హిమాలయాల వెలుపల మంచు కురిసే అరుదైన ప్రాంతం మన అందమైన అరకు. విశాఖ ఉత్సవ్ ద్వారా దానికి మరింత పర్యాటక సొబగులు అద్దుతోంది పర్యాటక శాఖ. గోవా కార్నివాల్ ఎలాగైతే ప్రపంచాన్ని ఆకర్షిస్తుందో, అదే స్థాయిలో మన విశాఖ ఉత్సవ్‌ను తీర్చిదిద్దుతోంది. ఇది ప్రజల పండుగ, మన సంస్కృతికి అద్దం పట్టే వేదిక అని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# అరసవిల్లిలో అత్యంత వైభవంగా సామూహిక సూర్య నమస్కారాలు

అరసవిల్లి (చైతన్యరథం): రథసప్తమి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఉదయం స్థానిక 80 ఫీట్ రోడ్డు నందు సామూహిక సూర్య నమస్కారాలు నిర్వహించారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్, తదితరులతో కలిసి యోగాసనాలు వేసి, అందరితో యోగాసనాలు వేసే విధానాలను వివరించి ఎమ్మెల్యే శంకర్ స్వయంగా యోగాసనాలు, సామూహిక సూర్య నమస్కారాలు చేయించారు. వేలాదిమంది సూర్య నమస్కారాల్లో పాల్గొన్నారు. పలువురు చిన్నారులు యోగాసనాల విశిష్టతను ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. పెద్ద సంఖ్యలో వేలాది మందితో చేసినసామూహిక సూర్య నమస్కారాలు ఆకట్టుకున్నాయి. పాల్గొన్న యోగ గురువులను జిల్లా అధికారులు, ఎమ్మెల్యే సత్కరించారు. అనంతరం 80 ఫీట్ రోడ్డు పక్కన మొక్కలు నాటారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్,ఆర్డీవో సాయి ప్రత్యూష, 80 అడుగుల రహదారి పక్కన ఏర్పాటు చేసిన హాట్ ఎయిర్ బెలూన్‌లో గాలిలో పర్యటించి అరసవెల్లి రథసప్తమి ఉత్సవాల శోభను తిలకించారు.

# లోకేష్ ఒక బ్రాండ్... మన భవిష్యత్తు నాయకుడు

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాష్ట్ర ఐటీ – విద్యా శాఖామాత్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అనే వ్యక్తి ఒక బ్రాండ్ అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. జాబ్ క్రియేటర్ అని కితాబునిచ్చారు. దావోస్‌లో ఎముకలు వణికిపోయే చలిలో బ్లాక్ నుంచి బ్లాక్ కు నడుస్తూ పెట్టుబడులు వేటాడుతున్నారని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ సంయుక్త కృషి వల్ల భారతదేశంలో 25 శాతం ప్రైవేట్ పెట్టుబడులు ఏపీకి వస్తున్నాయన్నారు. నారా లోకేష్ మన భవిష్యత్తు నాయకుడని అన్నారు. మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజును పురస్కరించుకుని కోరుకొండ రోడ్డులోని పెట్రోల్ బంక్ వద్ద కేక్ కట్ చేసి లోకేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పచ్చదనానికి ప్రతీకగా సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్ద చెట్లు నాటారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం కోరుకొండ రోడ్డులోని మార్కెట్ యార్డులోని రైతు బజారులో జూట్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు నాయకుడు, తెలుగుదేశం పార్టీకి మనందరికీ దిక్సూచి ఐటీ–విద్యా శాఖ మంత్రి లోకేష్ అని అన్నారు. ఆయన పుట్టిన రోజు అంటే లక్షలాది మంది తరలివస్తారని అయితే ఆయన హంగులు, ఆర్భాటాలకు చాలా దూరంగా ఉంటున్నారన్నారు.



# యువగళం పాదయాత్రతో అన్ని వర్గాలకు లోకేష్ అండ

**●తణుకులో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు**



తణుకు (చైతన్యరథం): యువగళం పాదయాత్ర ద్వారా 3,400 కిలోమీటర్లు పైగా పాదయాత్ర చేసి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి భరోసా కల్పించిన మంత్రి నారా లోకేష్ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు కృషి చేస్తున్నారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. మంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని శుక్రవారం తణుకు నియోజకవర్గం వ్యాప్తంగా పరి సేవా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరి చేసే విధంగా మంత్రి లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఎన్నో భారీ ప్రాజెక్టులను రాష్ట్రంలోకి తీసుకువచ్చేందుకు ఆయన చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ గర్తించుకోవాలని కోరారు. లోకేష్ జన్మదినం పురస్కరించుకొని తణుకులో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా హెల్మెట్ వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే ప్రజాదర్బార్ కార్యక్రమం : ఎమ్మెల్యే బండారు



కొత్తపేట (చైతన్యరథం): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేయడానికి ప్రజా దర్బార్ కార్యక్రమం వారధిగా పనిచేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెంలో శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. మౌలిక సౌకర్యాల కల్పన, రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే ఎక్కువ వినతులు వచ్చాయన్నారు. వారానికి ఒకసారి నేరుగా ప్రజలను కలుసుకుని వారి సమస్యలను వినడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రజాదర్బార్ ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఏ శాఖకు చెందిన సమస్యలు ఆ శాఖ అధికారులకు పంపుతున్నామన్నారు. ప్రజల నుంచి అందిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 206 వినతులు అందాయి.

# ఎడ్లు నడిచే దారులు... నాగలి గీతలు నాగరికతకు మార్గరేఖలు

**●కూటమి ప్రభుత్వం నిత్యం రైతుక్షేమం గురించే ఆలోచిస్తుంది... చిలకలూరిపేటలో ఘనంగా ముగిసిన ఎడ్ల బలప్రదర్శన**

**● చివరి రోజు ముఖ్య అతిధులుగా పాల్గొన్న మంత్రి ఆనం, ఎంపీ పెమ్మసాని, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో జరుగుతున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శనలో భాగంగా చివరి రోజు పోటీలకు ప్రత్యేక అతిథులుగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్, గుంటూరు మిర్చి యార్డ్ ఛైర్మన్ కుర్రా అప్పారావులు హాజరయ్యారు. పోటీలకు విచ్చేసిన అతిథుల్ని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎడ్ల పందేల మరియు ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు ఘనంగా శాలువాలు, మొమెంటోలతో సత్కరించారు. సన్మాన అనంతరం పెమ్మసాని, ఆనం, ప్రత్తిపాటి, ప్రవీణ్‌లు సంయుక్తంగా ఎడ్ల పందేల విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు అందచేశారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక టీడీపీ నేతలు, పార్టీ అనుబంధ విభాగాలు ఏర్పాటు చేసిన కేక్‌లను అతిథులు కట్ చేసి, పార్టీ శ్రేణులకు కేక్ తినిపించారు. ఐ–టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కేంద్రమంత్రి పెమ్మసాని, మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎమ్మెల్యే ప్రవీణ్‌లు ప్రారంభించారు.

**ఎడ్లు నడిచే దారులు... నాగలి గీతలు నాగరికతకు మార్గరేఖలు**

ఎడ్లు అనేవి శక్తికి, సహనానికి, విశ్వాసానికి మారుపేరని, వాటిని చూస్తుంటే అందం, రాజసం, పౌరుషం గుర్తుకొస్తాయని, పూర్వం నుంచి నేటివరకు ఎడ్లతో రైతుల బంధం విడీయరానిదని పెమ్మసాని చెప్పారు. ఎడ్లు నడిచిన దారి. నాగలి గీత నాగరికతకు మార్గరేఖలు అని ఆయన చెప్పారు. కాలక్రమేణా వాటి పోషణ చాలా ఖర్చుతో కూడుకున్నదని, రాష్ట్రంలో బాగా బలమైన ఒంగోలు జాతి ఎడ్లు 1000 మాత్రమే ఉన్నాయని పెమ్మసాని చెప్పారు. ఎడ్ల పోషకులు సాంబశివరావుతో మాట్లాడానని, ఆయన తనకున్న 8 ఎడ్లను పోషించడానికి దాదాపు కోటిరూపాయల వరకు ఖర్చు అవుతోందని చెప్పారని పెమ్మసాని తెలిపారు. ఎడ్ల సంఖ్య తగ్గిపోవడం బాధాకరం. ప్రమాదకరమని, వీటి పోషణ.. ప్రభుత్వ సాయం అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆయన చెప్పారు.

**పశుసంపద పరిరక్షణలో ఎడ్ల పందేలు భాగమే: ఆనం రామనారాయణ రెడ్డి (దేవాదాయ శాఖ మంత్రి)**

మనదేశంలో రైతు సంప్రదాయబద్ధంగా నిర్వహించే కార్యక్రమాల్లో అతి ప్రధానమైనది ఎడ్ల పందేలని, పూర్వీకుల నుంచి సంక్రమించిన పశుసంపద పరిరక్షణ నుంచే ఈ పోటీలు పుట్టాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. కాలానుగుణంగా వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగి, ఎడ్ల పెంపకం తగ్గిపోయినప్పటికీ, ఒంగోలు జాతి గిత్తల పోషణను ప్రత్యేకత, పరువు, చరిత్ర కోసం పెంచేవారు ఉన్నారని ఆయన చెప్పారు. ఎడ్ల పందేలు రైతుల ప్రదర్శనగానే చూడాలని, పశు సంపదను కాపాడుకునేందుకు రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని మంత్రి చెప్పారు. కష్టనష్టాలు ఉన్నప్పటికీ రైతులు పశుపోషణను విస్మరించరన్నారు.

**ప్రత్తిపాటి స్ఫూర్తితో త్వరలోనే మా నియోజకవర్గంలోనూ ఎడ్లపందేలు నిర్వహిస్తాం : భాష్యం ప్రవీణ్**

నారా లోకేష్ జన్మదినాన జాతీయస్థాయిలో ఎడ్ల పందేలు నిర్వహించాలన్న మాజీమంత్రి, సీనియర్ నాయకులు ప్రత్తిపాటి పుల్లారావు ఆలోచన చాలా కొత్తగా ఉందని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అభిప్రాయపడ్డారు. ప్రత్తిపాటి స్ఫూర్తితో త్వరలోనే మా నియోజకవర్గంలోనూ భారీస్థాయిలో ఎడ్ల పందేలు నిర్వహిస్తామని సభాముఖంగా ప్రకటించారు. మేం నిర్వహించే పందేలకు ప్రత్తిపాటి మార్గదర్శకులుగా వ్యవహరించి, వాటిని ఇంతకంటే బాగా విజయవంతం చేయాలని ప్రవీణ్ కోరారు.



## లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తోపుడు బండ్లు పంపిణీ చేసిన బడేటి చంటి



ఏలూరు (చైతన్యరథం): ఒకపక్క నవ్యాంధ్రకు భారీగా పెట్టుబడుల ఆకర్షణ, మరోపక్క యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర మంత్రి, టీడీపీ యువనేత నారా లోకేష్ ముందుకెళు తున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఇదేలక్ష్యంతో రాష్ట్ర ప్రజలందరికీ నారా లోకేష్ మరిన్ని మేళ్ళ చేకూర్చాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర విద్యాశాఖా మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 11మంది చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యాపారులకు తన సొంత నిధులతో సమకూర్చిన తోపుడు బండ్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి... వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి నారాలోకేష్ నిండునూరేళ్ళూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆయన స్ఫూర్తితోనే సేవాకార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు స్పష్టం చేసిన ఎమ్మెల్యే చంటి, లక్షలాది ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా లోకేష్ పరిశ్రమిస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు నగర తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, తెలుగుదేశంపార్టీ నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, పూజారి నిరంజన్, జంపా సూర్యనారాయణ, వీరమాచినేని చందు, రెడ్డి ఈశ్వరరావు, సిరిశెట్టి నారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు



కాకినాడ (చైతన్యరథం): స్థానిక రావులమ్మ నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో జగ్గంపేట మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు జీను మణిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం శ్రీ ప్రజ్ఞా స్కూల్లో విద్యార్థులకు బుక్స్ పెన్నులు పంపిణీ చేసి విద్యార్థుల నడుమ లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ... విద్యాశాఖ మంత్రిగా విద్యావ్యవస్థలో నూతన మార్పులు తీసుకురావటమే కాకుండా ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి తల్లికి వందనం అందిస్తూ తాతకు తగ్గ మనవడిగా, తండ్రికి తగ్గ తనయుడిగా నారా లోకేష్ పనితీరు రాష్ట్ర ప్రజలను ఆకర్షిస్తుందని ఆయన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం దేశ, విదేశాలు తిరిగి పెట్టుబడి దారులను ఆకర్షిస్తూ రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకొస్తున్నారని కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ రాష్ట్రానికి రావలసిన అన్ని సంక్షేమ కార్యక్రమాల్ని తీసుకొస్తున్నారని అటువంటి యువ నాయకుడి నాయకత్వంలో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందని నవీన్ అన్నారు.

## కార్యకర్తల కష్టం ఎప్పటికి మర్చిపోం : ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు (చైతన్యరథం): దేశంలో బీజేపీ తర్వాత అత్యంత పటిష్ట యంత్రాంగం, క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు క్రాంతి కళ్యాణ మండపంలో జరిగిన జిల్లా టీడీపీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ.. గత ఐదేళ్లలో రాష్ట్రంలో, జిల్లాలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు, కష్ట నష్టాలను ఎదుర్కొని పనిచేయబట్టే ఈరోజు తామందరం ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా పదవుల్లో ఉన్నామని ఎంపీ అన్నారు. కష్టపడ్డ కార్యకర్తలను వారి అవసరాలను గుర్తించడం తమ బాధ్యతగా ఎంపీ పేర్కొన్నారు.

ఇప్పటివరకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన పెద్దలు గన్ని వీరాంజనేయులు పార్టీని జిల్లాలో సమర్థవంతంగా సమన్వయంతో ముందుకు నడిపించారని కొనియాడారు. అదే బాటలో ఇప్పుడు జిల్లా పార్టీకి నూతన అధ్యక్షుడిగా నియమించబడ్డ బడేటి రాధాకృష్ణయ్య గారు పార్టీని మరింత బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్తారనే నమ్మకాన్ని ఎంపీ వ్యక్తం చేశారు. జిల్లాలో నాయకులందరూ సమన్వయంతో పని చేస్తూ వచ్చే ఎన్నికల్లో కూడా పార్టీ ఇదే ఘన విజయం సాధించేందుకు కృషి చేయాలని ఎంపీ పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

**◆శుక్రవారం ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి నిర్వహించారు. ప్రజల సమస్యలు, వారి అర్జీల స్వీకరణ, సత్వర పరిష్కారం ఇవన్నీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న గ్రీవెన్స్ డేలో భాగమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజల అర్జీలు స్వీకరించి, సంబంధిత శాఖలకు అనుసంధానం చేసి, వారికి తక్షణ ఉపశమనం కలిగించేందుకు అన్ని ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తూ, సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ఫాలో అప్ చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేసిన తెలుగుయువత నేతలు




గుంటూరు (చైతన్యరథం): రూ. 20లక్షల ఉద్యోగాల కల్పన ఇచ్చిన హామీ అమలు కోసం రెండేళ్లుగా తన జన్మదిన వేడుకలను జరుపుకోకుండా దావోస్‌లో ప్రపంచ పెట్టుబడుల సమీక్షలో రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ ద్వారా నిరుద్యోగ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వ్యక్తి నారా లోకేష్ అని గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ అన్నారు. గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో బ్రాడీపేట 2/13 లోని జీడీసీసీ బ్యాంకు వెనకాల దీనజన సేవ సమితి అనాధాశ్రమంలో విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, ప్యాడ్లు, పెన్నులతో కూడిన కిట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు దివ్యంగులతో కేకు కోపించిన అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, ప్యాడ్లు, పెన్నులతో కూడిన కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు, తెలుగుమహిళ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మహనీయులకు మరణం ఉండదు : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): భరత జాతి కోసం జీవితాలను త్యాగం చేసిన మహనీయులకు మరణం ఉండదని.... వారు చేసిన గొప్ప పనుల ద్వారా ప్రజల హృదయాల్లో అమరులుగా జీవించి ఉంటారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరు బోసు బొమ్మ సెంటర్లో స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు శుక్రవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే రాము, కూటమి నేతలతో కలిసి జయంతి కేక్ కట్ చేశారు. అనంతరం గుడ్లవల్లేరులోని రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థాన 73వ బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే రాము ఆవిష్కరించారు.

## ఎమ్మెల్యే యార్లగడ్డ ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

గన్నవరం (చైతన్యరథం): టీడీపీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానుల కోసం సామూహిక భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 3 వేల మందికి భోజన ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలకు పెద్ద ఎత్తున కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. అనంతరం రూ.46 లక్షల 61,221 విలువ చేసే సీఎంఆర్‌ఫ్ చెక్కులను 99 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

# లోకేష్ నేతృత్వంలో రాష్ట్రంలోనే ఆదర్శంగా మంగళగిరి

**◆యువనేత లోకేష్ జన్మదిన వేడుకల్లో మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు**



తాడేపల్లి (చైతన్యరథం): యువనేత లోకేష్ మంగళగిరిని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించారని రాయదుర్గం శాసనసభ్యుడు, విప్ కాల్వ శ్రీనివాసులు అన్నారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరం పంచాయితీ రాధారంగా నగర్‌లో యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీమంత్రి, రాయదుర్గ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ... అందులో కొన్ని ఇప్పటికే కార్యరూపం దాల్చాయని, త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు ప్రారంభం కాబోతున్నాయని చెప్పారు. దివంగత ఎన్టీఆర్ జన్మించిన నిమ్మకూరు, సిఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం మాదిరిగా మంగళగిరిలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ... లోకేష్ లాంటి నేత మంగళగిరికి ప్రాతినిధ్యం వహించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అన్నారు. త్వరలో ఈ ప్రాంతానికి అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు కనెక్టివిటీ రాబోతోందని చెప్పారు. సుదీర్ఘకాలంగా ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు త్వరలోనే రెగ్యులరైజేషన్ చేసి పట్టాలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూధనరావు, తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, తెలుగుయువత అధ్యక్షుడు షేక్ వలి, బిసి సెల్ అధ్యక్షుడు కామినేని కామినేని సాంబశివరావు, వడ్డేశ్వరం గ్రామపార్టీ అధ్యక్షుడు ఈపూరి కోటయ్య (బాబు), బావినేని రూప్ కుమార్, తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి బొర్రా కృష్ణవందన తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



వినుకొండ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు కార్యాలయంలో శుక్రవారం భారీగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్" రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పిలుపు మేరకు నియోజవర్గంలోని యువత భారీగా శిబిరానికి తరలివచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన 43 కేజీల భారీ కేకును టిడిపి నాయకులు కట్ చేసి యువ నేత లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చీఫ్ విప్ జీవి సూచన మేరకు వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. వినుకొండ మండలం విఠం రాజు పల్లి గ్రామంలో బధిరుల పాఠశాల నందు విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లెజెండరీ రక్తదాన శిబిరానికి నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువ కెరటం నారా లోకేష్ బాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. యువ గళం పాదయాత్రతో టిడిపిని అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొట్టమొదటి నాయకుడు నారా లోకేష్ బాబు అని కొనియాడారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్న యువ నాయకుడు లోకేష్ మరిన్ని పదవులు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

# ప్రగతి పథంలో పామర్రు... ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే వర్ల



పామర్రు (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారాన్ని లక్ష్యంగా పెట్టుకుని శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా శుక్రవారం పామర్రు టౌన్‌లో "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. "ప్రగతి పథంలో పామర్రు... ప్రజల సమస్యల పరిష్కార వేదిక" పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా అభ్యర్థనలు స్వీకరించి, పారదర్శకంగా పరిష్కారాలు కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే వర్ల రామయ్య తెలిపారు. పామర్రు టౌన్ మూల మలుపులోని రోడ్డు సమస్యను స్థానికులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి 3 రోజులలోగా సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం దేవరపల్లి గ్రామానికి చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో తాను ఎమ్మెల్యే అయ్యానని వారి సంక్షేమమే తన ప్రధాన ఏజెండా అని తెలిపారు. శుక్రవారం ప్రజా దర్బార్‌లో మొత్తం 21 సమస్యలు నమోదు కాగా, వాటిలో 7 సమస్యలు అక్కడికక్కడే తక్షణ పరిష్కారం చూపించామని, మిగతా ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు ప్రారంభించినట్టు పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని వర్ల కుమార్ రాజా తెలిపారు.

# ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నియోజకవర్గంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి పెద్దఎత్తున అర్జీలు స్వీకరించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రం అధోగతి పాలైందని, దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక వ్యవస్థలన్నింటిని చక్కదిద్ది ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నామని, అది చూసి కొంత మంది వైసీపీ నాయకులు కడుపు మంటగా ఉంటుందన్నారు. ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసిన ప్రజలు వైసీపీని నమ్మే పరిస్థితి లేదన్నారు. ప్రజాదర్బార్ వేదికగా తన వద్దకు వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ ప్రతి అడుగూ సంచలనమే

నెల్లూరు, (చైతన్యరథం): సంకల్ప బలం మెండుగా ఉన్న నాయకుడు నారా లోకేష్, యువగళం పాదయాత్రలో వైసీపీ సృష్టించిన ఆటంకాలు, అవమానాలు, సమస్యలు లోకేష్ మొండి పట్టుదల ముందు తేలిపోయాయని టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకల్లో ఆయన మాట్లాడారు. వైసీపీ అరాచక, అవినీతి, అసమర్థ పాలనతో భయభ్రాంతులకు గురి అవుతున్న రాష్ట్ర ప్రజలకు నారా లోకేష్ అండగా నిలిచారు, యువగళం పాదయాత్రతో వారిలో ధైర్యం నింపారన్నారు. విద్యాగళం వినిపిస్తున్న యువగళం సారథి నారా లోకేష్ గారికి సంఘీభావంగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ, ప్రభుత్వ విద్యా సంస్థలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. యువగళంను మననం చేసుకుంటూ, జనవరి 27(పాదయాత్ర ప్రారంభం)న జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సంఘీభావ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నారా లోకేష్, జన్మదినం సందర్భంగా నెల్లూరు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ రథసారథి, విద్య, ఐటీ, మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన "యువగళం పాదయాత్ర కీలక ఘట్టాలు, ప్రజల్లో లోకేష్ నింపిన చైతన్యం, పార్టీ గెలుపులో కీలక పాత్ర, మంత్రిగా విజయ పరంపర, వ్యక్తిగత, కుటుంబ జీవితానికి సంబంధించిన చిత్రమాలిక (ఫోటో ఎగ్జిబిషన్) కేంద్రాన్ని" వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, ఏపీఐ డబ్ల్యుడీఏ ఛైర్మన్ డాక్టర్ జెడ్ శివప్రసాద్, ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, నెల్లూరు రూరల్ సమన్వయ కర్త కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ శాసనసభ్యుడు కంభం విజయ రామిరెడ్డి, కొమ్మి లక్ష్మయ్య నాయుడు,కొండూరు పాలిశెట్టి, తాళ్ళపాక అనురాధ, జెన్ని రవణయ్య తదితరులతో కలిసి ప్రారంభించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి, స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ ఏపీ విద్య, ఐటీ, మానవవనరుల శాఖమంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టిడిపి కుటుంబ సభ్యులు, అభిమానులు, తెలుగు ప్రజలు పలు సేవా కార్యక్రమాలు, వేడుకలు నిర్వహిస్తున్నారన్నారు.

## నెల్లూరులో ఘనంగా మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకలు



యువగళం పాదయాత్రలో అనేక వర్గాలు, నేతలతో లోకేష్ నిర్వహించిన సమావేశాలు, ప్రజలతో మమేకమైన తీరు, బాధితులకు ఇచ్చిన భరోసా, అధికారంలోకి వచ్చాక హామీలు నిలబెట్టుకున్న విధానంను కళ్లకు కట్టినట్లుగా ఫోటో ఎగ్జిబిషన్ చూపింది. వైసీపీ ప్రభుత్వం సృష్టించిన ఇబ్బందులు, ఆటంకాలను సమర్థవంతంగా ఎదుర్కొని నారా లోకేష్ సాగించిన యువగళం పాదయాత్ర రాష్ట్ర భవిష్యత్తును మలుపు తిప్పింది. యువగళం హామీల అమలే లక్ష్యంగా మేనిఫెస్టో రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు, పరిశ్రమలు, ఐటీ సంస్థలను ఆకర్షించేందుకు ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు నారా లోకేష్ కృషి చేస్తున్నారు. నారా లోకేష్ కృషితో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలివస్తున్నాయి.ప్రభుత్వ విద్యాసంస్థలపై తల్లిదండ్రులకు సడలుతున్న నమ్మకాన్ని నిలబెట్టేందుకు, ప్రభుత్వ విద్యాసంస్థలలో మెరుగైన విద్యను ఇవ్వగలమనే నమ్మకం వారిలో కల్పించేందుకు నారా లోకేష్ కఠినమైన విద్యాశాఖను చేపట్టారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో నారా లోకేష్ శక్తివంచన లేకుండా పని చేస్తున్నారు. అన్ని నియోజకవర్గాల శాసనసభ్యులు, పార్టీ పెద్దలతో చర్చించి, రాష్ట్ర విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్న నారా లోకేష్ కి మద్దతుగా, యువగళం పాదయాత్ర ప్రారంభ రోజు "జనవరి 27" న జిల్లా వ్యాప్తంగా ఉచిత సైకిళ్ల పంపిణీ చేపట్టబోతున్నాం. 226 రోజులపాటు రాష్ట్ర నలుదిశలా సాగిన 3312 కి.మీ.ల లోకేష్ యువగళం పాదయాత్రను గుర్తుకు తెచ్చేలా సైకిళ్లను విద్యార్థులకు అందిస్తాం. జూనియర్, డిగ్రీ కళాశాలల్లో, జెడ్ పి స్కూల్స్ లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, రాష్ట్ర భవితను మార్చబోయే వ్యక్తి నారా లోకేష్ అని, ఆయన ఆంధ్ర రాష్ట్ర యువతకు మార్గదర్శిగా నిలుస్తున్నారు అని ఇటువంటి నాయకుడు నిండు నూరేళ్లు ఆయుష్షు ఆరోగ్యాలతో వర్థిల్లాలని అన్నారు. ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు దావోస్లో పర్యటిస్తున్నారని అయితే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ సెంటర్ ఆఫ్ ది స్టేజ్గా మారారని అన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే పెట్టుబడులు రావాలని ఉద్యోగాలు రావాలని మనకు ఉన్న వనరులతో ఉద్యోగాలు రావటం కష్టమని తెలిపారు. ప్రపంచ ఫైనాన్షియల్ ఫోరం దావోస్లో నారా లోకేష్ పర్యటించి పెట్టుబడులు రాబడుతున్నారని ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు.పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ యువగళం పాదయాత్ర ద్వారా నారా లోకేష్ రాష్ట్ర నాయకుల్లోనూ, కార్యకర్తల్లోనూ ప్రజల్లోనూ, స్ఫూర్తిని నింపారని తెలిపారు. నారా లోకేష్ విద్యా శాఖ మంత్రి అయ్యాక విద్యాశాఖలో బలమైన మార్పులు తీసుకురావడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తూ ఇంట్లో ఎంతమంది బిడ్డలు చదివితే అంత మందికి తల్లికి వందనం వేస్తున్నారని కొనియాడారు. నగర ఇంచార్జ్ మేయర్- రూప్ కుమార్ యాదవ్ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు లోకేష్ కు భగవంతుని, రాష్ట్ర ప్రజల, కార్యకర్తల, ఆశీస్సులు ఉండాలని అన్నారు. పేదరిక నిర్మూలన రాష్ట్ర అభివృద్ధి అజెండాలుగా తండ్రి మార్గంలోనే పయనిస్తూ ఆయన చేస్తున్న కృషి ఎవరు మరువలేరని తెలిపారు. నారా లోకేష్ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతున్ని కోరుతున్నట్లు తెలిపారు. పి ఎల్ రావు,భూలక్ష్మి, రసూల్ ధర్మారపు సుబ్బారావు, నన్నే సాహెబ్, పెంచల నాయుడు, మామిడాల మధు, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, నూకరాజు మదన్, రేవతి, అమృల్లా, పొత్తూరి శైలజ, దర్శి హరికృష్ణ, పముజల ప్రదీప్ , దోర్నాల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశాకిరణం నారా లోకేష్

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

కోవూరు, (చైతన్యరథం): రాజకీయాల్లోకొచ్చి ప్రజాసేవ చేయాలనుకునే యువతకు మంత్రి నారా లోకేష్ రోల్ మాడల్ అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్సీ టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీదా రవిచంద్రతో కలిసి కోవూరు పట్టణంలోని బాలికల పాఠశాలలో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థినులకు సైకిళ్ళపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ 226 రోజుల్లో 3 వేల 132 కిలోమీటర్లు సాగిన యువగళం పాదయాత్ర లోకేష్లో వున్న అసలైన పోరాట యోధుడిని ప్రపంచానికి పరిచయం చేసిందని కొనియాడారు. యువనేత లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 8, 9 చదివే 226 మంది బాలికలకు సైకిల్స్ యివ్వడం చాలా సంతోషంగా వుందన్నారు. ఐటి మంత్రిగా విశాఖపట్నం నగరాన్ని భారతదేశపు 'డిజిటల్ గేట్వే'గా మార్చడంలో ఐటీ మంత్రిగా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. విద్యాశాఖను కేవలం పాఠాలకే పరిమితం చేయకుండా ఉపాధికి వారధిగా మారుస్తూ రాష్ట్ర దిశ దశ మార్చేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు నారా లోకేష్ గారి పుట్టిన రోజు వేడుకను బాలికలకు సైకిళ్ళ పంపిణి అనే గొప్ప సేవ కార్యక్రమంగా మార్చిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. సైకిళ్ళు అందుకున్న విద్యార్థినులు జాగ్రత్తగా నడపాలని బాగా చదువుకుని రేపటి తరాన్ని నడిపించే నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలలో 8, 9 తరగతులు చదివే విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ళు అందివ్వనున్నట్టు ఎమ్మెల్యే ప్రశాంతి ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మంత్రి లోకేష్కు శుభాకాంక్షలు తెలియచేసారు. ఉచితంగా సైకిళ్ళు గతంలో పాఠశాల హాస్టల్లో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఇన్వర్టర్, ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలికల హైస్కూల్ హెడ్మాస్టర్ గిద్దలూరు సోఫియా,



పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు సుధాకర్ రెడ్డి సర్పంచ్ యాకసిరి విజయమ్మ, ఎంపీపీ తుమ్మల పార్వతి, మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, యద్దలపూడి నాగరాజ, జిల్లా టిడిపి కార్యదర్శి యాకసిరి రమణమ్మ, స్థానిక నాయకులు చెరుకూరు మహేష్, ముసలి సుధాకర్, గాదిరాజు అశోక్, నాటకరాణి వెంకట్, బలరావు, బత్తల రమేష్, పెంచలయ్య, దారపనేని శ్రీనివాసులు నాయుడు, షేక్ ఫిరోజ్, తవికుమార్, సుజిత్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాత రావు ఆధ్వర్యంలో ఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.




## లోకేష్ 43వ పుట్టినరోజున కనిగిరిలో రక్తదాన శిబిరం

కనిగిరి, (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ 43వ పుట్టినరోజు సందర్భంగా, కనిగిరి నియోజకవర్గంలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన యువతతో పాటు మహిళలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో మొత్తం 430 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ తమ ట్రస్టు తరుపున సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రక్తదానం చేసిన దాతలందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో లోకేష్ మీద ఉన్న అభిమానంతో పామూరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు ప్రత్తిపాటి నరసింహులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ప్రశంసనీయం. సీఎస్ పురం మండలం చింతపూడి గ్రామానికి చెందిన వరలక్ష్మి ప్రసాద్ దంపతులు కలిసి రక్తదానం చేసిస్ఫూర్తిగా నిలిచారు. ఇంకా ఒకరు 151వ సారి, మరొకరు 51వ సారి రక్తదానం చేయడం ఈ శిబిరానికి మరింత ప్రత్యేకతను చేకూర్చింది. అలాగే ఎమ్మెల్యే ఐతీ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కూడా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు.





## 27న యువగళం స్ఫూర్తి యాత్ర

### పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

కావలి, (చైతన్యరథం): ఈనెల 27న కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో యువగళం స్ఫూర్తి యాత్ర.. నారా లోకేష్ యువగళం ప్రారంభించి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా కావలి పట్టణం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామం 2 వేల కిలోమీటర్ల స్తూపం వరకు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర పాల్గొన్నారు. పార్టీ నాయకులతో కలిసి బ్రోచర్లు రిలీజ్ చేశారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆశాకిరణం మంత్రి నారా లోకేష్

### అంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు



అనంతపురం, (చైతన్యరథం): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారా లోకేశ్ పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, టీడీపీ సీనియర్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ప్రభుత్వాసుపత్రి వద్ద, బళ్లారి బైపాస్, రైల్వే స్టేషన్, గుత్తి రోడ్‌లోని అన్న క్యాంటీన్లలో ఉచిత అన్నదాన కార్యక్రమం ఎమ్మెల్యే దగ్గుపాటి సొంత ఖర్చులతో మూడు పూటలా ఉచిత భోజనంఅన్న క్యాంటీన్లలో భోజనాలు వడ్డించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ నారా లోకేష్ యువ గళం పాదయాత్ర రాష్ట్ర దశాదిశను మార్చిందన్నారు. రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు మంత్రి నారా లోకేష్ పరితపిస్తున్నారన్నారు. దావోస్‌లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పర్యటన సాగిస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచి మంత్రి నారా లోకేష్

### ప్రజలంతా ఆయనపై విశ్వాసంతో ఉన్నారన్న పరిటాల శ్రీరామ్




ధర్మవరం, (చైతన్యరథం): వినాశక పాలన నుంచి.. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న నాయకుడు మంత్రి నారా లోకేష్ అని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను భారీ స్థాయిలో నిర్వహించారు. ముందుగా నారా లోకేష్ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ పట్టణంలోని దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి కార్యాలయం వద్ద పేదలకు ఉచిత అల్పాహార విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. పార్టీ కార్యాలయంలో కూడా పెద్ద ఎత్తున వేడుకలు జరిగాయి. నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి మంత్రి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న అన్న క్యాంటీన్ వద్ద పరిటాల శ్రీరామ్ పేదల మధ్య లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, పేదలకు అన్నదానం చేశారు. అలాగే రెండు అన్న క్యాంటీన్లలో పేదలకు మిఠాయిలు పంచడంతో పాటు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఒక నాయకుని జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఇంత ఘనంగా జరుపుకుంటున్నారంటే ఆయన జనంలో ఎంత మంచి పేరు సంపాదించుకున్నారన్నది అర్థమవుతోందన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా టిడిపిని అధికారంలోకి తీసుకురావడంలో చాలా కీలకపాత్ర పోషించారని అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ పాత్ర ఎంతో ఉందన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని.. ఆయనతో పాటు కలిసి నడవడానికి రాష్ట్రంలో యువత అంతా సిద్ధంగా ఉందని శ్రీరామ్ అన్నారు.



# పరిటాల రవి 21వ వర్ధంతికి భారీ ఏర్పాట్లు

### వెంకటాపురంలో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, (చైతన్యరథం): మాజీ మంత్రి,టీడీపీ నాయకుడు స్వర్గీయ పరిటాల రవీంద్ర మరణించి 21 ఏళ్లు పూర్తయింది. 2005సం, జనవరి 24న ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురైన పరిటాల రవీంద్ర నేటికీ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచే ఉన్నారు. ప్రతి ఏటా ఆయన వర్ధంతి కార్యక్రమానికి వచ్చే అభిమాన సందోహం చూస్తే ఆయన పట్ల ప్రజలకు ఉన్న అభిమానం ఎలాంటిదో అర్థమవుతుంది. శనివారం రామగిరి మండలం వెంకటాపురంలో పరిటాల రవి 21వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందు కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఏర్పాట్లను పరిశీలించారు. బెంగళూరు నుంచి తెప్పించిన పూలతో పరిటాల ఘాట్ ను ప్రత్యేకంగా అలంకరింస్తారు. ప్రతి ఏటా వర్ధంతి రోజున అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. వేలాదిమందికి జరిగే ఈ అన్నదాన కార్యక్రమానికి సంబంధించిన వంటలు చేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సునీత తన కుటుంబ సభ్యులతో కలిసి పొయ్యి వెలిగించి ప్రారంభించారు. అనంతపురం జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు కూడా గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్‌కి ఎక్కడా అంతరాయం కలగకుండా పోలీసులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకున్నారు. శనివారం ఉదయం పరిటాల కుటుంబ సభ్యులు నివాళి అర్పించిన తర్వాత వర్ధంతికి సంబంధించిన కార్యక్రమాలు ప్రారంభమవుతాయి.



# ఘనంగా మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్సీ బీటీ నాయుడు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు తదితరులు

ఆదోని, (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా, మాజీ శాసనసభ్యుడు ఆదోని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరం శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి లోకేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న నాయకుడు ఆదోని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఏపీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, యువ నాయకులు భూపాల్ చౌదరి, యువ నాయకులు మారుతి నాయుడు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సూర్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ శారదా భాయ్, రంగస్వామి నాయుడు, రామస్వామి, శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామంజి, కర్నూల్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు బసవరాజు, రంగన్న పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, మండల అధ్యక్షులు శివప్ప, 1వ వార్డ్ కౌన్సిలర్ పార్వతి, లక్ష్మీనారాయణ, ఉమ్మి సలీం, అల్తాఫ్, అరిఫ్, జిందా శంకర్, కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ స్పోక్ పర్సన్ అంజనమ్మ, కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ట్రెజరర్ రవి, కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మధురి వీరేష్, నీలకంఠప్ప, వెంకటేష్, శ్రీనివాస్ ఆచారి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




ఒంగోలులో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

# నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి

### విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని



విజయవాడ, (చైతన్యరథం): నిరుపేద రోగులకి వైద్యం విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా, బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి పేద కుటుంబాలకు కొండంత అండగా నిలబడుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 8 లక్షల రూపాయల చెక్కును బాణావత్తు అశోక్ కుమార్ తండ్రి వెంగళరావుకు అందజేశారు. విసన్నపేట తండాకు చెందిన ఆశోక్‌కుమార్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ కార్య?క్రమంలో దూదేకుల ఫైన్నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న చెన్నుపాటి గాంధీ, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## దర్శి మినీ స్టేడియం పనులు పునః ప్రారంభం

దర్శి, చైతన్యరథం): పట్టణంలోని అద్దంకి రోడ్ లో మినీ స్టేడియం పనులను రూ.2.16 కోట్లు రూపాయలతో శుక్రవారం జిల్లా క్రీడా శాఖా అధికారి రాజేశ్వరితో కలిసి పునః ప్రారంభించిన దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. వారితో పాటు మాజీ శాసనసభ్యుడు నారపుశెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు కడియాల లలిత్ సాగర్ ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఐటీ, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.దర్శి నగరపాలక పంచాయతీని మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకొని సుందరమైన నగరంగా చేయాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తున్నామని ఆమె వివరించారు. అందుకు ముఖ్య మంత్రినారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు, క్రీడా శాఖా మంత్రి వర్యులు ఎం. రాంప్రసాద్ రెడ్డి, మున్సిపల్ శాఖ మాత్యులు నారాయణ గారి సహకారంతో దర్శి రూపురేఖలు మార్చాలన్న సంకల్పంతో ప్రయాణం సాగుతుందన్నారు.

# జననాయకుడి జన్మదిన వేళ 10వేల ఇళ్ల పట్టాలు

**●నారా లోకేష్ జన్మదిన వేడుకలతో దద్దరిల్లి మడకశిర గడ్డ**

**●లోకేష్ పుట్టినరోజు సందర్భంగా 10వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ**

**●జనజాతరను తలపించిన పట్టాల పంపిణీ కార్యక్రమం**

**●మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ జన్మదిన మహోత్సవం**

**●కార్యక్రమంలో పాల్గొన్న హీరో శివబాలాజీ, ఎంపీ పార్థసారథి, పట్టాభి, తిప్పేస్వామి, కలెక్టర్**





మడకశిర (చైతన్యరథం): రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలతో మడకశిర గడ్డ దద్దరిల్లింది. మడకశిర నియోజకవర్గంలో కనీవిని ఎరుగని రీతిలో లోకేష్ జన్మదిన వేడుకలను స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు శ్రీ సత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు నిర్వహించారు. లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకుని మడకశిర నియోజకవర్గవ్యాప్తంగా ఒకేసారి 10వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలను ఎం.ఎస్.రాజు అందించారు. ఈ కార్యక్రమంతో మడకశిర మొత్తం ఒక జనజాతర జరుగుతున్న విధంగా మారింది. కార్యక్రమంలో నియోజకవర్గవ్యాప్తంగా 5 మండలాల నుండి సుమారు 13వేలకు పైగా జనం జనజాతరను తలపించేలా హాజరై మంత్రి నారా లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. 10వేల మంది పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీకి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి శ్రీకారం చుట్టారు. అర్హులకు ఇళ్ల పట్టాలు అందించి వారి ముఖాల్లో ఆనందాన్ని నింపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ... నా మడకశిర కుటుంబ సభ్యులకు, ఈనాటి ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, అధికారులకు నా నమస్కారాలు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రివర్యులు, నా ఆత్మీయ సోదరులు, నా వెనుక ఉండి, వెన్నుతట్టి ప్రోత్సహిస్తూ....నీకు నేనున్నా ధైర్యంగా ప్రజలకు సేవలు అందించి అని చెప్పి ప్రోత్సహిస్తున్న మన యువనేత, ద యంగ్ అండ్ డైనమిక్ లీడర్, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీ నారా లోకేష్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. నాయకులు చాలా మంది పుడతారు, చనిపోతారు. వారిలో కొందరు మాత్రమే పేద ప్రజల కోసం పుడతారు...పేదవారి అభ్యున్నతి కోసం కృషి చేస్తారు...పేదవారిని ప్రపంచంలో అగ్రస్థానంలోకి తీసుకెళ్లడానికి పరితపిస్తారు. అలాంటి నాయకుల్లో మన యువనాయకులు శ్రీ నారా లోకేష్ గారు కూడా ఉన్నారని చెప్పడానికి గర్వపడుతున్నాను. మడకశిర నియోజకవర్గం గతంలో ఎన్నడూ కనీవిని ఎరుగని రీతిలో ఒకేసారి 10వేల మందికి ఇళ్లపట్టాలు ఇచ్చిన చరిత్ర లేదు.

**లోకేష్ స్ఫూర్తితో 10వేల మందికి ఇళ్లపట్టాలు**

మన యువనేత నారా లోకేష్ స్ఫూర్తితో, ఆయన సహాయసహకారాలతో, దశాబ్ధాల తరబడి ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్న మన నియోజకవర్గ ప్రజల కళ్లల్లో ఆనందం నింపాలని అధికారులందరినీ సమన్వయం చేసి ఈరోజు ఒక చరిత్ర సృష్టించేవిధంగా 10వేల మందికి ఒకేసారి ఇళ్లపట్టాలు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. నేను తెలుగుదేశంపార్టీలో చేరిన దగ్గర నుండి నేను ఏ కార్యక్రమం చేపట్టినా రాజు.... నీకు నేనున్నా.... ధైర్యంగా వెళ్లు అని నాకు అన్నివిధాలా అండగా ఉన్న నా అన్న నారా లోకేష్ అన్న పుట్టిన రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహించే అదృష్టాన్ని కల్పించిన ఆ కలియుగ ప్రత్యక్షదైవం వెంకటేశ్వరస్వామివారికి నేను సదా రుణపడి ఉంటాను.

**వైసీపీ నన్ను చంపాలని చూస్తే లోకేష్ అన్న కంటికి రెప్పలా నన్ను కాపాడారు**

వైసీపీ ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా నేను పోరాడితే....జగన్మోహన్ రెడ్డి నన్ను పోలీసులతో అరెస్టు చేయించి ఎన్‌కౌంటర్‌లో చంపించాలని చూస్తే.... లోకేష్ అన్న నన్ను కంటికి రెప్పలాగా కాపాడి ఈరోజున మీ మధ్యలో నిలబడేలా చేశారు. మీ అందరికీ తెలుసు..... గత వైసీపీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి, అక్కడ ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండా....కనీస వసతులు ఇవ్వకుండా....ఇళ్ల పట్టాల పేరుతో ప్రజాధనాన్ని ఎలా లూటీ చేశారో మీరందరూ చూశారు. వైసీపీ నేతలు గత ఐదేళ్ల పాలనలో తమ జేబులు నింపుకునే కార్యక్రమాలు చేశారే తప్ప...పేదలకు ఉపయోగపడే ఒక్కపని చేయలేదు.

**చంద్రబాబు, లోకేష్ 18రోజుల ముందు మడకశిర పంపించి నన్ను ఎమ్మెల్యేని చేశారు**

2024 ఎన్నికల ముందు కేవలం 18రోజుల ముందు నా చేతిలో బీఫారం పెట్టి రాజు... నువ్వు మడకశిరకు వెళ్లు... అక్కడ నీ అవసరం చాలా ఉంది.... అక్కడ తిప్పేస్వామి అన్నీ చూసుకుంటారు....మడకశిర ప్రజలకు నువ్వు అండగా నిలబడాల్సిన సమయం వచ్చింది. అక్కడి ప్రజలు నిన్ను భుజానికి ఎత్తుకుంటారు అని చెప్పి నా దైవం నారా చంద్రబాబునాయుడు, నా అన్న నారా లోకేష్ నన్ను ఆశీర్వదించి, వెన్నుతట్టి మీ దగ్గరకు పంపిచారు. ఈ రాష్ట్రంలో కేవలం 18రోజుల ముందు వచ్చిన వ్యక్తి ఎమ్మెల్యేగా గెలుపొందిన చరిత్ర బహుశా ఇదే ప్రప్రథమం కావొచ్చు. నన్ను మీ ఎమ్మెల్యేగా నిలబెట్టుకున్నారు....నేను మీ సేవకుడిగా మారాను.... మీ ఇంటి బిడ్డగా మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటున్నాను.... మీరు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేస్తున్నాను. మీకు ఏ కష్టం వచ్చినా ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నాను. మీ ప్రతి అవసరాన్ని తెలుసుకుని ఏది అవసరమో అది చేస్తున్నాను. దానిలో భాగమే ఈరోజున ఈ ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమం.

**గత పాలకులు మడకశిరను స్వార్థానికి అడ్డుపెట్టుకున్నారు... అభివృద్ధి మరిచారు**

మడకశిర నియోజకవర్గంలో చాలామంది గతంలో మంత్రులుగా పనిచేశారు. తమ పార్టీ అధినేతల వద్ద పరపతి ఉన్నవారు ఎమ్మెల్యేలుగా పనిచేశారు. కానీ ఏ ఒక్కరూ మన ఇబ్బందులు, సమస్యలు, కష్టాలు, కన్నీళ్లను పట్టించుకోలేదు. మడకశిరను వాళ్ల రాజకీయ భవిష్యత్తుకోసం అడ్డుపెట్టుకున్నారు. మిమ్మల్ని కేవలం ఓటుబ్యాంకులా చూశారు... మిమ్మల్ని ఓటర్లుగా భావించారు.అందుకే ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే మీ దగ్గరకు వచ్చారు. కానీ నేను అలా కాదు..... మడకశిరను నా కుటుంబంగా భావించాను. నా పెద్దన్న గుండుమల తిప్పేస్వామి మార్గదర్శకంలో మడకశిర ప్రజల మనసుల్లో చోటు సంపాదించుకున్నాను. నేను ఎమ్మెల్యేగా కాకుండా... మీ ఇంటి బిడ్డగా మారాను. మీరంతా నా కుటుంబ సభ్యుల్లా భావించాను. అందుకే.....ఈరోజు మీ ప్రతి అవసరాన్ని తీర్చగలుగుతున్నాను.

**20నెలల్లో మడకశిర రూపురేఖలు మార్చేశాం.... ఇంకా అభివృద్ధి చేస్తా**

నేను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఈ 20నెలల్లో మడకశిర రూపురేఖలు మార్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నాను. ముఖ్యమంత్రి చంద్రబాబు, నా అన్న, మంత్రి నారా లోకేష్‌తో అనేకసార్లు కలిసి మన సమస్యలు వివరించి...అభివృద్ధి పనులకు కావాల్సిన అనుమతులు, నిధులు తెచ్చి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాను. మన బిడ్డలకు బంగారు భవిష్యత్తును నిర్మించేలా ఒక కార్మికుడిలా, ఒక కర్షకుడిలా కష్టపడుతున్నాను.

**మడకశిర అభివృద్ధికి సహకరిస్తున్న చంద్రబాబు, లోకేష్, తిప్పేస్వామి అన్నకి నా ధన్యవాదాలు**

మన నియోజకవర్గ అభివృద్ధి కోసం సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకి, నా అన్న లోకేష్ అన్నకి, మంత్రులకు, అధికారులకు, మరిముఖ్యంగా నా అన్న గుండుమల తిప్పేస్వామి అన్నకి నా హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు. భవిష్యత్తులో కూడా నా ఆరాధ్యదైవం చంద్రబాబు ఆశీర్వాదంతో....నా అన్న లోకేష్ ప్రోత్సాహంతో.... మన మడకశిరను అభివృద్ధి చేస్తాం....మన మడకశిర ప్రపంచానికి పరిచయం చేస్తా....మన మడకశిర గడ్డను ప్రపంచం గుర్తించేలా ముందుకు తీసుకెళ్తా అని మీకు మనవిచేస్తున్నాను. మరొక్కసారి నా అన్న లోకేష్ అన్నకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని ఎం.ఎస్.రాజు అన్నారు.

**హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ.....** మడకశిర నియోజకవర్గాన్ని గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారు పూర్తిగా గాలికొదిలేశారు. అభివృద్ధికి మడకశిరను దూరంగా పెట్టారు. ఎం.ఎస్.రాజు ఎమ్మెల్యే అయ్యాక మడకశిర అభివృద్ధిపై పూర్తిగా దృష్టిపెట్టారు. నియోజకవర్గంలో యువతకు మంచి ఉపాధి, ఉద్యోగావకాశాలు అందించాలని అనునిత్యం తాపత్రయపడుతున్నారు. కేవలం 20నెలల్లోనే దశాబ్ధాల తరబడి పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తిచేశారు. ఎంపీ నిధులను కూడా పెద్దఎత్తున నన్ను పీడించి తీసుకొచ్చి నియోజకవర్గాన్ని బాగా అభివృద్ధి చేశారు. గత 20సంవత్సరాలలో జరగని అభివృద్ధిని ఎం.ఎస్.రాజు కేవలం 20నెలల్లోనే చేసి చూపించారు. నియోజకవర్గంలో ఒకేసారి 10వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం ఒక సరికొత్త చరిత్ర. ఇలాంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని, అధికారులను సమన్వయం చేసుకుని, లబ్ధిదారులందరి వివరాలు తీసుకుని, వారికి పట్టాలు ఇచ్చి నేడు పట్టాలు తీసుకున్నవారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు.

**స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ.....** మడకశిర ప్రజలు సరైన వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు. నియోజకవర్గానికి ఏదికావాలన్నా వెంటనే రెక్కలు కట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వద్దకు వచ్చేస్తారు. నియోజకవర్గ సమస్యలన్నీ వారికి వివరించి ఆ పనులు అయ్యేవరకు వారిని ఎం.ఎస్.రాజు వదిలిపెట్టారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుండి కూడా అవసరమైన సహాయసహకారాలు నన్ను కూడా అందించాలని గతంలో అడిగారు. నా వంతు మడకశిర కోసం సహాయ సహకారాలు అందిస్తాను. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో లోకేష్‌కి ఎం.ఎస్.రాజు రక్షణ కవచంగా నిలబడ్డారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జగన్ దుర్మార్గపు పాలనపై గొంతెత్తి పోరాడారు.

**సినీ హీరో శివబాలాజీ మాట్లాడుతూ.....** మడకశిర నియోజకవర్గంలో ఈరోజు ఒక పెద్ద జాతరను చూశాను అనే భావం కలుగుతోంది. శివరాత్రి, నవరాత్రులను తలపించేలా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఇక్కడ ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి నిర్వహించడం, ఈ కార్యక్రమానికి నేను ముఖ్యఅతిథిగా హాజరవ్వడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈరోజు 10వేల మందికి ఇళ్లపట్టాలు ఇచ్చే గొప్ప కార్యక్రమంలో నేను కూడా భాగస్వామ్యం కావడం నా పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నాను. ఎం.ఎస్.రాజు భవిష్యత్తులో మరిన్ని గొప్ప కార్యక్రమాలు చేయాలని, ఈ అభివృద్ధిలో మేము కూడా భాగస్వాములుగా ఉండాలని ఆశిస్తున్నాను అని అన్నారు.

**మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ....** మడకశిర నియోజకవర్గానికి కేవలం 18రోజుల ముందు ఎం.ఎస్.రాజుని చంద్రబాబుగారు, లోకేష్ పంపించారు. అతి తక్కువ సమయంలో నియోజకవర్గం మొత్తం ఏ విధంగా తిరిగామో మాకు తెలుసు. ఎం.ఎస్.రాజు కూడా నియోజకవర్గంలో అతి తక్కువ సమయంలో ప్రజల మనసులు గెలుచుకున్నారు. నేడు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల సమస్యలను శరవేగంగా పరిష్కరిస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎం.ఎస్.రాజు ఒక ధైర్యంగా నిలిచారు. నియోజకవర్గాన్ని చాలా బాగా అభివృద్ధి చేస్తున్నారు. అధికారులు, నాయకులు, కార్యకర్తలను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ పనులను పరుగులు పెట్టిస్తున్నారు. భవిష్యత్తులో మడకశిర మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాను అని తిప్పేస్వామి అన్నారు.

**శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ.....** మడకశిర నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి జిల్లాలోని నియోజకవర్గాలన్నీ మడకశిరవైపే చూస్తున్నాయి. మడకశిరతో పోటీపడాలని ఇతర నియోజకవర్గాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు 10మంది నియోజకవర్గ ప్రజల్లో ఉంటే గుర్తు పట్టలేని విధంగా ప్రజల్లో కలిసిపోతారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటిని పరిష్కరించాలంటూ మాపై చాలా ఒత్తిడి చేస్తారు, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నారు. 10వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చే అంశంపై మా అధికారులను ఎమ్మెల్యే రాజు, తిప్పేస్వామి పరుగులు పెట్టించారు.

ఈ కార్యక్రమంలో వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, నియోజకవర్గ 5 మండలాల అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు, 5 మండలాల అధికారులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నియోజకవర్గవ్యాప్తంగా భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు.



చైతన్యరథం

# కేరళలో మార్పు అనివార్యం : ప్రధాని మోదీ



## నమ్మకంతో చేతులు కలపాలని ప్రజలకు పిలుపు

కేరళలో మార్పు అనివార్యమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. గుజరాత్‌లో భాజపా విజయం ఒక నగరం నుండే ప్రారంభమైందని.. ఇదే సీన్ కేరళలో కూడా రిపీట్ అవుతుందని అన్నారు. ఇటీవల నగరంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామన్నారు. 'రాబోయే ఎన్నికలు రాష్ట్ర పరిస్థితులను మార్చేస్తాయి. ఇప్పటివరకు మీరు రెండువైపులా (ఎల్డీఎఫ్–యూడీఎఫ్లను ఉద్దేశిస్తూ) మాత్రమే చూశారు. అవి రాష్ట్రాన్ని నాశనం చేశాయి. మూడోవైపు ఉంది. అది అభివృద్ధి, సుపరిపాలనను అందిస్తుంది. అదే భాజపా, ఎల్డీఎఫ్, యూడీఎఫ్‌లకు వేర్వేరు జెండాలు ఉన్నప్పటికీ, వాటి అజెండా ఒక్కటే అదే అవినీతి, జవాబుదారీతనం లేకపోవడం. ఇప్పుడు ప్రజల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వం అవసరం, ఆ పని మేం చేస్తాం' అని మోదీ అన్నారు. కేరళ ప్రజలు భాజపాపై నమ్మకం ఉంచి తమతో చేతులు కలపాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శబరిమల ఆలయంలో బంగారు చోరీ గురించి ఆయన ప్రస్తావించారు. దీనిపై విచారణ జరిగేలా చూడటం 'మోదీ గ్యారెంటీ' అని పేర్కొన్నారు.



# జోరువానలోనూ భారత సైనికుల కవాతు

## దేశభక్తి గీతాలతో మార్మోగిన కర్తవ్యపథ్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా దిల్లీలో పరేడ్ కోసం త్రివిధ దళాలు సిద్ధమవుతున్నాయి. ఇందుకోసం కర్తవ్యపథ్‌లో భారీ సన్నాహకాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఉరుములతోకూడిన వర్షం కురుస్తున్నప్పటికీ సైన్యం మాత్రం కవాతును కొనసాగించింది. తడిసిన యూనిఫాం బూట్లతోనే సైనిక బృందాలు సాధన చేయడం గమనార్హం. దిల్లీలో జనవరి 26న జరిగే పరేడ్ కోసం ఆయా విభాగాలు సన్నాహక ప్రదర్శన నిర్వహించాయి. ఈ క్రమంలో వర్షం కారణంగా ఆ మార్గం జారుడుగా మారినప్పటికీ, సైనిక బృందాలు కవాతును ఫుల్ జోష్ కొనసాగించాయి. గుర్రాలు, ట్యాంకర్లు సహా ఆయా బృందాలు వర్షాన్ని లెక్కచేయకుండా ముందుకు సాగాయి. ఇలా వివిధ ఆర్మీ కంటింజెంట్లు కవాతు చేస్తుండగా.... ఆ ప్రాంతమంతా దేశభక్తి గీతాలతో మారుమోగిపోయింది.

### పరేడ్‌లో ఈయూ కంటింజెంట్..!

ఈసారి గణతంత్ర దినోత్సవాలకు ఐరోపా సమాఖ్య (ఈయూ) నేతలు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి సైనిక బృందాలు కవాతులో పాల్గొననున్నాయి. అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్లతో విరుచుకుపడుతున్న వేళ ఐరోపా నేతల భారత పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

### పాఠశాలలకు బాంబు బెదిరింపులు

పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం కలకలం సృష్టిస్తోంది. నోయిడాలోని శివనాడార్ స్కూల్‌తో సహా అహ్మదాబాద్‌లోని పలు పాఠశాలలకు ఈ బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. ఇటు నోయిడా స్కూల్‌కు కూడా బెదిరింపు మెయిల్ అందిన వెంటనే విద్యార్థులను పాఠశాల నుంచి బయటకు పంపించారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు ప్రారంభించాయి. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని ఇప్పటివరకు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని పోలీసులు తెలిపారు. మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు.

## అడ్డదారిలో మెడికల్ సీటు కోసం...


# కాలు నరికేసుకుని చిక్కుల్లో పడిన యువకుడు



డాక్టర్ కావాలని కలలు కనే విద్యార్థులు.. వాటిని సాకారం చేసుకునేందుకు కృషి, పట్టుదలతో ప్రయత్నిస్తారు కానీ, ఉత్తర్ ప్రదేశకు చెందిన ఓ విద్యార్థి మాత్రం వక్రమార్గాన్ని ఎంచుకున్నాడు. రెండు సార్లు నీట్ ప్రవేశ పరీక్ష రాసి విఫలమైన అతడు, దివ్యాంగుల కోటాలో తేలికగా సీటు పొందవచ్చని భావించి తీవ్ర చర్యకు దిగాడు. ఇందుకోసం తన పాదాన్నే నరుక్కున్నాడు. చివరకు అతడి ప్రయత్నం బెడిసికొట్టడంతో పోలీసుల కేసు ఎదుర్కొనే పరిస్థితి వచ్చింది. ఉత్తర ప్రదేశ్లోని జోన్‌పూర్‌కు చెందిన సూరజ్ భాస్కర్ (31) ఇటీవల తీవ్రంగా గాయపడ్డాడు. గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి పారిపోయారని, పాదం తెగిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడని అతడి సోదరుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులకు, సూరజ్ ఇచ్చిన వాంగ్మూలంలో అనేక లోపాలు కనిపించాయి. అతడి ఫోటోను పరిశీలించగా అందులో ఓ మహిళ నంబర్ తొలగించి ఉండటం మరిన్ని అనుమానాలకు తావిచ్చింది. అతడి డైరీలోనూ "2026లో నేను డాక్టర్ అవుతాను" అని రాసి ఉండడంతో ఆ దిశగా దర్యాప్తు కొనసాగించిన అధికారులకు షాకింగ్ విషయం తెలిసింది. వైద్య విద్య ప్రవేశ పరీక్ష ను రెండు సార్లు రాసిన సూరజ్. అర్హత సాధించలేకపోయాడు. దీంతో తీవ్ర ఒత్తిడికి లోనై ఎలాగైనా సీటు పొందాలని భావించాడు. దివ్యాంగుల కోటాలో తేలికగా సీటు సాధించవచ్చని అనుకున్నాడు. ఇందుకోసం ఓ పాదాన్ని తొలగించుకున్నాడు. ప్రమాదంలో ఇదంతా జరిగిందని నమ్మించేందుకు గుర్తుతెలియని దుండగులు దాడి చేశారనే కట్టుకథ చెప్పినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో అతడిపై ఏయే సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలనే దానిపై న్యాయ సలహా తీసుకుంటున్నట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం అతడు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# ట్రాఫిక్ చట్రంలో ఉద్యాననగరం విలవిల

## ప్రపంచ రద్దీ నగరాల సరసన చేరిన బెంగళూరు



బెంగళూరు నగరం ప్రపంచ అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటిగా వార్తల్లోకెక్కింది. ఏటా ప్రపంచ మెట్రో నగరాల్లో ట్రాఫిక్‌కు సమీక్షించే నెదర్లాండ్స్‌కు చెందిన లొకేషన్ టెక్నాలజీ సంస్థ 'టామ్ ఇండెక్స్- 3025' ఈ ఏడాది వివరాలను వెల్లడించింది. ఈ సూచీలో ప్రపంచంలోనే అత్యంత ట్రాఫిక్ రద్దీ ఉండే నగరాల్లో మెక్సికో తొలి స్థానంలో ఉండగా, బెంగళూరు రెండో స్థానంలో నిలిచింది. పుణె 3వ స్థానంలో, ముంబయి 18, ఢిల్లీ 23, కోల్కతా 29, జైపూర్ 30, చెన్నై 32, హైదరాబాద్ 47వ స్థానంలో నిలిచాయి. 2024లో మూడో స్థానంలో ఉన్న బెంగళూరు, ఏడాదిలోనే రెండో స్థానానికి వచ్చేయడం ఇక్కడ పెరుగుతున్న ట్రాఫిక్ తీవ్రతకు నిదర్శనం. టామ్‌టామ్ సూచీ ప్రకారం బెంగళూరు అత్యంత నెమ్మదిగా రాకపోకలు సాగే ఆసియా నగరాల్లో ఒకటి. ఇక్కడ రద్దీ సమయంలో గంటకు ప్రయాణించే దూరం 16.6 కిలోమీటర్లకు మించడం లేదు. ఉదయం ఈ దూరం గంటకు 14.6 కిలోమీటర్లు పడిపోగా సాయంత్రానికి కేవలం 13.2 కిలోమీటర్లు మాత్రమే ప్రయాణించే వీలుంది. భారత మెట్రో నగరాల సగటు ప్రయాణ వేగం గంటకు 21.9 కిలోమీటర్లు కావడం గమనార్హం.

పెరుగుతున్న నగర జనసంఖ్యకు అనుగుణంగా రోడ్లు విస్తరించలేదు. కోటిన్నరకు చేరిన నగర జనసంఖ్యకు దాదాపు సమానంగా ప్రైవేటు వాహనాలు రోడ్లపై పరుగులు తీస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ నియంత్రణ ప్రభుత్వానికి సవాలుగా మారింది. బస్సులు, మెట్రో వ్యవస్థల ద్వారానే నగర ట్రాఫిక్ నియంత్రణ సాధ్యమని నిపుణుల అభిప్రాయం.



# పెరోల్‌పై ప్రేమఖైదీలపెళ్లి

హత్యానేరం కేసులో జైలుశిక్ష అనుభవిస్తున్న ఇద్దరు ఖైదీల మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్న జంట ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లింది. వారి అభ్యర్థనకు కోర్టు అంగీకరించడంతో పెరోల్‌పై బయటకు వచ్చినవారు ఒకటవుతున్నారు. ఇంతకీ విషయం ఏంటంటే రేటింగ్ యాప్‌లలలో పరిచయమైన వ్యక్తిని హత్య చేసిన కేసులో దోషిగా తేలిన ప్రియాసేథ్ అనే యువతి 2018 నుంచి జైపుర్లోని సంగనేర్ ఓపెన్ జైల్లో శిక్ష అనుభవిస్తోంది. పదుగురిని హత్య చేసిన కేసులో దోషిగా తేలిన హనుమాన్ ప్రసాద్ అదే జైల్లో 2017 నుంచి శిక్ష అనుభవిస్తున్నాడు. ఆరు నెలల క్రితం వీరి మధ్య ప్రేమ చిగురించింది. పెళ్లితో ఒక్కటవ్వాలని నిర్ణయించుకున్నారు. తాము వివాహం చేసుకోవడానికి పెరోల్ ఇవ్వాల్సిందిగా రాజస్థాన్ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో న్యాయస్థానం 15 రోజుల అత్యవసర పెరోల్ ఇచ్చింది. ప్రస్తుతం పెరోల్‌పై బయటకు వచ్చిన ఈ జంట రాజస్థాన్లోని అల్వార్లో వివాహం చేసుకుంటోంది.

ఏ కేసుల్లో జైలుకెళ్లారంటే....

తన ప్రేమికుడు చేసిన అప్పును తీర్చడానికి పథకం వేసిన ప్రియ డేటింగ్ యాప్లో పరిచయమైన ఓ యువకుడిని ఇంటికి పిలిచి, కిడ్నాప్ చేసింది. అనంతరం ఆమె ప్రియుడు, మరో స్నేహితుడితో కలిసి బాధితుడి తండ్రికి ఫోన్ చేసి రూ. 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేసింది. అతడు రూ.3 లక్షలు మాత్రమే ఇచ్చాడు. యువకుడిని విడుదల చేస్తే ఈ విషయం ఎక్కడ బయటపడుతుందనే భయంతో అతడిని హత్య చేశారు. ఆ మృతదేహాన్ని సూట్ కేసులో పెట్టి కొండ ప్రాంతంలో పడేశారు. మృతదేహాన్ని కనుగొన్న పోలీసులు దర్యాప్తులో భాగంగా ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. హనుమాన్ ప్రసాద్ ఓ వివాహితతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు. వారి బంధానికి అడ్డొస్తున్నారనే కోపంతో మహిళ భర్తను, పిల్లలను వారితో కలిసి ఉంటున్న మరో బంధువును వేట కొడవలితో నరికి చంపాడు. ఈ కేసులో సదరు మహిళను, హనుమాన్ ప్రసాద్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

# చెలరేగిన సూర్య, ఇషాన్

## రెండో టీ 20లోనూ భారత్ ఘన విజయం - ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి



న్యూజిలాండ్‌తో రెండో టీ 20లో భారత్ ఘన విజయం సాధించింది. ఐదు టీ20ల సిరీస్లో భాగంగా రాయపూర్ వేదికగా శుక్రవారం జరిగిన రెండో మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. 209 పరుగుల భారీ లక్ష్యాన్ని 15.2 ఓవర్లలో ఛేదించింది. ఇషాన్ కిషన్ (76; 32 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సులు), సూర్యకుమార్ యాదవ్ (82 నాటౌట్; 37 బంతుల్లో 9 ఫోర్లు,4 సిక్సులు) అర్ధశతకాలతో చెలరేగారు. 468 రోజుల తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ టీ20ల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. చివర్లో శివమ్ దూబే (36 నాటౌట్,18 బంతుల్లో ఒక 4, 3 సిక్సులు) మెరుపులు మెరిపించాడు.

**ఆరంభంలో తడబాటు**

లక్ష్య ఛేదనకు దిగిన టీమ్ ఇండియా ప్రారంభంలో తడబడింది. రెండు ఓవర్లలోపే ఓపెనర్లు సంజు శాంసన్ (6), అభిషేక్ శర్మ (0) పెవిలియన్‌కు చేరారు. హెన్రీ వేసిన తొలి ఓవర్ ఐదో బంతికి షాట్ ఆడిన శాంసన్.. రచిన్ రవీంద్ర చేతికి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. స్వల్ప వ్యవధిలోనే డఫీ బౌలింగ్లో కాన్వేకు క్యాచ్ ఇచ్చి అభిషేక్ శర్మ డకౌట్‌గా వెనుదిరిగాడు. దీంతో భారత్ ఒక్కసారిగా ఒత్తిడిలో పడింది. అయితే, తొలి డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్, రెండో డౌన్‌లో వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ న్యూజిలాండ్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. క్రీజులో నిలదొక్కుకుంటూ.. ఫోర్లు, సిక్సర్లతో పరుగుల మోత మోగించారు. కేవలం 21 బంతుల్లోనే ఇషాన్ కిషన్ అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. జట్టు స్కోరు 128 పరుగుల వద్ద సోధి బౌలింగ్లో హెన్రీకి క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్ దూబెతో కలిసి సూర్యకుమార్ యాదవ్ లక్ష్యాన్ని పూర్తి చేశాడు. న్యూజిలాండ్ బౌలర్లలో హెన్రీ, డఫీ, సోధి తలో వికెట్ తీశారు.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కివీస్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది. మిచెల్ శాంట్నర్ (47 నాటౌట్) రాణించాడు. ఓపెనర్లు సీఫర్ట్(24), కాన్వే(19) దూకుడుగా ఆడారు. 4, 5 ఓవర్లలో వారిద్దరూ ఔటయ్యారు. ఆ తర్వాత వచ్చిన రవీంద్ర(44) నిలకడగా ఆడినా.. కుల్దీప్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఫిలిప్స్ (19), మిచెల్(18), చాప్మన్(10) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. భారత బౌలర్లలో కుల్‌దీప్ 2.. హార్దిక్, హర్షిత్, వరుణ్, దూబె తలో వికెట్ తీశారు. తాజా విజయంతో ఐదు టీ20ల సిరీస్లో భారత్ 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. గువాహటి వేదికగా ఆదివారం మూడో టీ20 జరగనుంది.




## ఈడెన్‌లో సౌకర్యాలు సంతృప్తికరం



ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికగా టీ20 ప్రపంచ కప్ 2026 ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ టోర్నీలో ఎక్కువ శాతం మ్యాచులు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియం వేదికగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఐసీసీ, బీసీసీఐకి చెందిన ఉమ్మడి తనిఖీ బృందం తాజాగా ఈడెన్ గార్డెన్స్‌ను సందర్శించింది. స్టేడియంలోని సౌకర్యాలు, పిచ్‌ను పరిశీలించిన ఐసీసీ.. ఈడెన్స్ గార్డెన్స్‌కు 'సంతృప్తికరం' అనే రేటింగ్ ఇచ్చింది. 'ఐసీసీ అధికారుల బృందం ఈడెన్ గార్డెన్స్‌ను సందర్శించింది. కార్పొరేట్ బాక్స్‌లను పరిశీలించి సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేసింది. మెగా టోర్నీని విజయవంతంగా నిర్వహించేందుకు ఐసీసీ ఆసక్తిగా ఎదురు చూస్తోందని క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ వెల్లడించింది. ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో గ్రూప్ స్టేజిలో మొత్తం ఐదు మ్యాచులు జరగనున్నాయి. మూడు ప్రారంభ మ్యాచుల్లో.. ఒక టీ20 ఈ మైదానం వేదికగానే జరగనుంది. పాకిస్తాన్ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలో జరగనున్నాయి. ఆ జట్టు ఫలితాల ఆధారంగా.. సూపర్ 8, సెమీ ఫైనల్ మ్యాచ్‌లు కూడా ఈడెన్ గార్డెన్స్‌లోనే నిర్వహించే అవకాశముంది.

## బంగ్లా నిర్ణయంపై బీసీసీఐ అధ్యక్షుడు నో కామెంట్




భద్రత కారణాలను సాకుగా చూపుతూ తమ జట్టును టీ20 వరల్డ్ కప్ -2026 లో పాల్గొనేందుకు భారత్‌కు పంపబోమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ (బీసీబీ) తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. ఇండియాలో షెడ్యూలైన తమ మ్యాచుల్ని శ్రీలంకకు తరలించాలన్న బంగ్లా అభ్యర్ధనను ఐసీసీ తిరస్కరించిన వేళ బీసీబీ ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ అంశంపై స్పందించేందుకు బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ నిరాకరించారు. రాయపూర్‌లోని స్వామి వివేకానంద విమానాశ్రయంలో శుక్రవారం ఆయనను విలేకరులు చుట్టుముట్టి బంగ్లా నిర్ణయంపై స్పందించాలని కోరారు. అయితే బంగ్లా విషయంపై మాట్లాడటానికి మన్హాస్ నిరాకరించారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి ఆయన ఆసక్తి చూపలేదు. సున్నితంగా తిరస్కరిస్తూ.. విమానాశ్రయం బయట తన కోసం సిద్ధంగా ఉన్న కారులో ఆయన అక్కడినుంచి వెళ్లిపోయారు.

### టీ 20 వరల్డ్‌కప్ నుంచి వైదొలగితే..

## బంగ్లాకు భారీ నష్టం?




ఐసీసీ టీ 20 వరల్డ్‌కప్ టోర్నమెంట్ నుంచి వైదొలగితే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు ఆర్థికంగా భారీ నష్టం జరగటం ఖాయం. టీ20 వరల్డ్ కప్-2026లో భాగంగా మ్యాచ్‌లు ఆడేందుకు తమ జట్టు ఇండియాకు రాబోదని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ (బీసీబీ) ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్‌లో తమ ఆటగాళ్లకు భద్రత ఉండదని, తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని ఐసీసీకి బంగ్లా ప్రతిపాదన చేసింది. ఈ టోర్నీ ప్రారంభానికి తక్కువ సమయం ఉండటంతో వేదికలు మార్చడం అసాధ్యమంటూ బీసీబీ ప్రతిపాదనను ఐసీసీ తిరస్కరించింది. బంగ్లాదేశ్ కూడా తమ నిర్ణయంలో మార్పులేదని స్పష్టం చేసింది. తమ పట్ల ఐసీసీ ఏదైనా అద్భుత నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు బీసీబీ తెలిపింది.


ఇదిలా ఉండగా.. ఒకవేళ ఐసీసీ టీ20 ప్రపంచకప్ నుంచి బంగ్లాదేశ్ వైదొలిగితే ఆ దేశ క్రికెట్ బోర్డుకు భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది. కొన్ని మీడియా కథనాల ప్రకారం.. బంగ్లా జట్టు టోర్నీలో ఆడకుంటే.. 27 మిలియన్ డాలర్ల(భారత కరెన్సీలో సుమారు రూ.240 కోట్లు) వరకు నష్టపోయే అవకాశముంది. బ్రాడ్‌కాస్ట్, స్పాన్సర్‌షిప్ రూపంలో వారికి రావాల్సిన ఏడాది ఆదాయంలో దాదాపు 60 శాతం కోల్పోవచ్చని నివేదికలు చెబుతున్నాయి. ఇది ఆ దేశ క్రికెట్ బోర్డ్ కార్యకలాపాలను తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశముంది. అలాగే ప్రపంచకప్ లాంటి పెద్ద టోర్నీని బంగ్లా బహిష్కరిస్తే.. ఆ జట్టు స్పాన్సర్లు సైతం వైదొలిగే అవకాశాలున్నాయి. బంగ్లాదేశ్ తాజా నిర్ణయంతో ఆగస్ట్, సెప్టెంబర్‌లో భారత్‌తో జరగాల్సిన ద్వైపాక్షిక సిరీస్ కూడా రద్దు కానుంది.ఇది బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డును ఆర్థికంగా మరింత దెబ్బ తీయనుంది. అయితే బంగ్లా ఆటగాళ్లకు భారత్‌లో క్రికెట్ ఆడాలని ఉందని, ఆ దేశ ప్రభుత్వం, బీసీబీ నిర్ణయంతో వారు ఒకింత అసంతృప్తితో ఉన్నారని వార్తలు వస్తున్నాయి. ఏదేమైనా భావోద్వేగంతో బీసీబీ తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రక తప్పిదంలా మారే ప్రమాదముందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది ఆ దేశ క్రికెట్ తిరోగమనానికి కారణం కానుందంటున్నారు. మరోవైపు.. ప్రపంచ కప్-2026లో బంగ్లాదేశ్ ఆడకుంటే.. ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్ వరల్డ్ కప్ ఆడనుంది. త్వరలోనే ఈ విషయంపై ఐసీసీ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. కాగా టీ20 వరల్డ్ కప్‌లో బంగ్లా జట్టు స్థానంలో స్కాట్లాండ్ ఆడనుందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ విషయమై స్పందించేందుకు స్కాట్లాండ్ క్రికెట్ కమ్యూనికేషన్ హెడ్ ఛార్లెస్ పీటర్సన్ నిరాకరించాడు. ప్రస్తుత పరిస్థితులపై ఏమీ మాట్లాడలేమని, ఏదైనా సమాచారముంటే తామే అధికారికంగా తమ వెబ్‌సైట్‌లో ప్రకటన విడుదల చేస్తామని ఆయన తెలిపారు. ఇక బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తీరుపై ఆదేశ క్రికెట్ అభిమానులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## చెలరేగిన ఆసీస్ బౌలర్ విల్ బైరోమ్

**- 58 పరుగులకే కుప్పకూలిన శ్రీలంక**

**- 9 వికెట్లతో ఆస్ట్రేలియా ఘన విజయం**

**- అండర్-19 ప్రపంచకప్**




అండర్-19 ప్రపంచకప్‌లో శుక్రవారం శ్రీలంకతో జరిగిన మ్యాచ్ లో ఆస్ట్రేలియా తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆసీస్ పేసర్ విల్ బైరోమ్ ధాటికి లంక జట్టు 58 పరుగులకే కుప్పకూలింది. గ్రూప్-ఏలో భాగంగా నమీబియాలోని బులవాయో క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ కు దిగిన శ్రీలంకపై ఆసీస్ పేసర్ విల్ బైరోమ్ విరుచుకుపడ్డాడు. అతడి దెబ్బకు లంక బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. విల్ బైరోమ్ ధాటికి 18.5 ఓవర్లలో 58 పరుగులకే లంక ఆలౌటైంది. విల్ ఐదు వికెట్లు తీసి.. ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఛార్లెస్ లచ్‌మండ్, కేసీ బార్టన్ చెరో రెండు వికెట్లు సాధించగా.. హేడెన్ ష్కిల్లర్ ఒక వికెట్ తీశాడు. లంక ఇన్నింగ్స్‌లో కవిజ గమగే (10), చమిక హేనతగల (14) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. మిగతా వారంతా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు.

ఓపెనర్ దిమంత మహావితన డకౌట్ కాగా.. మరో ఓపెనర్ విరాన్ చముదిత, దుల్నిత్ సిగెరా, ఆడమ్ హిల్మి తలా ఒక్క పరుగు మాత్రమే చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా కేవలం ఒక వికెట్ మాత్రమే కోల్పోయి.. 12 ఓవర్లలో టార్గెట్ ను అందుకుంది. స్టీవెన్ హోగన్ 28, నితేష్ శామ్యూల్ 19 పరుగులు అజేయంగా నిలిచారు. ఓపెనర్ విల్ మలాజ్చుక్ 4 పరుగులు మాత్రమే చేశాడు. మొత్తంగా అండర్-19 ప్రపంచకప్ 2026లో ఆస్ట్రేలియా డిఫెండింగ్ ఛాంపియన్ హోదాకు తగ్గట్టుగా ఆడుతోంది. ఈ మెగా టోర్నీలో ఇప్పటికే ఐర్లాండ్, జపాన్‌పై ఘన విజయాలు సాధించిన ఆ జట్టు శ్రీలంకపై కూడా విజయం సాధించింది.

# సంజయ్ లీలా భన్సాలీకి అరుదైన గౌరవం



ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీకి అత్యంత అరుదైన గౌరవం దక్కింది. జనవరి 26న న్యూఢిల్లీ లోని కర్తవ్యపథ్‌తో జరగనున్న గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో భారతీయ సినిమా ఘనతను ప్రపంచానికి చాటి చెప్పే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం ఆయనకు అప్పగించింది. 113 ఏళ్ల భారతీయ చలనచిత్ర చరిత్రలోని మజిలీలను, అత్యుత్తమ ఘట్టాలను కళ్లకు కట్టినట్లు చూపించే ఒక ప్రత్యేక శకటాన్ని ఆయన రూపొందించారు.

ప్రస్తుతం ఆయన రణ్ బీర్ కపూర్, ఆలియాభట్ జంటగా 'లవ్ అండ్ వార్' అనే భారీ యుద్ధ ప్రేమకథా చిత్రాన్ని తెరకెక్కిస్తు న్నారు. ఈ సినిమా పనుల్లో తీరిక లేకుండా ఉన్నప్పటికీ కేంద్ర సమాచార ప్రసార శాఖ నుంచి వచ్చిన ఆహ్వానాన్ని ఆయన తిరస్కరించలేక పోయారు. గత రెండు నెలలుగా రాత్రింబవళ్లు శ్రమించి ఈ శకటాన్ని తీర్చిదిద్దారు.

భన్సాలీ రూపొందించిన ఈ శకటం, భారతీయ సినిమా 113 ఏళ్ల ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా ఉంటుందని సమాచారం. కేవలం బాలీవుడ్‌కే పరిమితం కాకుండా, ప్రాంతీయ భాషా చిత్రాల గొప్పతనాన్ని కూడా ఇందులో పొందుపరిచినట్లు తెలుస్తోంది. భారతీయ సినిమా చరిత్రలో ఒక దర్శకుడు రిపబ్లిక్ డే పరేడ్‌లో ఇలాంటి ప్రదర్శనను రూపొందించడం ఇదే తొలిసారి కావడం విశేషం. భారతీయ సినిమా గర్వించదగ్గ క్షణాలను ఒకే చోట ఆవిష్కరించే అవకాశం కావడంతో భన్సాలీ ఈ బాధ్యతను స్వీకరించినట్లు ఆయన టీమ్ తెలిపింది.

# ఆసక్తిగా 'ఓం శాంతి శాంతి శాంతి:' ట్రైలర్

తరుణ్ భాస్కర్, ఈషారెబ్బా జంటగా నటించిన చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతి:'.ఎఆర్ సజీవ్ దర్శకుడు. 'జయ జయ జయ జయహే' (మలయాళం)కి రీమేక్‌గా రూపొందిన ఈ సినిమా జనవరి 30న థియేటర్లలో విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా హీరో విజయ్ దేవరకొండ ఈ మూవీ ట్రైలర్‌ను సోషల్ మీడియా లో రిలీజ్ చేశారు. సినిమా విజయం అందుకోవాలని ఆకాంక్షించారు. ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది.




# 'పెద్ది'లో మృణాళ్ ఐటెం సాంగ్?

టాలీవుడ్ మొత్తం ఎదురుచూస్తున్న సినిమాల్లో పెద్ది ఒకటి. మెగా ఫ్యాన్స్ తో పాటు అందరూ ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్నారు. ఉప్పెన లాంటి హిట్ సినిమా తరువాత డైరెక్టర్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం పెద్ది. రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్ పై సతీష్ కిలారు నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ఫస్ట్ షాట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక చికిరి చికిరి సాంగ్ అయితే పెను సంచలనాన్ని సృష్టించింది. ఎప్పుడెప్పుడు పెద్ది ప్రేక్షకుల ముందుకు వస్తుందా అని అభిమానులు వెయ్యికళ్ళతో ఎదురుచూస్తున్నారు.

ఇక రామ్‌చరణ్ పుట్టినరోజు కానుకగా మార్చి 27న పెద్ది రిలీజ్‌కు సిద్ధమవుతుంది. అయితే ఈ సినిమా వాయిదా పడే అవకాశాలు కూడా ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. అందులో నిజమెంతో తెలియదు. కానీ, తాజాగా ఈ సినిమా గురించి ఒక వార్త సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అదేంటంటే.. పెద్దిలో ఒక ఐటెంసాంగ్ ఉందని, ఆ సాంగ్ కోసం మేకర్స్ అందాల భామ మృణాల్ ఠాకూర్‌ని సంప్రదిస్తున్నట్లు సమాచారం. ఈ మధ్యకాలంలో స్టార్ హీరోయిన్స్ స్పెషల్ సాంగ్స్ చేయడం ట్రెండ్ గా మారిపోయింది. కాజల్ దగ్గరనుంచి శ్రీలీల వరకు అందరూ స్టార్ హీరోల సినిమాల్లో ఆడిపాడినవారే. ఆ లిస్ట్ లో మృణాల్ కూడా యాడ్ అయ్యింది. ఈ మధ్యనే ఆమె ఒక స్పెషల్ సాంగ్ చేస్తున్నట్లు హింట్ కూడా ఇచ్చింది. అది పెద్దిలోనే అయితే.. చరణ్ స్టెప్పులు.. మృణాల్ అందాలు కలిసి థియేటర్స్ బ్లాస్ట్ అవ్వడం ఖాయమని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అంతేకాదు మృణాల్ స్పెషల్ సాంగ్ చేస్తే.. ఈ సినిమాకు మరింత ప్లస్ అవుతుందని టాక్.



# చిరు సినిమాపై 'జన నాయగన్' ఎఫెక్ట్



తమిళ స్టార్ విజయ్ హీరోగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రూపొందిన 'జన నాయగన్' విడుదల వాయిదా ప్రభావం మెగాస్టార్ కొత్త సినిమాపై పడుతోంది. అది ఎలాగో చూద్దాం. వాస్తవానికి జన నాయగన్ సినిమా జనవరి 9న రిలీజ్ కావాలి. ఈ సినిమాను తెలుగులో 'జన నాయకుడు' పేరుతోనూ అనువదించారు. అయితే సెన్సార్ సర్టిఫికెట్ జాప్యం, ఈ మూవీపై సెన్సార్ బోర్డ్ వారే కోర్టుకు వెళ్ళడం తదితర కారణాల వల్ల 'జన నాయగన్' అనుకున్న సమయానికి రిలీజ్ కాలేక పోయింది. ఇప్పటికీ ఆ సినిమాపై తీర్పు మద్రాస్ హై కోర్టులోనే రిజర్వ్ లో ఉంది... ఆ తీర్పు వచ్చి జన నాయగన్ విడుదలకు గ్రీన్ సిగ్నల్ వస్తేనే చిరంజీవి తాజా చిత్రం షూటింగ్ సజావుగా సాగడానికి వీలవుతుందట. ఆ సినిమాకు ఈ చిత్రానికి సంబంధమేంటి అంటే 'జన నాయగన్' ను నిర్మించిన కేవీయన్ ప్రొడక్షన్స్ సంస్థనే చిరంజీవి- డైరెక్టర్ బాబీ కాంబోలో సినిమా తీయనుంది. అందువల్ల 'జన నాయగన్' జనం ముందుకు వచ్చే దాకా, చిరు-బాబీ సినిమా సజావుగా పట్టాలెక్కలేదు.

కేవీయన్ ప్రొడక్షన్స్ అధినేత కె.వెంకట నారాయణ కర్ణాటకలో ప్రముఖ పంపిణీ దారుడు, ఆయన నిర్మించిన 'సఖత్, బై టూ లవ్' అనే రెండు కన్నడ చిత్రాలు రిలీజయ్యాయి. ఆ తరువాత ఆయన దృష్టి పాన్ ఇండియా మూవీస్ వైపు మళ్ళింది. ఈ నేపథ్యంలోనే తమిళ స్టార్ హీరో విజయ్ తో 'జన నాయగన్' నిర్మించారు. తరువాత కన్నడ స్టార్ యశ్ తో కలసి 'టాక్సిక్' సినిమాను తెరకెక్కించారు. మరో కన్నడ హీరో ధ్రువ్ సర్జా, సంజయ్ దత్ కాంబోలో భారీగా 'కేడీ' అనే చిత్రాన్నీ నిర్మిస్తున్నారు. ఇలా ఈ మూడు చిత్రాలను పాన్ ఇండియా మూవీస్ గా రిలీజ్ చేయాలని ప్లాన్ వేశారు కె.వెంకటనారాయణ. అయితే ఈ మూడు చిత్రాల్లో ముందుగా రిలీజ్ కావలసిన 'జన నాయగన్'కే సెన్సార్ చిక్కులు ఎదురై,కోర్టులో చిక్కింది. వెంకట నారాయణ లెక్క ప్రకారం జనవరిలో 'జన నాయగన్', మార్చిలో 'టాక్సిక్', మే లో 'కేడీ' విడుదల కావాలి... మొదటి సినిమానే ఇంకా వెలుగు చూడలేదు. దాంతో 'టాక్సిక్'పైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అన్నిటా భారీ మొత్తాలు పెట్టడం వల్ల, అవి ఇంకా వెలుగు చూడని కారణంగా కొత్త సినిమాను ఆరంభించేందుకు ఫైనాన్సియల్ ప్రాబ్లెమ్ ఎదురవుతోంది. 'జన నాయకుడు' రిలీజ్ అయితేనే వెంకట నారాయణ ఊపిరి పీల్చుకోగలరు. పైగా ఆ సినిమా డిలే కావడం వల్ల ఓటీటీ రేటులోనూ భారీ తేడా పడనుందట. ఇలా ఇబ్బందుల్లో ఉన్న వెంకట నారాయణ వెంటనే చిరంజీవి, బాబీ సినిమాను పట్టాలెక్కించ లేకపోతున్నారు.

# మోహన్‌లాల్, మమ్ముట్టి తగ్గేదేలే..

## క్రేజీ కాంబోలో కొత్త సినిమాలు ప్రారంభం

మలయాళ స్టార్ హీరోలు మోహన్‌లాల్, మమ్ముట్టి వయసుకు తగ్గ పాత్రల్లో వైవిధ్యం ప్రదర్శిస్తూ.. అవకాశాల విషయంలో తగ్గేదే లే అనిపిస్తున్నారు. 2025 డిసెంబరు ఆఖరిలో వేరు వేరు చిత్రాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన వీరు... అప్పుడే కొత్త సినిమాలు ప్రారంభించేశారు. ఈ అగ్ర నటుల చిత్రాల షూటింగ్‌లు శుక్రవారం ప్రారంభమవడం, పైగా అవి క్రేజీ కాంబినేషన్లతో రూపొందుతుండటం విశేషం.

### 30 ఏళ్ల తర్వాత కాంబో రిపీట్..

మమ్ముట్టి ప్రధాన పాత్రలో 'పాదయాత్ర' సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. సీనియర్ డైరెక్టర్ అదూర్ గోపాలకృష్ణన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇదే కాంబినేషన్లో గతంలో వచ్చిన 'అనంతరం', 'మథిలుకళ్', 'విదేయన్' సినిమాలు మలయాళ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాదు అవార్డులు అందుకున్నాయి. బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్టర్, బెస్ట్ ఆడియోగ్రఫీ, బెస్ట్ రీజనల్ ఫిల్మ్ (మలయాళం) విభాగంలో మథిలుకళ్‌కు జాతీయ పురస్కారాలు దక్కాయి. బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ ఇన్ మలయాళం. బెస్ట్ యాక్టర్ కేటగిరీల్లో 'విధేయన్'ను నేషనల్ అవార్డులు వరించాయి. మూడు దశాబ్దాల తర్వాత మళ్లీ ఈ కాంబో రిపీట్ కావడంతో ఆసక్తి నెలకొంది. ఇప్పటికే తెలుగులో 'యాత్ర'లో మమ్ముట్టి నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకు దానికి సంబంధం లేదని, ఇది పూర్తిగా మలయాళ కథాంశంతో కూడిన సినిమా అని తెలుస్తోంది.

గతేడాది.. 'డామినిక్ అండ్ ది లేడీస్ పర్స్', 'బజూక', 'కలాంకావల్' సినిమాలతో మమ్ముట్టి ప్రేక్షకులను పలకరించారు. డిసెంబరు 5న థియేటర్లలో విడుదలైన 'కలాంకావల్' ప్రస్తుతం ఓటీటీ 'సోనీలివ్' వేదికగా ఆడియన్సును థ్రిల్ చేస్తోంది.

### 'తుడరుమ్' డైరెక్టర్‌తో మోహన్లాల్..

మోహన్ లాల్- తరుణ్ మూర్తి కాంబినేషన్లో గతేడాది వచ్చిన 'తుడరుమ్' పెద్ద హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. అత్యధిక వసూలు (దాదాపు రూ.235 కోట్లు) చేసిన మూడో మలయాళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇదే కాంబినేషన్లో రూపొందుతున్న లేటెస్ట్ మూవీ (వర్కింగ్ టైటిల్: ఎల్366) షూటింగ్లో మోహన్ లాల్ పాల్గొన్నారు. సంబంధిత ఫొటోలను మోహన్ లాల్ షేర్ చేశారు. 2025లో 'తుడరుమ్' తోపాటు 'ఎల్: ఎంపురాన్', 'కన్నప్ప' (అతిథి పాత్ర), 'హృదయపూర్వం', 'వృషభలో కనిపించిన మోహన్‌లాల్.. 'దృశ్యం 3', 'పేట్రియాట్' సినిమాల్లో నటిస్తున్నారు.

